# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1


ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 118 | ఆదివారం 27 -04 -2025 | పేజీలు : 12 | వెల - 3




ఈ రోజు మత్స్యకారుల ఖాతాల్లో రూ.259 కోట్లు వేశాను. నేనూ బటన్ నొక్కవచ్చు. కానీ మీ కష్టాలను తెలుసుకునేందుకే ఇక్కడికి వచ్చాను. గత పాలకులు ఇలా పర్యటనకు వచ్చి ఉంటే.. మీ ప్రాంతంలోని కొబ్బరిచెట్లు గోవిందా. చెట్లను నరికేయడం, పరదాలు కట్టేయడం, ఇళ్లల్లో నుంచి బయటకు రానీయకుండా చేయడమే వారి పని. 2014-19లో మత్స్యకారుల కోసం రూ.725 కోట్లు ఇచ్చాం. ఇప్పుడు ఏడాదికి రూ.259 కోట్లు ఇస్తున్నాం. మీ పిల్లలను బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఆరు రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. రాష్ట్రంలో 69 వేలమంది మత్స్యకారులు పింఛన్లు పొందుతున్నారు. లీటర్ డీజిల్‌కు రూ.9 రాయితీ ఇస్తున్నాం. రాష్ట్రంలో 23,062 బోట్లకు ఏడాదికి రూ.50 కోట్లు ఇస్తున్నాం. బుడగట్లపాలెం ఫిషింగ్ హార్బర్‌ను ఏడాదిలో పూర్తి చేసి అందజేస్తాం.

- మత్స్యకారులకు సీఎం భరోసా
- జీవితాల్లో వెలుగులు తెస్తానని హామీ
- శ్రీకాకుళంలో 'మత్స్యకారుల సేవలో' ప్రారంభం
- 1,29,578 మంది లబ్ధిదారులకు 259 కోట్లు
- ఒక్కొక్కరి ఖాతాలో రూ.20 వేలు జమ
- జీవన ప్రమాణాలు మెరుగయ్యేలా ప్రణాళికలు
- 550 మత్స్యకార గ్రామాల దశ, దిశ మారుస్తా
- మీ కష్టాలను తెలుసుకునేందుకే వచ్చా
- వైసీపీ ప్రభుత్వం ఒక్కరినీ బాగుచేయలేదు
- పచ్చటి చెట్లు నరకడం.. పరదాలు కట్టడమే
- బుడగట్లపాలెం సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు

వివరాలు 2లో



# మీకోసం నేనున్నా





# దేశాభివృద్ధిలో ఏయూ పాత్ర కీలకం

- ఉన్నత విద్యలో వేగంగా మార్పులొస్తున్నాయి
- దానికి అనుగుణంగా కోర్సులు డిజైన్ చేయాలి
- ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.మధుమూర్తి
- వర్సిటీ అభివృద్ధికి సహకరించేందుకు సిద్ధం
- పాలక్కాడ్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ శేషాద్రి శేఖర్
- ఏయూకి, మాకు మధ్య పోటీ లేదు: ఎంపీ శ్రీభరత్
- ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది వేడుకలు ప్రారంభం


# రాష్ట్రంలో 21 మంది పాకిస్థానీలు



## తక్షణం దేశం వీడాలని పోలీసుల ఆదేశం

పహల్ గామ్ ఉగ్రదాడిని అత్యంత సీరియస్‌గా తీసుకున్న కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను రాష్ట్రంలోనూ పోలీసులు గట్టిగా అమలు చేస్తున్నారు. పాకిస్థాన్ జాతీయులు తక్షణమే రాష్ట్రం విడిచి వెళ్లి పోవాల్సిందిగా పలు జిల్లాల పోలీసులు ఆదేశించారు. శుక్ర, శనివారాల్లో సమీక్ష నిర్వహించిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తా రాష్ట్రంలో ఎక్కడ పాకిస్థానీయులు ఉన్నా తక్షణమే వారిని దేశం నుంచి పంపించేయాలని జిల్లాల ఎస్పీలను, పోలీస్ కమిషనర్లను ఆదేశించారు. రంగంలోకి దిగిన పోలీసు, ఇంటెలిజెన్స్ వర్గాలు మొత్తం 21మంది పాకిస్థానీయులు వారిలో 14 మంది ఆదివారం లోపు వెళ్తామని చెప్పగా, మరో ఏడుగురు వైద్య సేవల కోసం

# ఇక ఏఐ పోలీస్



- బాధితుల మొర వింటూ ఫిర్యాదు రాసిచ్చేస్తుంది
- నేరాన్ని బట్టి ఎఫ్ఐఆర్‌లో చేర్చాల్సిన సెక్షన్లూ చెప్పేస్తుంది
- క్రైమ్ సీన్‌లో ఆధారాల సేకరణ నుంచి దర్యాప్తు దారి చెబుతుంది
- డిఫెన్స్ లాయర్ ఏమి వాదిస్తారో చెబుతూనే కౌంటర్ సూచిస్తుంది



# వైద్య ఖర్చులు తగ్గించాలి

- ప్రజల జీవితాల్లో అదే పెద్ద గేమ్ చేంజర్
- వైద్య రంగానికి టెక్నాలజీ జోడిస్తే విప్లవాత్మక మార్పులు
- అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ
- విశాఖ ఆంధ్ర వైద్య కళాశాల దాతృత్వానికి సూర్తి: చంద్రబాబు
- పూర్వ విద్యార్థులు 50 కోట్లతో నిర్మించిన సెంటినరీ భవనం ప్రారంభం

ఆస్పత్రులకు చికిత్స కోసం వచ్చే వారికి వైద్య ఖర్చులు తగ్గించగలిగితే ప్రజల జీవితాల్లో పెద్ద గేమ్ చేంజర్ అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శనివారం విశాఖ ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు రూ.50 కోట్ల విరాళాలతో నిర్మించిన సెంటినరీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. సాంకేతికపరంగా అందివచ్చిన

# వేలానికి మాజీ ఎంపీ బుట్టా ఆస్తులు

- ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ నుంచి రూ.310 కోట్ల రుణం
- ఐదేళ్లుగా నెలవారీ కంతులు కట్టని బుట్టా రేణుక దంపతులు



# మీకోసం నేనున్నా

మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు తీసుకువస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. జీవన ప్రమాణాలు మెరుగుపర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని, సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. శనివారం శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో 'మత్స్యకారుల సేవలో' పథకాన్ని ప్రారంభించారు. సముద్రంలో చేపల వేట విరామం సందర్భంగా మత్స్యకారులకు వేట నిషేధ భృతిని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 1,29,578 మంది మత్స్యకార లబ్ధిదారుల ఖాతాల్లో రూ.259 కోట్లను జమ చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. మత్స్యకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుందన్నారు. 'సముద్రంతో పాటుగా వంశధార, నాగావళి నదులు, గనులు, బంగారం పండే భూములు ఉన్నాయి. ఇక్కడ నిరంతరం నీళ్లు వస్తాయి. శ్రీకాకుళం జిల్లాను అభివృద్ధి చేసేంత వరకు ఇక్కడికి వస్తూనే ఉంటాను. సమాజంలో అట్టడుగున ఉండే వర్గాల్లో మత్స్యకారులు ఒకరు. సముద్రాన్నే నమ్ముకున్నారు. సముద్రంలో వేటకు వెళ్తేనే మీ కడుపు నిండుతుంది. సముద్రంలో చేపల అభివృద్ధి కోసం రెండు మాసాల పాటు వేట నిషేధం అమల్లో ఉంది. 2014-2015లో వేట విరామ సమయంలో ఆర్థిక సహకారం అందించింది మేమే. ఆ తర్వాత వైసీపీ వచ్చి రూ.10 వేలు ఇచ్చింది. ఫిష్ ఆంధ్ర అన్నారు. రూ.300 కోట్లు ఖర్చు పెడతామని చెప్పి, ఏ ఒక్కరినీ బాగు చేయలేదు. వైసీపీ హయాంలో ఐదేళ్లు అభివృద్ధి ఆగిపోయింది. పరిశ్రమలు పారిపోయాయి. సంక్షేమం నిలిచిపోయింది. ప్రజల సంపద ఆగిపోయింది. టీడీపీ ప్రభుత్వముంటే అదనంగా ఏడు లక్షల కోట్ల సంపద పెరిగేది. ప్రతి ఇంటికి అదనంగా రూ.50 వేల నుంచి రూ.70 వేలు పెరిగేది. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. జీవన ప్రమాణాలు మెరుగుపరచాలి. 2029 నాటికి జీరో పావర్టీ అనేదే లక్ష్యం' అని చంద్రబాబు అన్నారు.

**నాడు ఎర్రన్న.. నేడు తనయుడు** '2014-19లో భోగాపురం ఎయిర్‌పోర్టుకు నేనే శ్రీకారం చుట్టాను. ఆ తర్వాత అధికారంలో నేనుంటే పూర్తయ్యేది. వైసీపీ వాళ్లు వచ్చాక మార్పు చేశారు. ఇప్పుడు నేను పూర్తి చేస్తాను. ఒకప్పుడు కింజరాపు ఎర్రన్నాయుడు కేంద్రమంత్రిగా ఉండి ఉద్దానానికి నీటిని తీసుకువచ్చారు. ఇప్పుడు ఎర్రన్న తనయుడు కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఆధ్వర్యంలో భోగాపురం ఎయిర్‌పోర్టు పూర్తికానుంది. కేబినెట్ మంత్రిగా రామ్మోహన్‌నాయుడుకు అవకాశం ఇచ్చాను. నేను ఢిల్లీకి వెళ్తే.. ఆయన ఎంతో బాగా పనిచేస్తున్నారని అక్కడ చాలామంది కొనియాడుతున్నారు. శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందకపోతే రామ్మోహన్‌నాయుడి 'డిగ్రీ' వాపస్ ఇవ్వాల్సిందేనని హెచ్చరించా(నవ్వుతూ). ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఇటీవలే మంచి డ్రామా ప్రదర్శించారు. ఆయనలో ఇంత టాలెంట్ ఉందా అని ఆశ్చర్యంగా ఉంది. చాలా సమస్యలను పూస గుచ్చినట్లుగా చెప్పగలిగారు. ఇటువంటి టీమ్ ఉన్నప్పుడు జిల్లా ఎందుకు అభివృద్ధి కాలేదని ప్రశ్నిస్తున్నా. మనమందరం అనుకుంటే ఏదైనా సాధ్యం' అని చంద్రబాబు అన్నారు.

**మత్స్యకారులకు మంచి భవిష్యత్తు** 'స్థానిక మత్స్యకార ఆడబిడ్డలను అడుగుతున్నా.. జీవితాంతం తరతరాల వారసత్వం మాదిరిగా పేదరికంలోనే బతకాలా? ప్రస్తుతం అనేక అవకాశాలు ఉన్నాయి. వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్లాలి. రాష్ట్రంలో 550 మత్స్యకారుల గ్రామాల దశదిశ మార్చాలి. దేశంలో 25 శాతం రాష్ట్రం నుంచే చేపలు ఉత్పత్తి జరుగుతోంది. 32 శాతం ఎగుమతి అవుతోంది. దీనివల్ల 16 లక్షలా 52 వేల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారులకు బంగారు భవిష్యత్తు ఉంటుంది. ఒకప్పుడు వరి ధాన్యం తినేవాళ్లం. ఇప్పుడు ఆరోగ్యంగా ఉండాలంటే చేపలు తప్ప వేరే మార్గం లేదు. మనుషుల్లో తెలివితేటలు పెరగాలన్నా, మైండ్ బాగా పెరగాలన్నా చేపలు తినాలి. గుండెపోటు, బీపీ, షుగర్ రావు' అని అన్నారు.

**పీ4తో సమాజం మార్పు** 'మార్గదర్శకులు, బంగారు కుటుంబాలు అనే కాన్సెప్ట్‌తో పీ4 కార్యక్రమాన్ని అమలు చేస్తున్నాం. సమాజం నుంచి బాగుపడినవారు మళ్లీ సమాజానికి కొంత ఇచ్చేయాలి. వారి ద్వారా పేదల జీవన ప్రమాణాలు మరింత మెరుగవ్వాలి. రాష్ట్రంలో 10 లక్షల మంది ఉన్నత స్థాయిలో ఉన్నారు. వీళ్లు 20, 30 లక్షల పేద కుటుంబాలను దత్తత తీసుకుని బాగుచేసి, వారి జీవితాల్లో మార్పులు తీసుకురావాలన్నది నా లక్ష్యం. అట్టడుగున ఉన్నవారిని పైకి తీసుకురావాలి. ఇదే మార్గదర్శి-బంగారు కుటుంబం లక్ష్యం. ఏదో మొక్కుబడిగా కాకుండా నేను నిరంతరం ఆన్‌లైన్‌లో పరిశీలిస్తాను. ఇటు సూపర్ సిక్స్ పథకాలు కూడా ప్రజలకు అందజేస్తాం. ఇప్పటికే 200 అన్నక్యాంటీన్లు పెట్టాం. పేదలకు పింఛన్లు ఇస్తున్నాం. దీపం 2 కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. మత్స్యకారులకు రూ.20 వేల చొప్పున అకౌంట్‌లో వేశాం. కేంద్ర ప్రభుత్వంతో కలసి అన్నదాతలకు మూడు విడతల్లో రూ.20 వేలు ఇస్తాం. జూన్ నుంచి తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. గత ఐదేళ్లు ఒక డీఎస్సీ కూడా నిర్వహించలేదు. ఒక టీచర్ పోస్టును కూడా నియమించలేదు. 17 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, జూన్‌లో స్కూళ్లను తెరిచేందుకు చర్యలు తీసుకున్నాం' అని చంద్రబాబు వివరించారు.

**ఇక్కడే ఉద్యోగావకాశాలు** 'స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోనే ఉద్యోగావకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటాం. ఆనాడు ఎన్టీఆర్ రూ.30 పింఛన్ ఇవ్వగా.. నేను రూ.75 చేశాను. ఆ తర్వాత రూ.200 ఉన్న పింఛన్‌ను రూ.2 వేలు చేశాం. కిడ్నీ రోగులకు, పేదలకు పింఛన్ ఇస్తున్నాం. ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు పరిహారం కింద రూ.10 లక్షలు ఇస్తున్నాం. ఒకప్పుడు సెల్‌ఫోన్ ఉండేది కాదు. 1995-2000లో సెల్‌ఫోన్‌ను నేనే ప్రమోట్ చేశాను. ఇప్పుడు సెల్‌ఫోన్ నిత్యావసర వస్తువుగా మారింది. వాట్సాప్ గవర్నెన్స్‌లో వెయ్యి సర్వీసులు అమలు చేస్తున్నాం. 270 సర్వీసులు ఇప్పుడు ఇస్తున్నాం. మిగిలినవి కూడా అమల్లోకి తెస్తాం' అని అన్నారు. మొదట సీఎం చంద్రబాబు బుడగట్లపాలెంలో అమరావతి ఆలయాన్ని సందర్శించారు.

**పశుసంపదను అభివృద్ధి చేద్దాం!** పశు సంరక్షణకు అంకితమైన అందరికీ శుభాకాంక్షలు: చంద్రబాబు 'పశు ఆరోగ్యం ఒక బృందం' అనే స్ఫూర్తితో మన పశు సంపదను అభివృద్ధి చేద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. శనివారం ప్రపంచ పశువుల వైద్య దినోత్సవం సందర్భంగా సీఎం సందేశం ఇచ్చారు. స్వరా?ంధ్ర-2047 లక్ష్యాన్ని చేరుకోవడానికి మానవాళికి అవసరమైన ముఖ్య ఆహార పదార్థాల్లో పాలు, గుడ్లు, మాంసం ఉత్పత్తుల్లో మన రాష్ట్రాన్ని అగ్రస్థానంలో ఉంచడానికి కృషి చేస్తున్నామన్నారు. పాడి ఉత్పత్తుల ప్రాముఖ్యతను, వాటి నాణ్యతను పెంచడానికి అమలు చేయగల ఆధునిక సాంకేతికతలను గుర్తించాలని చంద్రబాబు కోరారు.

# దేశాభివృద్ధిలో ఏయూ పాత్ర కీలకం

దేశాభివృద్ధిలో ఆంధ్ర విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందని ఉన్నత విద్యా మండలి చైర్మన్ కె.మధుమూర్తి అన్నారు. విశాఖ బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ హాల్‌లో ఏయూ శతాబ్ది ఉత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథి మధుమూర్తి మాట్లాడుతూ ఎంతోమంది శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, విభిన్న రంగాలకు చెందినవారిని ఏయూ దేశానికి అందించిందని గుర్తుచేశారు. తన కుటుంబంలోని మూడు తరాలు ఇక్కడే చదువుకోవడం, అదే వర్సిటీ శతాబ్ది ఉత్సవాలకు హాజరుకావడం గర్వంగా ఉందని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్నత విద్యలో వేగంగా మార్పులు చోటుచేసుకుంటున్నాయని, అందుకు అనుగుణంగా పాఠ్య ప్రణాళిక మార్చడంతో పాటు నూతన కోర్సులు డిజైన్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యాసంస్థల్లో డిజిటలైజేషన్, స్కిల్లింగ్, టెక్నాలజీని తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, అందుకు అనుగుణంగా పెట్టుబడులు పెడుతోందని వివరించారు. గౌరవ అతిథి పాలక్కాడ్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ శేషాద్రి శేఖర్ మాట్లాడుతూ ఏయూ పూర్వ విద్యార్థినైన తాను వందేళ్ల వేడుకల ప్రారంభోత్సవానికి రావడంపై సంతోషం వ్యక్తంచేశారు. వర్సిటీ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ ఏయూ పట్ల అందరికీ కేర్, ఎమోషన్ ఉందని, వర్సిటీ పూర్వ వైభవం సాధించే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఏయూకు, తమకు (గీతం వర్సిటీ) మధ్య పోటీ లేదని స్పష్టంచేశారు. ఏయూ చచ్చిపోతే గీతం బాగుంటుందని తాము భావిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారని, అసలు ఏయూకు, గీతంకు మధ్య పోటీలేనప్పుడు ఇటువంటి పోలికలు ఎందుకని ఎంపీ ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ జీపీ రాజశేఖర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ధనుంజయరావు, రెక్టార్ కిశోర్‌బాబు, వివిధ కాలేజీల ప్రిన్సిపాళ్లు, ఫ్యాకల్టీ సభ్యులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏయూ శతాబ్ది వేడుకలకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశారు. అంతకుముందు ఉదయం బీచ్ రోడ్డులో వాకథాన్ నిర్వహించారు.

# రాష్ట్రంలో 21 మంది పాకిస్థానీలు

వచ్చామని సోమవారం ఆస్పత్రిలో చూపించుకుని ఈనెల 29న దేశం విడిచి పాకిస్థాన్‌కు వెళ్లిపోతామని పోలీసులకు చెప్పినట్లు తెలిసింది. ప్రతి ఒక్కరిపై నిఘా పెట్టి అందరినీ ఈ నెల 29లోపు దేశం దాటి పోయేలా చూడాలని ఎస్పీలకు డీజీపీ స్పష్టమైన ఆదేశాలిచ్చారు. దేశ భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర?యాన్ని ఏపీలో పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా డీజీపీ చెప్పారు.

# వేలానికి మాజీ ఎంపీ బుట్టా ఆస్తులు

వైసీపీ మాజీ ఎంపీ బుట్టా రేణుక దంపతుల ఆస్తుల వేలానికి రంగం సిద్ధమైంది. ఎల్ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్) నుంచి బుట్టా రేణుక, ఆమె భర్త నీలకంఠ రూ.310 కోట్లు రుణం తీసుకున్నారు. వీరికి హైదరాబాద్‌లో వ్యాపార, విద్యాసంస్థలు ఉన్నాయి. బుట్టా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్, బుట్టా కన్వెన్షన్ సర్వీసెస్ లిమిటెడ్, మెరిడియన్ ఎడ్యుకేషన్ సర్వీసెస్ కార్యకలాపాల కోసం 15 ఏళ్ల కాలవ్యవధిలో వడ్డీ, అసలు చెల్లించేలా 2018లో ఈ రుణం తీసుకున్నారు. మొదట్లో నెల కంతుల కింద రూ.40 కోట్లు చెల్లించారు. ఆ తర్వాత వాయిదాలు చెల్లించకపోవడంతో, ఇచ్చిన అప్పు అసలు, వడ్డీ కలిపి రూ.340 కోట్లకు చేరింది. ఒప్పందం ప్రకారం ప్రతినెలా రూ.3.40 కోట్లు చొప్పున ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. వడ్డీ భారం అధికంగా ఉందని, కొన్ని ఆస్తులు విక్రయించి రుణాన్ని రీషెడ్యూల్ చేయాలని బుట్టా దంపతులు కోరినట్లు సమాచారం. వారి ప్రతిపాదనను ఎల్ఐసీ హెచ్ఎఫ్ఎల్ అధికారులు తిరస్కరించారు. గత ఐదేళ్ల నుంచి రుణం చెల్లింపులో విఫలం కావడంతో బెంగళూరు బ్రాంచి అధికారులు పలుమార్లు నోటీసులు పంపారు. స్పందన లేకపోవడంతో చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. అప్పు వసులులో భాగంగా కేసు నమోదు చేశారని తెలిసింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లో బుట్టా దంపతులకు చెందిన రూ.145 కోట్లు విలువ చేసే 5వేల గజాల ఆస్తిని వేలం వేయగా.. కొనుగోలుకు ఎవరూ ముందుకు రాలేదు. మాదాపుర్‌లో 7,205 గజాల విస్తీర?ం ఉన్న బుట్టా కన్వెన్షన్‌ను వేలం వేస్తే.. ఇక్కడ కూడా స్పందన లేదు. వాస్తవానికి భారీ డిమాండ్ ఉన్న ఆస్తులివి. అయినా కూడా బుట్టా రేణుక రాజకీయాల్లో ఉండటంతోనే వేలంలో పాడుకుంటే ఇబ్బందులు వస్తాయనే ఉద్దేశంతో ఎవరూ ముందుకు రాలేదని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో అప్పు రాబట్టుకోవడానికి హెచ్ఎఫ్ఎల్ సంస్థ మరోసారి ఆస్తుల వేలానికి సిద్ధమవుతోందని సమాచారం. బుట్టా రేణుక స్పందిస్తూ ఆర్థిక వ్యవహారాలు తన భర్త చూసుకుంటారని, రుణం విషయంలో వేలానికి వచ్చినట్లు మాత్రమే తెలిసిందని, అంతకుమించి తెలియదని చెప్పారు.

# వైద్య ఖర్చులు తగ్గించాలి

నైపుణ్యంతో నూతన ఆవిష్కరణలు చేస్తున్నామని, దీనికి ఆంధ్ర వైద్య కళాశాల పూర్తిగా సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆరోగ్యం, ఇతర వివరాలతో కూడిన డేటా, రియల్ టైమ్ డేటా ఉన్నాయని, వాటిని ఏఐ టూల్‌తో అనుసంధానం చేయడం ద్వారా సమగ్ర డేటా తయారు చేస్తున్నామని వెల్లడించారు. క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్‌ను అమరావతిలో నెలకొల్పుతున్నట్టు చెప్పారు. వచ్చే పదేళ్లలో వచ్చే మార్పులను ఇప్పుడే అంచనా వేసి, అందుకు తగినట్టుగా ఆవిష్కరణలు చేయాలన్నారు. అన్నిరంగాల మాదిరిగా వైద్యరంగంలో అనేక మార్పులు వస్తున్నాయని సీఎం అన్నారు. వైద్య విద్యార్థులు టెక్నాలజీ కోర్సులు చేస్తే వృత్తిపరంగా రాణిస్తారని సూచించారు. అల్ట్రా సెన్సార్ సాయంతో ప్రతిరోజు తాను ఆహారం తీసుకుంటున్నానని, రోజూ తినే ఆహారాన్ని మెడిసిన్‌గా.. వం టిల్లును ఫార్మసీగా పరిగణించాలని అన్నారు. ఆరోగ్యం మనచేతిలోనే ఉందన్నారు.

**జన్మభూమి స్ఫూర్తితో..** జన్మభూమి కార్యక్రమం స్ఫూర్తితో ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు రూ.50 కోట్ల భారీ విరాళాలు సేకరించి అన్ని సదుపాయాలు, విజ్ఞానం అందించే భవనం నిర్మాణం చేపట్టారని అభినందించారు. దేశంలో 100 ఏళ్లు పైబడిన ఏడు కళాశాలల్లో ఇది ఒకటి కావడం గర్వకారణమన్నారు. గుంటూరు వైద్య కళాశాల పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలతో అక్కడ భవనాలు నిర్మిస్తున్నారని, కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థులు రూ.40 కోట్లు సేకరించి భవనాలు నిర్మిస్తున్నారని అన్నారు. ఇంకా కర్నూలు, విజయవాడ సిద్ధార్థ వైద్య కళాశాలల పూర్వ విద్యార్థులు తమ సంస్థలకు విరాళాలు సమీకరించారని, వారందరికీ ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థులే స్ఫూర్తిగా నిలిచారని అభినందించారు.

**బ్రెయిన్ గెయిన్‌గా...** 1995లో టెక్నాలజీ గురించి తాను మాట్లాడితే అందరూ వింతగా చూశారని చంద్రబాబు అన్నారు. ఆ తరువాత ప్రపంచవ్యాప్తంగా టెక్నాలజీ ఎంతగానో అభివృద్ధి చెందిందని, ఐటీ రంగంలో ఇప్పుడు ఎక్కువ తలసరి ఆదాయం తెస్తున్నది భారతీయులైతే, వారిలో 33 శాతం తెలుగువారేనని అన్నారు. సమాజంలో వైద్యులు, పోలీసులు ఎక్కువగా కష్టపడతారన్నారు. గతంలో ఏపీ నుంచి అనేక మంది వైద్యులు విదేశాలకు వలస వెళ్లేవారని అప్పట్లో దానిని బ్రెయిన్ డ్రెయిన్ అనేవారని, చాలాకాలం తరువాత అది బ్రెయిన్ గెయిన్‌గా మారిందని, అందుకు అపోలో ప్రతాపరెడ్డి ఉదాహరణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు వంగలపూడి అనిత, సత్యకుమార్, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఇక ఏఐ పోలీస్

ఏలూరులో ట్రయల్ సక్సెస్... త్వరలో 175 పీఎస్‌లలో అందుబాటులోకి అత్యాధునిక సాంకేతికతతో ప్రజలకు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా సేవలను అందించాలన్న చంద్రబాబు లక్ష్యాన్ని ఏపీ పోలీసులు అందిపుచ్చుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో 'టెక్నాలజీ పోలీస'గా ఎదగడానికి అడుగులు వేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ పోలీస్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అందిపుచ్చుకుంటోంది. బాధితుడి ఫిర్యాదు నుంచి కోర్టులో చార్జిషీట్ వరకూ అంతా ఏఐ తోనే అని అంటోంది. ఏఐ ప్రపంచాన్ని ఏలుతున్న కాలమిది. దానిని ముందుగా అందింపుచ్చుకున్న వారిదే ఆ రంగంలో విజయం. ఆంధ్ర పోలీస్ తన సత్తాను చాటడానికి ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది. నిన్నటి వరకూ ఏలూరు జిల్లాలోని ఓ స్టేషన్‌కు పరిమితమైన ట్రయల్ రన్‌ను ఇప్పుడు మరిన్ని పోలీస్ స్టేషన్లకు విస్తరిస్తున్నారు.

**మార్పు బాటలో జైళ్ల శాఖ...** జైళ్ల శాఖ సైతం ఏఐని సమకూర్చుకుంటోంది. జైలు రక్షణ, ములాఖతును సరళతరం చేయడం, బంధువులతో ఖైదీ మాట్లాడుకోవడానికి వీడియో కాల్, ఆన్‌లైన్‌లో కోర్టు వాయిదాలకు వంటివన్నీ ఇకపై ఏఐ సాయంతో నిర్వహించేందుకు సమాయత్తమైంది. సీఎం చంద్రబాబు రెండు రోజుల క్రితం నిర్వహించిన ఐటీ సమావేశంలో జైళ్ల శాఖ డీజీ అంజనీకుమార్ పై అంశాలను వివరించారు. ఏఐతో ప్రతి ఖైదీ వారానికి రెండు సార్లు... మొత్తం పది నిమిషాలు వీడియో కాల్ మాట్లాడుకునే అవకాశం కల్పించబోతున్నారు. కుటుంబ సభ్యుల నంబర్ ఖైదీ చెబితే ఒక రోజు ముందే ఆ నంబర్‌కు ఏఐ సందేశం పంపుతుంది. మీకు జైలు నుంచి వీడియో కాల్ వస్తుంది. ఫోన్ చార్జింగ్, నెట్‌వర్క్ సరిగే ఉండేలా చూసుకోవాలని చెబుతుంది. అలాగే, జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఖైదీలను కోర్టు వాయిదాలకు తీసుకెళ్లాలంటే సిబ్బంది, సెక్యూరిటీ, వాహనం... అదంతా పెద్ద ప్రయాస. ఇకపై వాయిదా రోజు ఏ కోర్టులో హాజరు పరచాల్సి ఉందో ఆ కోర్టుకు వీడియో కానారేన్స్ ద్వారా ఖైదీని చూపించి పేరు చెబుతారు. దీంతో వ్యయ ప్రయాసలు తగ్గుతాయి. సమయం కలిసొస్తుంది.

**అధునాతన ఏఐ.. తక్కువ ఖర్చుతో..** అప్‌డేటెడ్ వెర్షన్ ఏఐని తక్కువ ధరకు సమకూర్చే వారితో ఒప్పందం చేసుకుని మే నుంచి అందుబాటులోకి తెస్తామని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా చెప్పారు. ఈ బాధ్యతలను ఆయన శాంతి భద్రతల ఏఐజీ సిద్ధార్థ్ కౌశల్‌కు అప్పగించారు.

**తొలి దశలో 175 స్టేషన్లలో: డీజీపీ** రాష్ట్రంలో 1,019 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. మొదటి దశలో 175 పోలీసు స్టేషన్లలో వచ్చే నెలలో అమలుకు పోలీసు శాఖ చర్యలు మొదలు పెట్టింది. ప్రతి జిల్లాలోనూ 30 నుంచి 35 స్టేషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అందుబాటులోకి తీసుకురాబోతున్నట్లు డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. దీనిని దశలవారీగా అన్ని స్టేషన్లకూ విస్తరించనున్నట్టు తెలిపారు.

**ఏఐ ఏం చేస్తుంది?** పోలీస్ స్టేషన్లలో రైటర్లు ఒక మూసధోరణిలో ఫిర్యాదులను రాయడానికి అలవాటు పడి ఉంటారు. ఆ ఫిర్యాదు చాలా సందరాల్లో బాధితునికే అర్థం కాదు. విచారణకు వచ్చే సమయానికి బాధితునికి తన బాధ తప్ప ఫిర్యాదులోని రాత గుర్తుండదు. కొన్ని సందరాలేలో ఫిర్యాదుదారు చెప్పిన దానికి రైటరు రాసిన దానికీ సంబంధమే ఉండదు. మరికొన్ని సార్లు బాధితుడు రాసిచ్చిన ఫిర్యాదు ఎఫ్ఐఆర్ దశకు వచ్చేసరికి మారిపోతుంది. దీనితో కోర్టుల్లో వీగిపోయే కేసుల సంఖ్య పెరుగుతుంది. దీనిని సరిచేసుకోవడానికి ఏఐ చక్కగా ఉపయోగపడుతుందని గ్రహించిన ఏపీ పోలీస్... ఆ వైపు అడుగులు వేసింది. ప్రయోగాత్మకంగా ఏలూరు జిల్లాలో 'స్మార్ట్ పోలీస్ ఏఐ' పేరుతో ఏఐని అందుబాటులోకి తీసుకొచ్చింది. ఇది బాధితులు చెప్పే విషయాన్ని శ్రద్ధగా వింటుంది. దానిని యథాతథంగా తెలుగు, ఆంగ్లం, హిందీ భాషల్లో... ఎంచుకున్న భాషలో టైప్ చేస్తుంది. ఎఫ్ఐఆర్‌లో ఏ సెక్షన్లు నమోదు చేయాలో దర్యాప్తు అధికారికి సూచిస్తుంది. ఫిర్యాదుదారు సంతకం చేసి ఇచ్చిన వెంటనే ఏఐ అప్లికేషన్లో కనిపించే సమ్మరీపై క్లిక్ చేస్తే చాలు... నేరం జరిగిన చోటుకు వెళ్లి సేకరించాల్సిన ఆధారాలు మొదలుకొని ప్రతిదీ దిశా నిర్దేశం చేస్తుంది. ఫోరెన్సిక్ టిప్స్, ప్రాసిక్యూషన్ టిప్స్, ఇన్‌స్ట్రక్షన్స్ టూ ఐవో... ఇలా పలు ఆప్షన్లు దీనిలో అందుబాటులో ఉంటాయి. చార్జిషీటు దాఖలులో సహాయపడే ఏఐ ఎక్కడైనా లోపాలున్నా, ఆధారాల సేకరణ సరిగా లేకున్నా అప్రమత్తం చేస్తుంది. ఇంతటితో ఆగిపోకుండా కోర్టులో వినిపించాల్సిన వాదనలు, డిఫెన్స్ లాయర్ వాదనల్ని ఎదుర్కోవాల్సిన తీరు తెన్నులపైనా మార్గదర్శకత్వం చేస్తుంది. ఫలితంగా శిక్షల శాతం పెరిగి బాధితులకు స్వాంతన లభిస్తుంది. నేరాలు తగ్గుముఖం పడతాయి.

# చలో వరంగల్! భారత రాష్ట్ర సమితి రజితోత్సవ బహిరంగ సభకు కదిలి రండి

### కెసిఆర్ కలలు కన్నా పది లక్షల మైల్ రాయి దాటాలి.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 26( నంది పత్రిక)** భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుక రేపు (ఏప్రిల్ 27న ) వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి లో భారీ బహిరంగ సభను నిర్వహించబోతున్నారు. దీని కోసం ఏర్పాట్లన్నీ పూర్తవుతున్నాయి.

**బి ఆర్ ఎస్ సిల్వర్ జూబ్లీ జోరుగా ప్రచారం** ఈ రజతోత్సవ సభ కోసం బీఆర్ఎస్ కార్యకర్తలందరూ చాలా ఉత్సాహంగా ఉన్నారు. పార్టీ జెండాలు, తోరణాలు కడుతున్నారు. గోడల మీద రాతలు రాస్తున్నారు. పోస్టర్లు అంటిస్తున్నారు. ఇది కేవలం ఒక సభ కాదని, ఒక ఉద్యమంలా మారుతోందని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ఇంత పెద్ద సభ పెట్టలేదని అంటున్నారు. ఎల్కతుర్తిలో దాదాపు 1300 ఎకరాల్లో ఈ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. అందులో 200 ఎకరాలను సభా వేదిక కోసం ప్రత్యేకంగా కేటాయించారు. ఇంతకుముందు 2010లో వరంగల్లో కేసీఆర్ సభఎంత పెద్దగా జరిగిందో, ఈసారి కూడా అంతే పెద్దగా జరిగే అవకాశం ఉంది.

**400 మంది కూర్చునే పెద్ద వేదిక** ఈ రజతోత్సవ సభలో దాదాపు 400 మంది కూర్చోవడానికి ఒక పెద్ద వేదికను తయారు చేస్తున్నారు. దాని మీద ముఖ్య నాయకులకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, ఇంకా ఇతర ప్రముఖులకు చోటు కల్పించనున్నారు. వేదిక చుట్టూ ప్రజలందరూ స్పష్టంగా చూడటానికి ఎస్ఈడీ స్క్రీన్లు పెడుతున్నారు.

**బి ఆర్ ఎస్ సిల్వర్ జూబ్లీ:భారీగా జన సమీకరణ** ఈ రజతోత్సవానికి టిఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు భారీ సంఖ్యలో జనం రానున్నారని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. దానికోసం 10 వేలకు పైగా బస్సులు ఏర్పాటు చేశారు. ఆర్టీసీకి చెందిన 3 వేల బస్సులను అద్దెకు తీసుకున్నారు. దాని కోసం పార్టీ రూ.8 కోట్లు చెల్లించింది. అలాగే ప్రైవేట్ బస్సులు మరో 3 వేలు, స్కూళ్లు, కాలేజీల నుంచి 4 వేల బస్సులు తెప్పిస్తున్నారు. ఇవి మాత్రమే కాకుండా జీపులు, ట్రాక్టర్లు, కార్లు, డీసీఎం లాంటి వాహనాల్లో కూడా భారీ సంఖ్యలో వస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు అంటున్నారు. బస్సుల్లో వచ్చే వాళ్ల కంటే వీళ్లే మూడు రెట్లు ఎక్కువ ఉంటారని అంచనా వేస్తున్నారు

**సభలో అన్ని రకాల సౌకర్యాలు** సభకు వచ్చే వాళ్ల కోసం అన్ని మంచి ఏర్పాట్లు చేస్తున్నారు. 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు (బట్టర్మిల్క్ పాకెట్స్), 10 (డ్రింకింగ్ వాటర్) బాటిళ్లు సిద్ధంగా ఉంచారు. ఎండలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఇంకా ఎక్కువ మజ్జిగ, నీళ్లు ఏర్పాటు చేస్తున్నారు. మైకులు, జనరేటర్లు, మంచి సౌండ్ సిస్టమ్ లాంటి టెక్నికల్ ఏర్పాట్లతో పాటు అంబులెన్సు, డాక్టర్లను కూడా రెడీగా ఉంచుతున్నారు.

**ట్రాఫిక్ సమస్య లేకుండా ప్లాన్** ఎల్కతుర్తిలో సభా స్థలం మెయిన్ రోడ్డులో ఉండటం వల్ల ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉంది. అందుకే వేర్వేరు దారుల నుంచి వచ్చే వాహనాల కోసం ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. వరంగల్, కరీంనగర్, సిద్దిపేట వైపుల నుంచి వచ్చే వాహనాల కోసం వేర్వేరుగా పార్కింగ్ ఏర్పాటు చేసి ట్రాఫిక్ సమస్య రాకుండా చూసుకుంటున్నారు. వేదిక దగ్గరికి ఐదు నిమిషాల్లో చేరుకునేలా అంతర్గత రోడ్లు కూడా వేశారు.



# అవిడి ప్రమాద బాధితులకు మెరుగైన వైద్య సేవలు

### డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా ఉపాధి హామీ శ్రామికులకు తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. శనివారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అవిడి గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తొమ్మిది ఉపాధి శ్రామికులు గాయపడ్డారు. ఆ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన పవన్... పంచాయతీరాజ్ కమిషనర్‌తో మాట్లాడారు. 'గాయపడిన వారికి అందిస్తున్న చికిత్సను పర్యవేక్షించే బాధ్యతలను ఒక అధికారికి అప్పగించండి. ఆర్థిక సహాయం అందించే చర్యలు చేపట్టండి' అని ఆదేశించారు.

### మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు

రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో రకాల ప్రోత్సాహకాలు అందిస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళా సంఘాల సక్సెస్ స్టోరీలను పుస్తక రూపంలో ఇవ్వడం ద్వారా ఇతరులకు స్ఫూర్తి కలుగుతుందని పేర్కొన్నారు. భారత్ సదస్సుకు హాజరైన విదేశీ ప్రతినిధులను వెంటపెట్టుకుని శనివారం రాత్రి శిల్పారామంలోని ఇందిరా మహిళా శక్తి బజార్‌ను మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కుమ్మరి చక్రంపై కుండ తయారీ చేయగా.. వృత్తిదారుకు చెందిన బాలిక కుండ తయారీలో మంత్రికి మెళకువలు నేర్పించారు.

# మైనారిటీల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత







**-ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం**
**-మైనారిటీల సంక్షేమాన్ని గాలికి వదిలేసిన గత ప్రభుత్వం**
**-రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26. పల్లె వెలుగు ):రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి, ఆర్థికాభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడి సచివాలయంలోని మూడవ బ్లాక్ సమావేశపు భవనంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాల మంజూరు ప్రక్రియకు సంబంధించి ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టం( ఓబిఎంఎంఎస్ ) వెబ్ సైట్ ను మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా షేక్ ముస్తాక్ అహ్మద్ తో కలిసి మంత్రి ఫరూక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి నేటి వరకు, దివంగత ముఖ్యమంత్రి ఎన్ టి రామారావు, నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రుల సారధ్యంలో రాష్ట్రంలోని మైనారిటీల సంక్షేమానికి క ృషి చేయడం జరిగిందన్నారు. వేలాది మసీదులు, దర్గాలు, కబరస్థాన్లు, చర్చిలు తదితర మైనారిటీ ప్రాధాన్యత నిర్మాణాలకు కోట్లాది రూపాయలను ఖర్చు చేసిన ఘనత తమదేనని పేర్కొన్నారు.గతంలో తమ ప్రభుత్వం మంజూరు చేసిన మైనారిటీ సంక్షేమ పథకాలను, అభివ ృద్ధి పనులను పూర్తి చేయకుండా ఐదేళ్ల గత ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్య ధోరణితో మైనారిటీలను చిన్నచూపు చూసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాము ఇచ్చిన హామీల మేరకు మైనారిటీల సంక్షేమానికి ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా కార్యాచరణతో కూడిన చర్యలను చేపట్టడం జరిగిందని మంత్రి అన్నారు. రాష్ట్రంలోని ఇమాములు, మౌజన్లు, పాస్టర్లకు పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం చెల్లింపులను కూటమి ప్రభుత్వం మంజూరు చేసి వారి వారి బ్యాంకు ఖాతాల్లో ఆన్లైన్ ద్వారా నేరుగా జమ చేసినామని, మైనార్టీల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకుగా చూసిందే తప్ప, వారి సంక్షేమం కోసం పైసా విదిల్చలేదని మంత్రి ధ్వజమెత్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో మైనార్టీల స్వయం ఉపాధి కోసం రాయితీతో కూడిన బ్యాంకు రుణాలను కూటమి ప్రభుత్వం అందిస్తున్నదని పేర్కొన్నారు. ఇందుకోసం బడ్జెట్లో రూ. 169.50 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇన్దుకు దాదాపు సమానంగా రూ. 173.02 కోర్టు బ్యాంకులు రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని, మొత్తం రూ.342.52 కోట్లు అర్హులైన మైనారిటీల స్వయం ఉపాధికి ఖర్చు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శిక్షణ మరియు ఉపాధి కోసం అదనంగా మరో రూ. 24 కోట్లు మంజూరు చేయడం జరిగింది అన్నారు. అర్హులైన వారంతా ఆర్థిక అభివ ృద్ధి సాధన కోసం ఉపాధి రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

## శాంతిరాం సైకియాట్రీ పీజీ విద్యార్థికి బంగారు పతకం అందజేత



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . పల్లె వెలుగు ):శాంతిరాం మెడికల్ కాలేజ్ మానసిక వైద్యశాఖ అధిపతి మరియు ప్రొఫెసర్ డాక్టర్ పి.ఎస్.మూర్తి 2025 సంవత్సరం నుండి ఉత్తమ సైకియాట్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ శాంతిరాం మెడికల్ కాలేజ్ మానసిక వైద్యశాఖ అధిపతి మరియు ప్రొఫెసర్ డాక్టర్ పి.ఎస్.మూర్తి గ 2025 సంవత్సరం నుండి ఉత్తమ సైకియాట్రీ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి కి ప్రతి సంవత్సరం బంగారు పతకాన్ని ప్రదానం చేయడానికి ఒక ప్రోత్సాహక పతకాన్ని అందజేస్తారు.2025 సంవత్సరం కి గాను డా. పి.ప్రజ్ఞా అనే సైకియాట్రీ పీజీ విద్యార్థికి డా.పి.ఎస్.మూర్తి మెడల్ అందజేయటం జరిగినది.తదుపరి 20 సంవత్సరాలపాటు ఈ బంగారు పతకాన్ని వార్షికంగా అందించేందుకు ఏర్పాట్లు చేయడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాంతిరాం సంస్థల ఛైర్మన్ మరియు శాంతిరాం మెడికల్ కాలేజ్ జనరల్ హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ ఎం.శాంతిరాముడు హాజరై, ఉత్తమ పీజీ విద్యార్థికి బంగారు పతకాన్ని అందజేశారు.కార్యక్రమంలో శాంతిరాం మెడికల్ కాలేజ్ వైస్ ఛైర్పర్సన్ డాక్టర్ ఎం.మాధవీలత , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రఘురామ్ , మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవిబాబు , ప్రిన్సిపాల్ , మెడికల్ సూపరింటెండెంట్, ఆర్ . యం.ఓ మానసిక వైద్య విభాగం అధ్యాపకులు, పీజీ విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కే,జీ,బీ,వీ పాఠశాలలో 100% ఉత్తీర్ణత

### పది ఫలితాల్లో హవ చాటినమహిళ లోకం







దొర్నిపాడు ఏప్రిల్ 26 పల్లె వెలుగు దొర్నిపాడుమండలంలోని అమ్మి రెడ్డి నగర్ గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో చదివిన 30 మంది బాలికలు పదవ తరగతిపరీక్షలలో అందరూ పాసై 100% ఉత్తీర?త సాధించినట్లు పాఠశాల ఎస్,ఓ జయమని తెలిపారు పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించి బాలికలు హవచాటారు, ఈ సందర్భంగా ఎస్,ఓ మాట్లాడుతూ ఫస్ట్ ర్యాంక్ 514 సెకండ్ 493 థర్డ్ 491 మార్కులు వచ్చినట్లు ఆమె తెలిపారు ,100% ఉత్తీర?త సాధించడానికి క ృషి చేసిన ఉపాధ్యాయ బ ృందానికి ఎస్, ఓ ఎం,ఈ,ఓ లు మనోహర్ రెడ్డి రామచంద్రయ్యలు అభినందనలు తెలిపారు,మంచి ఉత్తమ ఫలితాలు సాధించడానికి క ృషి చేస్తామన్నారు పాఠశాలలో ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినిలు ఉపాధ్యాయులుసిబ్బంది పాల్గొన్నారు

# డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేయండి డివైఎఫ్ఐ

విజయవాడపల్లె వెలుగు ఏప్రిల్ 26 గత ఏడు సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని డివైఎఫ్ఐ - స్వాగతిస్తూ, రాష్ట్రంలో నిరుద్యోగులు ఐక్యంగా అనేక పోరాటాలు చేసి సాధించుకున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ లో లోపాలు ఉన్నాయని వాటిని తక్షణమే కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షకార్యదర్శులు వై. రాము, జి. రామన్న డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలోని బాలోత్సవ భవన్ సెల్లార్లో డివైఎఫ్ఐ విలేకరుల సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసిలను డీఎస్సీకి దూరం చేసే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఇంటర్, డిగ్రీ, పీజీలో మార్కుల శాతంతో సంబంధం లేకుండా డీఎస్సీకి అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిఈడి, డైట్ చేసి టెట్ అర్హత సాధించిన వాళ్ళు ఇప్పుడు ఎందుకు అనర్హులు అయ్యారు చెప్పాలని డిమాండ్ చేశారు. కొత్త నిబంధనను తొలగించి అందరికీ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో సైతం 40% శాతానికి అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. సిలబస్ విస్త ృతి రీత్యా అభ్యర్థులకు ప్రిపరేషన్ కు 90 రోజులు సమయం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దాదాపు 50కి పైగా పుస్తకాలు ఉన్నాయని కనీసం రివిజన్ చేసుకోడానికి కూడా ప్రభుత్వం ఇచ్చిన సమయం సరిపోవడం లేదన్నారు. అదేవిధంగా డీఎస్సీ పరీక్షలు జరుగుతున్న సమయంలోనే ఏపీపీఎస్సి పరీక్షలు, పోలీస్ కానిస్టేబుల్ మెయిన్స్ పరీక్షలు ఉన్నాయని వాటిని ద ృష్టిలో పెట్టుకుని డీఎస్సీ పరీక్ష వాయిదా అంశాన్ని పరిశీలించాలని కోరారు. డీఎస్సీ అభ్యర్థుల మానసిక ఇబ్బందులను ద ృష్టిలో పెట్టుకోవాలని కోరారు. ఒకే జిల్లాకు ఒకే పేపర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నర్మలైజేషన్ వల్ల అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు పడాతారని తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా డీఎస్సీ నోటిఫికేషన్ లేనందున అభ్యర్థులకు వయోపరిమితి 47కు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం మరియు అధికారులు అనాలోచితం



విధానాలు వల్ల డీఎస్సీ అభ్యర్థులు రోడ్లపాలు అవ్వల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన వెబ్ సైట్స్ లో డీఎస్సీకి అప్లై చేసుకోడానికి అనేక సాంకేతిక లోపాలు ఉన్నాయని వాటిని సరిచేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన వెబ్ సైట్స్, టోల్ ఫ్రీ నెంబర్లు ఎమి పని చేయడం లేదన్నారు. అనేక మందికి ఎడిట్ ఆప్షన్, సబ్జెక్టు చూపించడం లేదని అన్నారు. తక్షణమే పై సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరించి అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు శివ, క ృష? తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు





నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . పల్లె వెలుగు ):నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ జావళి ఆలోన్స్ సూచనలతో నంద్యాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మకూరు బస్టాండ్, చెరువుకట్ట ప్రాంతాలలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ?ంగా తనిఖీ చేశారు. అనంతరం అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శాంతిభద్రతలకు భంగం కలిగించిన, నేరాలలో పాల్గొన్న ,చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో అనగా గంజాయి, అక్రమ మద్యం, నాటుసారా, మట్కా, జూదం మొదలగు వాటికి సంబంధించిన కార్యకలాపాలలో పాల్గొంటే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని వారిని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ,2 టౌన్ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ , సబ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎల్ ఎల్ పి వారి ఎరువులను పేస్టీ సైడ్స్ వాడండి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 26 పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. ఎమ్మిగనూరు మండలంలో తిమ్మాపురం ,సోగానూర్, ,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన




ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ %జమీ%, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ 6, రోషిని, ఉజ్వల్ %××%, త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ 15%), అవనీ న్యూట్రిసోల్ (%ఖమీ%-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మ జీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెకఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అంది స్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస రెడ్డి,మరియు లింగన్న, దస్తగిరి, చంద్ర కిరణ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# రాయుల చెరువు రైతులకు కల్పతరువు



**-రైతుకు ఆశాదీపం ఆయకట్టు**
**-భూముల్లో పెరుగుతున్న భూగరజేలాలు.**
**-రాయల కాలంలో రెండు కొండల మధ్య ఏర్పాటు చేసిన వారధి. శిథిలావస్థకు చేరుతున్న తూము. కాల్వకు నీటిని విడుదల చేయు తూము.**

మంత్రాలయం ఏప్రిల్26 పల్లె వెలుగు (ప్రతినిధి) శ్రీక ృష?దేవరాయల పాలనకు దర్పణం పడుతున్న రాయల చెరువు. విజయనగరం సామ్రాజ్య చక్రవర్తి శ్రీక ృష?దేవరాయలు రైతు సంక్షేమం కోసం నిర్మించిన చెరువు ఇది. కర్నూలు జిల్లా ఒడిలో అతిపెద్ద చెరువుల్లో ఇదొకటి. మంత్రాలయం నియోజకవర్గంలోని పెద్దకడుబూరు మండలం చిన్నతుంబళం గ్రామం దగ్గర ఉన్న రెండు కొండల మధ్య నిర్మించిన ఈ చెరువు నిండితే ఐదు గ్రామాల్లోని రెండువేల ఆయకట్టుకు సాగునీరు పుష్కలంగా అందించటమే కాక పది గ్రామాల్లో భూగరజేలాలు సమ ృద్ధిగా ఉంటాయి. కరీం సాహెబ్ కుంటా పిలువబడుతున్న ఈ చెరువును శ్రీక ృష?దేవరాయలు తన పాలనాకాలంలో పరిశీలించారు. ఈ ప్రాంతం రెండు కొండల మధ్య ఉండటం, వంకలు, వాగుల నీటి ప్రవాహం ఇక్కడి ఎక్కువగా ఉండటంతో ఈపరివాహక ప్రాంతం (క్యాచ్ మెంటుఏరియా)లో సాగునీటిని అధికంగా నిల్వ చేయవచ్చని గుర్తించారు. రెండు కొండల మధ్య అడ్డంగా పటిష్టమైన ఆనకట్టను ఆయన నిర్మించారు. నీటి నిల్వ కోసం 1958 ఎకరాలను. ఆయన స్థిరీకరించారు. అదే విధంగా చెరువుకు 16 చదరపు మైళ్ళ క్యాచ్ మెంటు ఏరియానుంచి నీరు వచ్చేలా ప్రణాళిక రూపొందించారు.ఈ చెరువు ద్వారా స్థిరీకరించిన వెయ్యి ఎకరాల ఆయకట్టుతో మరో వెయ్యి ఎకరాల అదనపు ఆయకట్టు సాగుకు చెరువులోని నీరు ఉపయోగ పడేది. వర్షాభావ పరిస్థితుల్లో క్యాచ్ మెంటు ఏరియా నుండి వచ్చే నీటిశాతం తగ్గిపోతుంది అని ముందుగానే పసిగట్టిన తుంగభద్ర బోర్డు కలెక్టరు పిచ్చి రెడ్డి 1955లో ఈ చెరువును ఎల్లెల్సీకి అనుసంధానం చేసేందుకు రైతులతో చర్చలు జరిపారు. భూములకు శిస్తు చెల్లించాల్సి వస్తుందని భావించిన రైతులు మొదట్లో దానిని నిరాకరించారు. అదే సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఏర్పడటంతో రైతులు కలెక్టరుతో మొరపెట్టుకొని ఆయన ప్రతిపాదనను అంగీకరించారు. అప్పట్లో చెరువుకున్న రు3 వేల శిస్తును పెంచి జూన్ నవంబరు నెలల్లో తుంగభద్ర దిగువకాల్వ నీటితో చెరువు నింపు కునేందుకు వాడుకోవాలో చేసిందిగా జీవోను విడుదల చేశారు. అదే సమయంలో బోర్డు కలెక్టరుగా ఉన్న పిచ్చి రెడ్డి జిల్లాలోని 32 చెరువులకు దిగువకాల్వ ద్వారా నీటిని వాడుకునేందుకు అనుసంధానం చేశారు. శ్రీక ృష?దేవరాయలు ముందుచూపుతో చెరువును నిర్మించడం, అనంతరం కలెక్టరు పిచ్చిరెడ్డి దిగువ కాల్వకు చెరువును అనుసంధానం చేయటంతో ఈ చెరువు రైతుల పాలిట కల్పతరువుగా మారింది. ప్రతి ఖరీఫ్, రబీ సీజన్లలో ఒక్కో సీజన్లో వెయ్యి ఎకరాలకు పైగా ఆయకట్టుకు అధికారికంగా నీరందుతుండటంతో ఇక్కడి ఆయకట్టు పచ్చదనంతో కలకలలాడుతోంది. అంతేకాక చెరువు కింది ప్రాంతంలోని పదిగ్రామాలలోని రైతులు పొలాల కింద భూగరజేలాలు పెరుగుతుండటంతో బావులు, బోర్లు విస్తారంగా వేసుకొని పంటలు పండించు కొంటున్నారు. అటు ఆయకట్టు అభివ ృద్ధికి భూగర్భజలాలు సమ ృద్ధిని ఊతమిస్తున్న రాయల చెరువు రైతుల పాలిట కల్పతరువే మరి.



## 10 ఫలితాలలో సత్తా చాటిన విశ్వ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు

జమ్మలమడుగు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26 2024-2025 విద్యా సంవత్సరమునకు సంబంధించి పదవ తరగతి పరీక్ష ఫలితాలు వెలువడిన నేపథ్యంలో జమ్మలమడుగు పట్టణంలోని విశ్వ జ్యోతి పాఠశాల పదవ తరగతి పరీక్ష ఫలితాలో ప్రతిభ కనపరిచి సత్తా చాటరని 100% పాస్ అయ్యారని టౌన్ సెకండ్ జి అమ ృత 595 /600 మంచి మార్కులు సాధించారని విశ్వ జ్యోతి హైస్కూల్ కరస్పాండెంట్ మా రెడ్డి తెలిపారు. పదవ తరగతిలో జి .అమ ృత 595 మార్కులు, ఎస్ చంద్రకాంత రెడ్డి 592, మార్కులు, టి, నివేదిత 591, మార్కులు వై. లక్ష్మీ శ్రీజ 590 మార్కులు, ఎం .సుస్మిత 590 మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మారెడ్డి , డైరెక్టర్ పరిమళ, ప్రిన్సిపల్ గురు కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయండి



## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 పల్లె వెలుగు ):** గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ ఛాంబర్ లో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ, ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమాల అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీల బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్స్ తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5 సంవత్సరాలకు రెన్యూవల్ నిమిత్తం నెల రోజుల ముందే అప్లై చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్ కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ వాడాలని లేనిపక్షంలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై స్త్రీ శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగానిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ క్రింద ప్రజలకు ప్రైవేటు ఆసుపత్రుల్లో ఉచిత వైద్య సేవలు అందించకుండా నగదు వసూలు చేసినట్లు 8 ఆసుపత్రుల్లో 33 ఫిర్యాదులు నమోదు అయ్యాయని వారికి నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టుల భర్తీ కోసం డిఓ లేఖను సిద్ధం చేయాలని కలెక్టర్ డిఎంహెచ్ఓను ఆదేశించారు. చట్ట వ్యతిరేకంగా పరీక్షలు చేసిన వైద్యులకు మొదటి సారి తప్పుకు 10 వేలు జరిమానా, 3 సంవత్సరాల జైలు శిక్ష, రెండవ సారి తప్పు చేస్తే 50వేలు, 5 సంవత్సరాల



జైలు శిక్ష ఉంటుందన్నారు. మూడవ సారి అదే తప్పు చేస్తే వైద్యుల పేర్లు కౌన్సిల్ నుండి పేరు తొలగించడం జరుగుతుందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సహించే వారికీ 3 సంవత్సరాల జైలు మరియు 50 వేలు జరిమానా, రెండవ ధపాకు 5 సంవత్సరాలు జైలు మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుననే అంశాలు ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ వెంకటరమణ, సిఐ సూర్య మౌళి, మదర్ సొసైటీ %చీ+వా% రామారావు, ఇంచార్జ్ %ణజనూ% డా. ఓ. లలిత, ఎన్టీఆర్ వేద సేవ కోఆర్డినేటర్ డా. రూపేంద్ర నాథ్ రెడ్డి, ఇంచార్జ్ డెమో కె రవీంద్ర నాయక్, జిల్లా మానిటరింగ్ అధికారి సుమలత, వంశీ పాల్గొన్నారు.

# ట్రేడింగ్ పేరుతో యువతకు కుచ్చుటోపీ



**కడప పల్లె వెలుగ ప్రతినిధి ఏప్రిల్ 26** కడపకు చెందిన పాపిరెడ్డి సోమశేఖర్ రెడ్డి చేతిలో మోసపోయిన 35 కుటుంబాలు.. అధిక లాభాల పేరుతో 12 కోట్ల రూపాయలు దండుకున్న సోమశేఖర్ రెడ్డి,కుటుంబ సభ్యులు.. ఇచిన డబ్బుకు తిరిగి అడిగితే బెదిరిస్తున్న వైనం..

**లబోదిబో అంటున్న బాధితులు..** మంత్రి నారా లోకేష్, హోం మంత్రి అనిత తమకు న్యాయం చేయాలని కోరుతున్న బాధితులు.. పెట్టుబడి పెట్టిన వారిలో ఒకరు ఆత్మహత్య చేసుకొగా మరొకరి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు.. తమకు న్యాయం జరగకపోతే ఆత్మహ్యతే గతి అంటూ ఆవేదన

# నూతన ఎస్సైని కలిసిన మండల టిడిపి నాయకులు దేశాయి గురు రాజ్



**నందవరం పల్లె వెలుగు ఏప్రిల్ 26** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో నందవరం మండలంలో నందవరం పోలిస్ స్టేషను సబ్ ఇన్స్పెక్టర్ కొత్తగా బాద్యతలు చేపట్టిన ఎం, కేశవ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు దేశాయ్ గురురాజ్ ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రామన్న గౌడు, దేశాయ్ యూత్ అధ్యక్షులు సాదిక్, తోట పాండు, కె.శివ, అబ్దుల్, తెలుఉగు యువత అద్యక్షులు అజయ్, అనిల్, చాకలి హనుమన్న దేశాయ్ యూత్ సభ్యులు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేడే ను జయప్రదం చేయండి -సిఐటియు



**డోన్, ఏప్రిల్ 26.( పల్లె వెలుగు ) :** మేడే ను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,డోన్ పట్టణ ఉపాధ్యక్షులు ఎ.రామచంద్రుడు టోల్ ప్లాజా కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం అమకతాడు టోల్ ప్లాజా ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ కోశాధికారి బి.శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక వర్గం బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్న కనీస వేతన హక్కు చట్టం సమ్మె హక్కు చట్టం 8 గంటల పని విధానం సామాజిక భద్రత చట్టం తదితర చట్టాలు కార్మికులు సాధించుకున్నారని తెలిపారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం కార్మికులకు పూర్తిస్థాయిలో నష్టం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేయడానికి సన్నద్ధమవుతుందని అన్నారు.ఈ చట్టాలను రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి 2025 ఏప్రిల్ నుండి అమలు చేయాలని సూచనలు చేస్తున్నదని అన్నారు.టిడిపి కూటమి ప్రభుత్వం కూడా కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోకుండా కేంద్రం చెప్పిందే తడవుగా వాటిని అమలు చేయడానికి సన్నద్ధమవుతున్నదని వారన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై సిఐటియు నిరంతరం రాజీలేని పోరాటాలు నిర్వహిస్తున్నదని తెలిపారు.కార్మికులకు నష్టం చేకూర్చే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు కార్మికులు మేడే స్ఫూర్తితో సంఘటితంగా ఉద్యమించాలని అదేవిధంగా మేడే కార్యక్రమంలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆర్.కె.వి.రాజు,కే.గోపాలక ృష?,మహేష్ నాయుడు,మహేష్,మధు, నాగేంద్రుడు,భాగ్యరాజ్, మద్దయ్య,ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నగర పంచాయితి సర్వ సభ్య సమావేశం.



## వేసవి దృష్ట్యా పట్టణ ప్రజలకు సకాలంలో తాగునీరు అందించాలి- కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి.

**బేతంచెర్ల ఏప్రిల్ 26( పల్లె వెలుగు).** బేతంచెర్ల నగర పంచాయితి కార్యాలయం నందు నగర పంచాయితి చైర్మన్ సిహెచ్ శేషా చలం రెడ్డి (చలం రెడ్డి) అధ్యక్షతన బేతంచెర్ల నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. బేతంచెర్ల నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో, వార్డు కౌన్సిల్ సభ్యులు,మరియు పట్టణ అధికారులతో, పుర పాకలక ఆర్థిక వనరుల అభివ ృద్ధిలో భాగంగా, ఆర్థిక వనరులను మెరుగు పరుచుట కొరకు, పట్టణ ప్రజల సమస్యలను తీర్చుట కొరకు కౌన్సిల్ లో చర్చిచుటకు, డోన్ నియోజక వర్గం శాసన సభ్యులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సూచనల మేరకు, నగర పంచాయితీ సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సర్వ సభ్య సమావేశం ప్రారంభంలో ముందుగా జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ లో జరిగిన ఉగ్ర దాడిలో,మ ృతి చెందిన అమాయక ప్రజలకు నివాళులు అర్పిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యంగా గోరుకల్లు రిజర్వాయర్ నుండి బేతంచెర్ల పట్టణానికి వచ్చిన నీటిని, ప్రస్తుత వేసవిని ద ృష్టిలో ఉంచుకొని, ప్రజలకు తాగు నీరు అందించుటకై, పలు అంశాలను చర్చించడం జరిగింది. వాటర్ మెన్లు, వార్డు కౌన్సిలర్లు, పట్టణ అధికారులు కలిసి, నీరు వ ృధా కాకుండా, పంచాయితీ నిధులను సేవ్ చేసుకుంటూ, ప్రజావసరాలను ద ృష్టిలో పెట్టుకొని, పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా,త్వరితగతిన పనులు సాగాలని, చైర్మన్, కమిషనర్ ఈ సర్వసభ్య సమావేశంలో చర్చించి తగు నిర?యాలు



తీసుకున్నారు. తాగు నీరు, మురికి కాలువల క్లీనింగ్, పలు సమస్యలపై కౌన్సిలర్ పోలూరు ఆదిలక్ష్మి సభ ద ృష్టికి తీసుకొచ్చారు. పట్టణ ప్రజలకు తాగునీరు పై యుద్ధ ప్రాదిపదికన పనులు చేసి వేసవిలో నీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు ఇబ్రహీం, పోలూరు ఆదిలక్ష్మి, ఫర్వీన్, నాగ వెంకటేశ్వర్లు, డి. హుసేన్బీ,నంద్యాల కుమారి, ఎంగమ్మ, రాజ్యలక్ష్మి, రామంజనేయులు, మధుకుమార్,రామ్ గోపాల్, కో ఆప్టెడ్ సభ్యులు వై. ఎల్లయ్య,ఎం. అబ్దుల్ రహిమాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటకరంగ అభివృద్ధికి నివేదికలు ఇవ్వండి




## -శ్రీశైల క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . పల్లె వెలుగు :** శ్రీశైల మహా క్షేత్రాన్ని, క్షేత్ర పరిసరాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా పూర్తి స్థాయిలో అభివ ృద్ధి చేసేందుకు నివేదికలు సిద్ధం చేస్తున్నామని అందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర? వివరాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కానరెన్స్ హాలులో శ్రీశైలం క్షేత్ర అభివ ృద్ధిపై జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో డిఆర్ఓ రాము నాయక్, డీఎఫ్ఓ సాయిబాబా, శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరావు, ఆత్మకూరు ఆర్డీఓ అరుణజ్యోతి, ఇరిగేషన్ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, జిల్లా పర్యాటక అధికారి సత్యనారాయణమూర్తి, ఏపీటీడీసీ డివిఎం లక్ష్మీనారాయణ సంబధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ శ్రీశైల దివ్య క్షేత్రంతోపాటు చుట్టుపక్కల ఉన్న పరిసర ప్రాంతాలను ఆధ్యాత్మికంగా, పర్యాటకపరంగా, అహ్లాదకరంగా అభివ ృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నామని ఇందుకు అవసరమయ్యే డాక్యుమెంట్లు, సర్వే నంబర్ల వారీగా విస్తీర? వివరాలు ఇవ్వాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శ్రీశైలానికి వచ్చే భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనానంతరం మూడు రోజులపాటు శ్రీశైలం ప్రాంతంలోనే ఉండి పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రక ృతి అందాలను దర్శించేందుకు వీలుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. శ్రీశైలం వచ్చే భక్తుల సౌకర్యార్థం వసతి,



క్యూలైన్స్, రవాణా, పార్కింగ్ ఇతర మౌలిక సదుపాయాలు తదితర 9 రకాల కాన్సెప్ట్ లతో అభివ ృద్ధి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇందులో భాగంగానే సున్నిపెంట ప్రాంతంలో గుర్తించిన 178 ఎకరాల రెవెన్యూ భూముల్లో 50 ఎకరాలు పర్యాటక శాఖకు కేటాయించేందుకు చర్యలు తీసుకున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో ఇరిగేషన్ కు సంబంధించిన 1468.52 ఎకరాల ఇరిగేషన్ భూముల్లో 719 ఎకరాలు వివిధ శాఖలకు కేటాయించడం జరిగిందన్నారు.

# వాహనాల తనిఖీ,జరిమానా



**డోన్, ఏప్రిల్ 26.( పల్లె వెలుగు ) :** సరియైన పత్రాలు, లైసెన్సు మరియు అధిక లోడు తో తిరుగుతున్న వాహనాలకు ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ శశి భూషణ్ మరియు డోన్ వాహనాల తనిఖీ అధికారి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో వారి సిబ్బందితో కలిసి డోన్ బేతంచెర్ల, ప్యాపిలి రూట్లలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అక్రమంగా సరియైన ఫిట్నెస్ పత్రాలు, డ్రైవర్ లైసెన్సులు లేకుండా మరియు అధికలోడులతో తిరుగుతున్న 30 వాహనాలను సీజ్ చేసి జరిమానా గా ?.76340/- లు విధించినట్లు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ ఫిట్నెస్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సు లేకుండా మరియు అధిక లోడ్లతో తిరుగుతున్న అక్రమ వాహనాలపై ఇకపై కూడా తరచుగా తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించబడతాయని తెలియజేశారు.

# ఉద్యోగ నిరీక్షణలో ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగం సాధించాలి

**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . పల్లె వెలుగు ):** నంద్యాల శ్రీరామక ృష? డిగ్రీ కళాశాల ఎస్బీఐ కాలనీ నందు శనివారం అనగా ఏప్రిల్ 26 న జరిగిన గ్రాండ్ ఉద్యోగమేలలో దాదాపు 62 మంది ఉద్యోగాలు సాధించారని కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ హైదరాబాద్, చెన్నై, బెంగళూరు కేంద్రంగా దాదాపు 10 కంపెనీలు ఈ ఉద్యోగం మేళ పాల్గొనగా వీటిలో ఉద్యోగాల కోసం పట్టణ మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొన్నారనీ ఆయన మాట్లాడుతూ శ్రీరామక ృష? విద్యాసంస్థలలో ఉద్యోగమేల నిర్వహించిన ఎన్ఐటి, రీసెల్యూట్, టాటా ట్రెండ్, ప్రమోట్ పర్సనల్, పేటీయం , జస్ట్ డయల్ ,ఎల్ అండ్ టీ ఎంఆర్ఎఫ్, కంపెనీలకు క ృతజ్ఞతలు తెలుపుతూ ఎందుకోసం విచ్చేసిన అభ్యర్థులను ముందస్తు శుభాకాంక్షలు తో పాటు ఆల్ ది బెస్ట్ చెప్పారు.కళాశాల ప్రిన్సిపల్ కేబీవీ సుబ్బయ్య మాట్లాడుతూ ఉద్యోగ నిరీక్షణలో విచ్చేసిన ప్రతి ఒక్క విద్యార్థి కచ్చితంగా ఉద్యోగం సాధించాలని అందుకోసం కావలసిన ప్రతిభను కనబరిచి నచ్చిన కంపెనీలను ఎంపిక చేసుకుని వాటిలో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు.కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి రామక ృష?రెడ్డి మాట్లాడుతూ ముందుగా నిరుద్యోగుల కోసం నిర్వహిస్తున్న ఈ ఉద్యోగం వేళలో విద్యార్థులను ఎంపిక చేసుకోవడానికి మా కళాశాల విచ్చేసిన ప్రతి ఒక్క ప్రతినిధిని ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఈ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకొని విచ్చేసిన ప్రతి ఒక్క విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ నంద్యాల మరియు పరిసర ప్రాంతాల నుండి సుమారు 130 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో వివిధ కంపెనీలలో ప్రతిభ కనబరిచి 62 మంది ఉద్యోగాలు సాధించారని వీరు కంపెనీల నియామక ప్రక్రియ ప్రకారము కొన్ని కంపెనీలు వెంటనే ఉద్యోగాలు కల్పిస్తున్నాయని వీరికి కనీస వార్షిక ఆదాయంగా రెండు లక్షల నుండి నాలుగున్నర లక్షల పొందుతారని మరికొన్ని కంపెనీలు తదుపరి ప్రక్రియలో చివరి




ఇంటర్వ్యూ హైదరాబాద్, బెంగళూరు , చెన్నైలో నిర్వహించి వారికి నియామక పత్రాలు అందజేస్తాయని తెలిపారు, ఇందుకోసం అభ్యర్థులు తయారవ్వాలని వాటిలోనూ మంచి ప్రతిభ కనబరిచి కచ్చితంగా వారి భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు ఉద్యోగ ప్రక్రియలో ఎంపికైన ప్రతి ఒక్క విద్యార్థికి శుభాకాంక్షలు తెలుపుతూ అర్హత సాధించనీ విద్యార్థులు బాధపడకుండా ఇంకా చాలా అవకాశాలు ముందుగా వస్తాయని అందులో మీ ప్రతిభను బట్టి కచ్చితంగా ఉద్యోగాలు సాధిస్తారని తెలిపారు.

# తిమ్మయ్య గారి పల్లి ఓబిలి సరస్వతమ్మ దళితుని ఇల్లు కాలిన దానిపై సమగ్ర విచారణ జరపాలి. సిఐటియు!




**చిట్వేల్ పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26** అన్నమయ్య జిల్లా, చిట్వేలు మండలం తిమ్మయ్య గారి పల్లె, దళిత గ్రామంలో, కెవిపిఎస్, జిల్లా కన్వీనర్ ఓబిలి పెంచలయ్య, అన్నగారు కీర్తిశేషులు ఓబిలి నర్సింలు, భార్య సరస్వతమ్మ, మిద్ది ఇల్లు సోమవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో, తెల్లవారుజామున, అగ్నికి కాలిపోయిందని, దీనిపైన సమగ్రమైన విచారణ జరపాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం, జిల్లా కార్యదర్శి, పంది కాళ్ల మణి, డిమాండ్ చేశారు. ఆ కాలిన బిల్డింగ్ పరిశీలించారు, ఈ సందరరేగా వారు మాట్లాడుతూ, ఫైర్ ఇంజన్ మంటలు ఆర్పడానికి, రాజంపేట నుండి వాహన వచ్చేలోగా,ఆ ఇల్లు పూర్తిగా కాలిపోయిందని, వస్తువులు దాదాపు పది లక్షలు ఉంటుందని, బిల్డింగ్ మొత్తం వేడికి నరెలసీలి బద్దలైందని, మొత్తం 30 లక్షలు దాకా ఆస్తి నష్టం జరిగిందని తెలిపారు. కువైట్ వస్తువులు, పాత్రలు, బట్టలు, డబ్బులు, పూర్తిగా కాలిపోయాయి అన్నారు.సాంకేతిక లోపం, లేక ఇతరులు చేసిన పని, పైన పోలీసులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కిటికీ తెరిచి ఉంచారని, అక్కడ నుంచి మంటలు వచ్చాయని తెలిపారు. స్థానికంగా అక్కడ ఆ కుటుంబంతో గ్రామాలలో పాత కక్షలు ఉన్నాయి అన్నారు. ముందు రోజు ఆ ఇంటి పైన గుర్తు తెలియని వ్యక్తులు రాళ్లు విసిరారన్నారు. ఈ మధ్య కాలంలో కూడా బైండోవర్ కేసులు కూడా పెట్టి ఉన్నారని, ఆ కోణంలో కూడా పరిశీలించాలని కోరారు. తక్షణం ఆ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని, సంఘటన జరిగి వారం రోజుల జరిగిన ఇంతవరకు అధికారులు స్పందించి, ఎటువంటి ఆర్థిక సాయం ఆ కుటుంబానికి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం కూడా పట్టించుకోలేదని విమర్శించారు. ఇన్సూరెన్స్, హౌసింగ్ లోన్, ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్, జిల్లా కన్వీనర్, ఓబిలి. పెంచలయ్య, మండల నాయకులు మల్లారపు.గురవయ్య, వికలాంగుల సంఘం నాయకులు ఆంధ్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాక్ ఆర్మీ చీఫ్ కు ఆన్ లైన్ లో నిరసన సెగ

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఘోర ఉగ్రవాద దాడి, పాకిస్థాన్‌లో అనూహ్య పరిణామాలకు దారితీసింది. ఈ దాడి వెనుక తమ దేశ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ హస్తం ఉందంటూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఆయనపై సొంత దేశ ప్రజల నుంచే తీవ్ర స్థాయిలో విమర్శలు, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన పాకిస్థాన్ అంతర్గత రాజకీయాల్లో, సైనిక నాయకత్వంపై ప్రజల్లో నెలకొన్న అసంత ృప్తిని మరోసారి బహిర్గతం చేసింది.

**ఎక్స్ (ట్విట్టర్) వేదికగా నిరసన జ్వాలలు**

పహల్గామ్ దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోవడం, మరో 17 మంది గాయపడటం వంటి దారుణమైన వివరాలు వెలుగులోకి రావడంతో పాకిస్థానీయుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. దేశంలో ప్రముఖ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' (గతంలో ట్విట్టర్)పై నిషేధం అమల్లో ఉన్నప్పటికీ, దాన్ని సైతం ధిక్కరించి వేలాది మంది తమ నిరసన గళం విప్పుతున్నారు. అసిమ్ మునీర్ రాజీనామా చేయాలి, సైనిక ఫాసిజం నీడలో పాకిస్థాన్, అప్రకటిత మార్షల్ లా, సైనిక వ్యాపారాలను బహిష్కరించండి వంటి హ్యాష్‌ట్యాగ్‌లు ఎక్స్‌లో హోరెత్తాయి.

# సి ఎస్ ఆర్ నిధులు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడేలా వినియోగించాలి

**జనసేన పార్టీ జమ్మలమడుగు నియోజకవర్గం కోఆర్డినేటర్ దేరంగుల జగదీష్**

ఎర్రగుంట్ల పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26 జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్ల ప్రాంతం పరిశ్రమలకు ప్రసిద్ధి. ముఖ్యంగా ఎర్రగుంట్ల పట్టణం తూర్పున తిప్పలూరు, సుంకేసుల గ్రామాల సరిహద్దుల్లో భారతి సిమెంట్, దక్షిణాన జువారి సిమెంట్ పరిశ్రమలు, పడమట అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలు ఉన్నాయి. చిరంకూరు గ్రామంలో కూడా అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. అలాగే ఆర్టిపిపి థర్మల్ పవర్ ప్లాంట్ కూడా ఈ ప్రాంతంలో ఉంది. ఈ పరిశ్రమల వల్ల భారీగా కార్బన్ డయాక్సైడ్ విడుదలై వాయు కాలుష్యం పెరుగుతోంది. భూమిని తవ్వడం వల్ల పర్యావరణ నష్టం జరుగుతోంది. అంతేకాకుండా, పరిశ్రమల అధిక నీటి వినియోగం కారణంగా రైతులకు సాగు చేయడానికి అవసరమైన నీటి కొరత ఏర్పడుతోంది. దీని ప్రభావంతో పంటలు తీవ్రంగా నష్టపోతున్నాయి. అదనంగా, పరిశ్రమల నుండి వెలువడుతున్న భారీ శబ్దాల వల్ల శబ్ద కాలుష్యమూ, ప్రజారోగ్య సమస్యలూ పెరుగుతున్నాయి. దీనితో పాటు, పరిశ్రమలు సి ఎస్ ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులను సరైన విధంగా వినియోగించకపోవడాన్ని కూడా దేరంగుల జగదీష్ గారు విమర్శించారు. సి ఎస్ ఆర్ నిధులు ప్రజలకు మేలుకలిగించే విధంగా, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో ఖర్చు చేయాలని, అలాగే ప్రజలకు సమాచారం అందించేలా నోటీసులు లేదా శ్వేతపత్రాలు విడుదల చేయాలని కోరారు. జగదీష్ గారు మాట్లాడుతూ, సి ఎస్ ఆర్ నిధుల సక్రమ వినియోగానికి కూటమి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి గారు తగిన చర్యలు తీసుకుంటారని తమ విశ్వాసం వ్యక్తం చేశారు. జనసేన పార్టీ జనం కోసం, ప్రజా



అవసరాల కోసం ఎల్లవేళలా పోరాటానికి సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు వై ప్రసాద్ గారు, మాలపాడు గ్రామ నాయకులు ఈ ఆదినారాయణ గారు, హేమంత్ కుమార్, ఆనంద్ మరియు అనేక మంది జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్నూలు కార్పొరేషన్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందాలన్న ప్రయత్నం చేస్తా



**కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా అధికారులు పని చేయాలి... ఎం.పి బస్తిపాటి నాగరాజు**

కర్నూలు పల్లె వెలుగు......కర్నూలు కార్పొరేషన్ అభివృద్ధి కి కేంద్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందాలన్న తన వంతు ప్రయత్నం చేస్తానని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. నగరంలోని మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో నిర్వహించిన నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు.. ఈ సందర్భంగా సమావేశానికి మొదటి సారి వచ్చిన ఎం.పి కి మేయర్ రామయ్య, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబులు సన్మానించారు.. సమావేశంలో భాగంగా ఎం.పి మాట్లాడుతూ నగరంలో నీటి, పారుశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు.. అధికారులు , కార్పొరేటర్లు సమన్వయంతో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటూ నగరాన్ని అభివృద్ధి పరచాలన్నారు... ఇక కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్న ఆయన.. రాష్ట్రాభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ఎక్కడా చెడ్డ పేరు తీసుకురాకుండా సమావేశంలో



కార్పొరేటర్లు చెప్పే ప్రతి సమస్యను అధికారులు మినిట్స్ బుక్కులో పొందపరుచుకొని వాటిని పరిష్కరించాలని కోరారు... ఈ కార్యక్రమంలో కోడుమూరు ఎం.ఎల్.ఏ బొగ్గుల దస్తగిరి, పాణ్యం ఎం.ఎల్.ఏ గౌరు చరిత, మేయర్ రామయ్య, మున్సిపల్ కమీషనర్ రవీంద్ర బాబు, కార్పొరేటర్లు, మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..

## రక్త దానం - ప్రాణ దానం తో సమానం

## మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26 ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రి నందు చికిత్స పొందుతున్న కదరమ్మ అనే గరిణీ మహిళకు రక్తం తక్కువ ఉండటంతో డెలివరీ కొరకు %దీ%ం పాజిటివ్ రక్తం అత్యవసరం కాగా వారు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు గారిని సంప్రదించగా. వారు వెంటనే స్పందించి. స్టూడెంట్ బ్లడ్ గ్రూప్ సభ్యుడు అయినటువంటి ఆనంద్ గారి చేత స్థానిక ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ నందు %దీ%ంపాజిటివ్ రక్తదానం చేయించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ రావు,టౌన్ ప్రెసిడెంట్ సుబహాన్,వైస్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు.లిరక్త దాత అయినటువంటి ఆనంద్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు **సంప్రదించవలసిన నంబర్లు: 8297253484 9182244150.**

## నీటి సరఫరా చేసేందుకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించండి జడ్పీటిసి సోమల సుధాకర్ రెడ్డి



కొత్తపలి పల్లె వెలుగు మండలంలోని ఎర్రమఠం గ్రామ పంచాయతీలోని జానాల గూడెం, బలపాలతిప్ప గ్రామాలలో నీటి సరఫరా చేసేందుకు త్రీఫేస్ విద్యుత్ సదుపాయం కల్పించాలని జడ్పీటిసి సోమల సుధాకర్ రెడ్డి కోరారు. శనివారం జనాల గూడెం, బలపాల తిప్ప గ్రామాలలో నీటి సమస్యను తెలుసుకునేందుకు గ్రామ సర్పంచ్ బాల ఎల్లయ్య , ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జుబేర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా జడ్పీటిసి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ జానాల గూడెం, బలపాల తిప్ప గ్రామాలలో వేసవికాలం తీవ్ర నీటి ఎద్దడి ఉందన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు జిల్లా పరిషత్ నిధుల నుండి రూ.5 లక్షలు, జల జీవన్ మిషన్ నుండి రూ.4 లక్షలు నిధులు విడుదలయ్యాయి అన్నారు. ఈ రెండు గ్రామాలకు నీటి సరఫరా చేసేందుకు పైప్ లైన్ త్వరలో వేయనున్నట్లు చెప్పారు. అయితే పైప్ లైన్ వేసిన కొత్తగా వేసిన విద్యుత్తు లైన్లు సింగిల్ ఫేస్ కావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఉందన్నారు. విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ఈ గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తాగునీటి కొరత లేకుండా చేయొచ్చు అన్నారు. అక్కడ త్రీఫేస్ లైన్ ఉండేటట్లుగా ఒక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడం అక్కడి నీటి వసతి కల్పించడానికి ఇబ్బందికరంగా ఉన్నదని, ప్రస్తుతం సోలార్ తో నడిచే మోటరూఒకటి మాత్రమే అరకొరగా పనిచేస్తున్నదన్నారు. అక్కడివారు చేతిపంపుల ద్వారా దూర ప్రాంతం నుండి నీటిని తెచ్చుకొని తమ పశువులకు, మనుషులకు వాడుకుంటున్నారన్నారు. ఈ సమస్యను తీర్చేందుకు విద్యుత్ అధికారులు సహకరించాలని కోరారు. వీరి వెంట నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకుడు నారాయణరెడ్డి ఉన్నారు.

## కొలనుభారతీదేవి ఆలయ హుండీ లెక్కింపు



కొత్తపల్లి పల్లె వెలుగు మండలంలోని శివపురం గ్రామ శివారులోని నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన శ్రీ కొలనుభారతి దేవస్థానం నందు శనివారం శాశ్వత హుండీ లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు నెలల ఐదు రోజులకు గాను రూ. 2,06,821 ఆదాయం వచ్చింది. అదేవిధంగా దేవస్థానము ఆవరణము టెంకాయలు విక్రయించుట, దేవస్తానము నందు భక్తులు సమర్పించిన విశ్రమ, బియ్యం పోగుచమకొనుటకు, దేవస్థాన ఆవరణము నందు అక్షరాభాస్యం, పూజ సామగ్రి కిట్ విక్రయించుటకు బహిరంగ వేలం పాటల ద్వారా దేవస్థానమునకు రూ.3,47,000ఆదాయం సమకూరింది. గత సంవత్సరం వేలంపాటల ద్వారా రూ.3,41,000 వచ్చింది. గత ఏడాది కంటే ఈ ఏడాది వేలం పాటల ద్వారా స్వల్ప ఆదాయం రూ. 6000 పెరిగినది. ఈకార్యక్రమము నందు నంద్యాల దేవదాయ శాఖ తనిఖీ అధికారి హరిశ్చంద్రరెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి రామలింగారెడ్డి , ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ వెంకట నాయుడు, శివపురం మాజీ సర్పంచ్ రామకృష?, రెవిన్యు సిబ్బంది, ఆలయ సిబ్బంది, నంద్యాల శ్రీ బాలాజీ సేవా ట్రస్ట్ శివమ్మ బృందం ఉన్నారు.

## కర్నూలు కిమ్స్‌లో 50కి పైగా కిడ్నీ మార్పిడులు

**అవయవ దానానికి ముందుకొచ్చిన కర్నూలు కలెక్టర్ రంజిత్ బాషా**

**అత్యాధునిక సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్యులు**

**కిమ్స్ ఆస్పత్రుల గ్రూప్ సీఎండీ డాక్టర్ బి.భాస్కరరావు**

**లక్షమందితో అవయదానానికి శ్రీకారం**




కర్నూలు పల్లె వెలుగు. .....మన తెలుగు రాష్ట్రాల్లోనే ఏటా కొన్ని వేల మంది సరైన సమయంలో అవయవాలు దొరక్క మరణిస్తున్నారని, అందువల్ల అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా పిలుపునిచ్చారు. తాను సైతం అవయవదానానికి ప్రతిజ్ఞ చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 50కి పైగా కిడ్నీ మార్పిడులను విజయవంతంగా చేసిన కర్నూలు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యాన్ని, వైద్యులను ఆయన అభినందించారు. ఈ సందరరేగా ఆస్పత్రి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక ప్రత్యేక కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఇప్పటివరకు కిమ్స్ ఆస్పత్రిలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు చేసిన వైద్యులను కలెక్టర్ చేతులమీదుగా సత్కరించారు. తర్వాత కిడ్నీ దాతలను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ గ్రూప్ ఆస్పత్రుల సీఎండీ, ప్రముఖ కార్డియోథొరాసిక్ సర్జన్ డాక్టర్ బొల్లినేని భాస్కరరావు మాట్లాడుతూ.. “కర్నూలు ప్రాంతం ఎప్పటినుంచో వైద్యసేవలకు పేరెన్నిక గన్నది. ఇలాంటి ప్రాంతంలో అత్యాధునిక వైద్య సదుపాయాల అవసరం ఉందని గుర్తించి ఇక్కడ మా ఆస్పత్రిని ప్రారంభించాం. వివిధ విభాగాల్లో అత్యంత అనుభవం ఉన్న వైద్య నిపుణులు, అత్యాధునిక వైద్య సదుపాయాలను ఇక్కడ కల్పించాం. రాయలసీమ వాసులకు మా సేవలు ఎప్పుడూ అందుబాటులో ఉంటాయి. ఇప్పటికి 50కి పైగా కిడ్నీ మార్పిడులు చేయడం, అదీ 96% విజయాల రేటుతో చేయడం” అభినందనీయం అని చెప్పారు. అనంతరం కిమ్స్ కర్నూలు సీఓఓ డాక్టర్ సునీల్ సేపూరి మాట్లాడుతూ ఈ సందరరేగా రాయలసీమ వ్యాప్తంగా జీవనదాన్ వెబ్ సైట్ లో లక్షమందితో అవయదానానికి అంగీకారానికి పేర్లు నమోదు కార్యక్రమానికి తాము శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమానికి కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా ప్రారంభించారు. కిమ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ డా. భాస్కర్ రావు అవయవదానం చేస్తానని జీవన్ ధాన్ వెబ్ సైట్ లో పేరు నమోదు చేసుకున్నారు. అనంతరం జీవన్ ధాన్ నుంచి వచ్చిన సర్టిఫికెట్ చూపించారు. కార్యక్రమంలో కిమ్స్ ఆస్పత్రికి చెందిన కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ నిపుణులు డాక్టర్ ఉమా మహేశ్వరరావు, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ అనంతరావు, యూరాలజిస్ట్ డాక్టర్ మనోజ్ కుమార్, అనస్థటిస్ట్ డా. బాల సుబ్రమణ్యం తదితరులు మాట్లాడారు. కర్నూలు కిమ్స్ ఆస్పత్రి సీఓఓ డాక్టర్ సునీల్ సేపూరి, ట్రాన్స్ ప్లాంట్ సర్వీసెస్ మంగాదేవి, కర్నూలు డీఎంహెచ్ఓ డాక్టర్ శాంతికళ, కర్నూలు ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.చిట్టి నరసమ్మ, కర్నూలు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు, డా. సుధాకర్, డా. రఫీక్ పాల్గొన్నారు.



## కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**-23 వ సంవత్సరం “కళా సాధన” పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు**



నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 .పల్లె వెలుగు ):కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు లి”కళా సాధన -20 25”లిపేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలోగిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు.కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవి కృష? ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూవేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష?, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8309735050,9959307424

## భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా గుజ్జుల రమణయ్య ఎంపిక






కడప పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26 భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభ కదిరి పట్టణంలో ఠాగూర్ హాల్లో నిర్వహించడం జరిగింది. ఈ సందరరేగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల రమణయ్య గారు మాట్లాడుతూ భారతదేశంలో ఉన్నటువంటి బిజెపి దేశ ప్రజలను అనునిత్యం భయభ్రాంతులకు గురి చేస్తున్న కానీ ప్రజా సమస్యలను పక్కనపెట్టి దేశంలోని నియంత పాలనను సాగిస్తుంది. ఇలాంటి పరిస్థితులన్నిటిని దేశ ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో సోషలిజమే అంతిమ లక్ష్యమని ప్రజలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది . భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర ప్రథమ మహాసభ జరుపుకుంది, పార్టీ రానున్న రోజుల్లో ఫాసిస్టు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, పెట్టుబడి దారి దోపిడికి వ్యతిరేకంగా మరియు అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తామని ఈ సందరరేగా తెలియజేశారు. కదిరిలో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా అవకాశం ఇచ్చినటువంటి జాతీయ కార్యదర్శి బెరన్ దేకా గారికి రాష్ట్ర కార్యదర్శి ఆర్ సతీష్ గారికి మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు భారత విప్లవ కమ్యూనిస్టు పార్టీ తరఫున విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నాను. రాబోవురోజుల్లో జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని వారు తెలిపారు.

## కళారాధన ఉచిత లలిత కళల శిక్షణా శిబిరం

**23 వ సంవత్సరం “కళా సాధన” పేరిట ఉచిత శిక్షణ శిబిరాలు**

**మే 1వ తేదీ నుండి 31 వరకు.**

**మే 31వ తేదీ శిక్షణ పొందిన వారిచే ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు**

నంద్యాల ప్రతినిధి :: ఏప్రిల్ 27 పల్లె వెలుగు కళారాధన సాంస్కృతిక సంస్థ, నంద్యాల ఆధ్వర్యంలో గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఉచిత లలిత కళలు,క్రీడల వేసవి శిక్షణ శిబిరం ఈ సంవత్సరం మే ఒకటవ తేదీ నుండి మే 31 వ తేదీ వరకు లి”కళా సాధన -20 25”పేరిట నంద్యాల కే.ఎన్.ఎం. మున్సిపల్ స్కూల్ ఆవరణలో నిర్వహించడం జరుగుతుంది.

ఈ శిక్షణ శిబిరం లో శాస్త్రీయ నృత్యం,ఆధునిక నృత్యం, శాస్త్రీయ సంగీతం, లలిత సంగీతం ,వాద్యసంగీతంలో గిటార్,కీబోర్డ్,మిమిక్రీ,వెంట్రిలాక్విజం,చిత్రలేఖనం,చక్కటి చేతివ్రాత ,హస్తకళలు,ఫ్యాబ్రిక్ పెయింటింగ్,పద్య పఠనం, సంస్కృత శ్లోకాలు,కవితా గానం,కవితా రచన, చదరంగం,కరాటే, టైక్వాండో, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలలో 22 మంది కోచ్ లతో శిక్షణా శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది. మే 31 వ తేదీన ముగింపు ఉత్సవం లో శిక్షణ పొందిన బాలబాలికల చేత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శిబిరంలో పాల్గొన్న ప్రతి వారికి ప్రశంసా పత్రం అందజేస్తారు. శిబిరంలో శిక్షణ పొందడానికి, ముగింపు ఉత్సవంలో ప్రదర్శనలు ఇవ్వడానికి ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు. కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు ,డాక్టర్ రవి కృష? ,ప్రోగ్రాం కోఆర్డినేటర్ రంగనాథ్ మాట్లాడుతూ,లి

-వేసవి సెలవులను బాలలు, యువత సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కళలు, క్రీడలు బాలల మానసిక, వ్యక్తిత్వ వికాసానికి దోహదం చేస్తాయని తద్వారా చదువులో కూడా రాణించడానికి అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. యువజన విభాగం అధ్యక్షుడు రంగనాథ్, కోచ్ లు కళ్యాణి, లలితా సరస్వతి, సుభాషిని,రజాక్, సుదర్శనం, బాలకృష?, నాగేంద్ర, రాజేంద్ర, శివకుమార్, సతీష్ ,మధు, రాజా ,ఆది, తరుణ్, సీతారాం, రాజ్ కుమార్, సత్యనారాయణ, రామసుబ్బయ్య శిబిరంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఇతర వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు:8309735050,9959307424

## మే 3న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం జిల్లా కలెక్టర్ చదరవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 26, పల్లె వెలుగు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు పశ్చిమ గోదావరి జిల్లా ఐ.ఆర్.సి.ఎస్ వార్షిక సర్వసభ్య సమావేశం మే 3 ఉదయం 11.00 గంటలకు కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మరియు ఐ ఆర్ సి ఎస్ అధ్యక్షులు చదలవాడ నాగరాణి తెలిపారు.

# చెంచుల జీవనోపాధిని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు




**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 26 . పల్లె వెలుగు):** నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో చెంచు కుటుంబాలకు తేనెటీగల పెంపకంపై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకట శివప్రసాద్ సహా పరిశోధన సంచాలకులు ఏడిఆర్ డాక్టర్ జాన్సన్ జిల్లా వ్యవసాయ అధికారి మురళీక ృష? పాల్గొన్నారు. ఈ సందరరేగా ముఖ్య అతిథిగా హాజరైన ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ శివప్రసాద్ మాట్లాడుతూ చెంచుల జీవనోపాధిని పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో భాగంగా తేనెటీగల పెంపకం పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తేనెటీగలకు అవసరమైన బాక్సులను పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సందరరేగా డాక్టర్ ఎం జాన్సన్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ వ్యవసాయ పరిశోధనా స్థానము నంద్యాల వారు మాట్లాడుతూ ఈ ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం తేనెటీగల పెంపకంలో శాస్త్రీయ పద్ధతులు నవలంబించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుటకు దోహదపడుతుంది అని పేర్కొన్నారు. అదేవిధంగా తేనెటీగల పెంపకం చేపట్టినట్లయితే తేనెటీగల వలన పంట సాగులో పుష్పాలన్ని కూడా బాగా ఫలదీకరణం చెంది అధిక దిగుబడి పొందటానికి తేనెటీగల పెంపకం దోహ దపడటంతో పాటు గా వీటి పెంపకం వలన అదనపు ఆదాయం కూడా పొందవచ్చని రైతులను ఉద్దేశించి సూచించారు. ఈ కార్యక్రమంలో మరో ముఖ్యఅతిథిగా పాల్గొన్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి వై మురళీక ృష? మాట్లాడుతూ ఈ తేనెటీగల పెంపకాన్ని శాస్త్రీయ పద్ధతిలో చేపట్టి తేనెటీగలకు ఏమాత్రం హాని కలగకుండా తేనె తీయడం వలన తేనెటీగల




పరిరక్షిస్తూ వాతావరణాన్ని కూడా పరిరక్షించినట్లు అవుతుందని తెలియచెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ప్రాజెక్టు మేనేజర్ శ్రీ ఏజీ నాయక్ గారు వ్యవసాయ శాస్త్రవేత్తలు వారి సిబ్బంది వెలుగు సిసి వీరన్న గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ సందరరేగా శిక్షణ పొందినటువంటి వారికి తేనెటీగల పెంపకానికి తేనెటీగల పెట్టెలు శిక్షణ పొందిన వారికి ఇవ్వడం జరిగింది. ఏడు రోజుల శిక్షణ కార్యక్రమానికి పూర్తి చేసుకున్నటువంటి వారికి సర్టిఫికెట్లు కూడా ప్రధానం చేయడం జరిగింది.

# మే 10 నుండి 12వ తేదీ వరకు దేవుని కడప శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి తెప్పోత్సవాలు

**కడప పల్లె వెలుగు ఏప్రిల్ 26** దేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో మే 10 నుండి 12వ తేదీ వరకు తెప్పోత్సవాలు జరుగనున్నాయి. స్వామి, అమ్మవార్లు ఆలయ పుష్కరిణిలో ప్రతి రోజు సాయంత్రం 6 గంటలకు తెప్పలపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. ఇందులో భాగంగా మే 10న శ్రీ క ృష? సమేత గోదాదేవి మూడు చుట్లు, మే 11న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఐదు చుట్లు, మే 12న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారు ఏడు చుట్లు తెప్పలపై తిరిగి కనువిందు చేయనున్నారు. ఈ మూడు రోజుల పాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు తిరువీధి ఉత్సవంనిర్వహిస్తారు. ఈ సందరరేగా హిందూ ధర్మప్రచార పరిషత్, దాససాహిత్య ప్రాజెక్టుఆధ్వర్యంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. టీటీడీ ముఖ్య ప్రజాసంబంధాల అధికారిచే జారీ చేయబడినది.

# పాకిస్తానీయుల కోసం జారీ చేసిన సార్క్ వీసాల రద్దుకు తక్షణ చర్యలు..!!

### జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్

**కడప, చీఫ్ బ్యూరో ఏప్రిల్ 26 : పల్లె వెలుగు** భారత ప్రభుత్వ హోమ్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు.. ఈ నెల 27వ తేదీ నుండి భారతదేశంలో పాకిస్తానీయుల కోసం జారీ చేసిన సార్క్ వీసాలను రద్దు చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ అదితి సింగ్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 24.04.2025 తేదీన భారత హోమ్ మంత్రిత్వ శాఖ కార్యాలయ మెమోరాండం సూచనలు మేరకు మరియు ఫారినర్స్ యాక్ట్, 1946లోని సెక్షన్ 3(1) లోని అధికారాలను ఖచ్చితంగా అమలు చేస్తూ.. పాకిస్థానీ పౌరులకు తక్షణమే వీసా సేవలను రద్దు చేయాలని భారత ప్రభుత్వం నిర?యించిందన్నారు. ఆ మేరకు పాకిస్తానీ పౌరులకు భారత ప్రభుత్వం జారీ చేసిన మెడికల్ వీసాలు, దీరకాలిక వీసాలు, దౌత్య %ఉ% అధికారిక వీసాలు మినహా.. ప్రస్తుతం ఉన్న అన్ని చెల్లుబాటు అయ్యే వీసాలు 27 ఏప్రిల్ 2025 నుండి తక్షణమే రద్దు చేయబడతాయన్నారు. అలాగే.. మెడికల్ వీసాలు ఏప్రిల్ 29, 2025 వరకు మాత్రమే చెల్లుబాటు అవుతాయని, అందుకు సంబంధించి తిరిగి కొత్త వీసాలు కూడా జారీ చేయబడవని తెలిపారు. అలాగే.. ఈ ఆర్డర్ ప్రకారం భారత ప్రభుత్వం పాకిస్థానీ పౌరులకు జారీ చేయబడిన దీరకాలిక వీసాలు ( ఎల్ టి వి లు ) మరియు దౌత్య %ఉ% అధికారిక వీసాలకు వర్తించదని తెలిపారు. పాకిస్తానీ పౌరులకు జారీ చేయబడిన వీసాల స్థితిని సూచించే వివరణాత్మక పట్టిక అనుబంధంలో ఇవ్వబడిందన్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు ఇమ్మిగ్రేషన్ బ్యూరో వెబ్సైట్ ద్వారా ఈ ఆర్డరును విస్తృతంగా ప్రచారం చేయడం జరుగుతోందన్నారు. అంతే కాకుండా భారత ప్రభుత్వ ఆర్డర్ కు అనుగుణంగా జిల్లాలోని సంబందిత అధికారులు తగిన అవసరమైన చర్యలను తీసుకోవాలని జేసీ తెలిపారు.

# ప్రాపర్టీ కేసులలో రికవరీలు బాగా చేయాలి









**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్.**
**గస్తీలు , తనిఖీలు పెంచాలి. నిఘా పటిష్టం చేయాలి.**
**దొంగతనాల నివారణకు చర్యలు తీసుకోవాలి**
**పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం**
**నిర్వహించిన ... జిల్లా ఎస్పీ.**

**కర్నూలు పల్లె వెలుగు......** సబ్ డివిజన్ల వారీగా క్రైమ్ పార్టీ పోలీసు బ ృందాలను ఏర్పాటు చేయాలని, రికవరీ పర్సంటేజీలు బాగా పెంచాలని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీరకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు. పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పలు సలహాలు, సూచనలు చేశారు. నేర నియంత్రణకు బాగా క ృషి చేయాలన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరస్థులను పట్టుకోవాలన్నారు . డ్రంకెన్ డ్రైవింగ్ వలన ఎక్కడ అయినా రోడ్డు ప్రమాదాలు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామన్నారు ప్రతి రోజూ డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. మెజిస్ట్రేట్ లను కలిసి కేసుల పరిష్కారాలకు చర్యలు తీసుకోవాలన్నారు. విఐపిల పర్యటనలున్నప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు ,లాడ్జిలు , పంచలింగాల చెక్ పోస్టులు, మంత్రాలయం వంటి దేవస్థానాలు, దర్గాలు , మాల్స్ లలో ఈ రోజు సాయంత్రం 4 గంటల నుండి 6 వరకు తనిఖీలు చేపట్టాలన్నారు. డయల్ 100 పోలీసులు బాగా పని చేయాలన్నారు. సోషల్ మీడియా పై గట్టి నిగా ఉంచాలన్నారు. సి సి టి ఎన్ ఎస్ లో ఎప్పటికప్పుడు కేసులు అప్డేట్ చేయాలన్నారు. ఈ సాక్ష్య యాప్ పై సబ్ డివిజన్ల వారీగా అందరికీ శిక్షణ ఇప్పించాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాలను పర్యటించి, సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన చేయాలన్నారు. ప్రతి ఆదివారం ఖచ్చింతగా రౌడీషీటర్లను పోలీసుస్టేషన్లకు పిలిపించి కౌన్సిలింగ్ చేయాలన్నారు. దర్యాప్తులు, నేరపరిశోధనలు బాగా చేసి నిందితులకు శిక్షలకు పడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటివరకు 4 వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేసిన జిల్లా పోలీసు అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా మాట్లాడుతూ...మహిళల పై నేరాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మాదక ద్రవ్యాల దుష్పలితాల గురించి , వాటి అనర్థాల పై ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎక్కడైనా వాటి గురించిన సమాచారం ఉంటే స్కానర్ల ద్వారా సమాచారం తెలియజేసేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ అందజేశారు. ఈ నేర సమీక్షా సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి. హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్, శ్రీనివాసాచారి, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు , హేమలత , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# కర్నూలు ఆర్టిసి డిపో మేనేజర్ ఇంట్లో చోరీ కేసును చేధించిన కర్నూలు త్రీ టౌన్ పోలీసులు.

**యూ ట్యూబ్ లలో చూసి తాళం వేసిన ఇళ్ళల్లో దొంగతనం చేసే నిందితులు....**
**27 తులాల బంగారం ఆభరణాలు మరియు 35 తులాల వెండి ఆభరణములు నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న పోలీసులు. దొంగతనంకు వినియోగించిన రంపము , ఇనుప రాడ్డు, 2 మోటారు సైకిళ్ళు స్వాధీనం. ఇళ్ళకు తాళం వేసి ఊళ్ళకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసు స్టేషన్ లలో సమాచారం అందించాలని, %హానమీ% యాప్ వినియోగించుకోవాలని ...**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ విజ్ఞప్తి..**

**కర్నూలు పల్లె వెలుగు** 13.04.2025 తేదిన కర్నూలు మూడవ పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలోని సాయివైభవ్ నగర్ లో నివశిస్తున్న ఆర్టిసి డిపో - 1 మేనేజర్ సర్ధార్ హుస్సేన్ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో కర్నూలు పోలీసులు దొంగలను పట్టుకొని దొంగలించబడిన సొత్తు మొత్తం స్వాధీనం చేసుకున్నారు. ఆర్టీసి డిపో -1 మేనేజర్ సర్ధార్ హుస్సేన్ తన కుటుంబ సభ్యులతో కలిసి హైదారాబాద్ కు ఒక ఫంక్షన్ నిమిత్తం వెళ్ళిన సంధర్భం చూసుకొని షేక్షావలి (స్పైస్ డాభా లో పని చేసే యువకుడు), తనతో పాటు చట్టం తో విభేదించిన 5 మంది బాలురును జత చేసుకుని ఎలాగైనా దొంగతనం చేయాలనే ఉద్దేశ్యంతో యూట్యూబ్ లో వీడియోలు చూసి తాళంను విరగగొట్టుటకు వీలుగా ఒక నూనె ను, ఒక రంపమును, ఇనుపరాడ్డు ను సిద్ధం చేసుకుని 2 మోటారు సైకిళ్ళ మీద సాయి వైభవ్ నగర్ కు రాత్రి 1 గంటకు చేరుకున్నారు. చుట్టు ప్రక్కల ఎవరు గమనించడం లేదని తెలుసుకుని ప్రధాన ద్వారంలోని తాళం ను నూనె పోసి మరి శబ్ధం రాకుండా విరగొట్టి ఇంట్లో కి ప్రవేశించి 20 లక్షల విలువైన సుమారు 27 తులాల బంగారం ఆభరణాలు మరియు 35 తులాల వెండి ఆభరణములు దొంగలించి మోటార్ సైకిళ్ళ పై పారి పోయి, దొంగలించిన సోత్తులను భాగాలు వేసుకుని పంచుకున్నారు. మరుసటి దినం దొంగతనం జరిగిన విషయం తెలుసుకుని డిపో మేనేజర్ 13.04.2025 తేదిన ఫిర్యాదు మేరకు కర్నూలు త్రీ టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 147/2025 క్రింద కేసు నమోదు చేశారు. సాంకేతిక ఉపకరణాల సహాయంతో దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూల్ సబ్ డివిజన్ పోలీసులు ఈ కేసు ను చేధించేందుకు పోలీసు బ ృందాలు ఏర్పడి సవాలుగా తీసుకుని కేసును త్వరితగతిన నేర పరిశోధన చేపట్టారు. పూర్తి సమాచారం మేరకు కర్నూలుకు చెందిన షేక్షావలి మరియు అతనితో పాటు 5 గురు బాలురను25.04.2025 వ తేదీన నంద్యాల చెక్ పోస్టు దగ్గర ఉన్న కేంద్రీయ విద్యాలయం దగ్గర అదుపులోకి తీసుకుని వారిని సోదా చేయగా వారి వద్ద నుండి దొంగతనం చేసిన సొత్తు ను పూర్తి గా స్వాధీనం చేసుకోవడం జరిగింది. వారి వద్ద నుండి దొంగతనానికి వాడిన రంపం, రాడ్డు, 2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇందులో వారి గురించి పరిశీలించగా ఇద్దరు బాలురు ఇంతకు ముందే 2 దొంగతనాలలో పాల్గొన్నట్టుగా తెలిసింది. ఈ విషయం పై పూర్తి స్థాయిలో విచారణ చేపట్టడం జరిగింది. పై బాలురు అందరూ పాఠశాలలకు వెళ్ళకుండా డ్రాప్ అవుట్ అయి మెకానిక్ షెడ్లలలోనూ అల్లరి , చిల్లరగా తిరుగుతూ, జల్సాలకు అలవాటు పడినట్లు గుర్తించడం జరిగింది.

పై వారిని సంబంధిత న్యాయస్ధానాల ముందు హాజరు పెట్టడం జరుగుతుంది. రికవరీ చేసిన సొమ్మును డిపో మేనేజర్ కి అందజేయడం జరుగుతుంది. ఈ కేసును త్వరితగతిన దర్యాప్తు చేసి , బాగా ప్రతిభ కనబరిచిన కర్నూలు డిఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు త్రీ టౌన్ పియస్ సిఐ శేషయ్య, కర్నూలు ఒన్ టౌన్ అడిషనల్ సిఐ నాగ శేఖర్ , హెడ్ కానిస్టేబుల్స్ చెంచన్న, సుంకన్న, రంగారావు, కానిస్టేబుల్స్ నాగరాజు, కిశోర్, నాగేశ్వరరావు, చంద్రబాబు నాయుడు, నాగరాజు, తిరుమలేష్, పరశురాముడు, వీర బాబు లకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ రివార్డులు అందజేశారు.

**జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ విజ్ఞప్తి.** ఇళ్ళకు తాళం వేసి ఊళ్ళకు వెళ్ళేటప్పుడు స్థానిక పోలీసు స్టేషన్ లలో సమాచారం అందించాలన్నారు. యాప్ వినియోగించాలన్నారు. ఇళ్ళ చుట్టూ ముందు రోడ్డు బాగా కనపడేవిధంగా సిసి కెమెరాలు అమర్చుకునేవిధంగా చేయాలన్నారు.

కాలనీలలో కొత్త వ్యక్తులు, అనుమానితులు సంచరిస్తున్నట్లయితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా ఉన్నారు



# నగరాభివృద్దే ప్రధాన అజెండా



**వాడివేడిగా నగరపాలక సర్వసభ సమావేశం**
**రూ.9.22 కోట్ల అభివృద్ధి పనులకు గ్రీన్ సిగ్నల్**
**సమస్యల పరిష్కారం కోసం సభ్యుల పట్టు**
**మూడు కూడళ్లకు, రెండు ప్రాంతాలకు కొత్త పేర్లు**

**కర్నూలు పల్లె వెలుగు** కర్నూలు నగరాభివ ృద్ధే ప్రధాన అజెండగా నగరపాలక సర్వసభ్య సమావేశం జరిగింది. శనివారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాలులో మేయర్ బి.వై. రామయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు గౌరు చరిత రెడ్డి, బొగ్గుల దస్తగిరి, కమిషనర్ యస్.రవీంద్ర బాబు బాబు సమావేశానికి హాజరయ్యారు. ముందుగా జమ్ము కాశ్మీర్లోని పహల్గాంలో పర్యాటకులపై ముష్కరుల దాడిలో మ ృతి చెందిన 28 మందికి, ఇటీవల మ ృతి చెందిన 38వ వార్డు కార్పొరేటర్ గిప్సన్ ఆత్మలకు శాంతి చేకూరాలని రెండు సభ సభ్యులంతా మౌనం పాటించారు. అనంతరం సర్వసభ్య సమావేశానికి తొలిసారి వచ్చిన ఎంపీ బస్తిపాటి నాగరాజుకి వేదికపై సత్కరించారు. అనంతరం మొత్తం 26 తీర్మానాలపై పాలకవర్గ సభ్యులు చర్చించి ఆమోదం తెలిపారు. రూ.9.22 కోట్లతో రహదారులు, మురుగు కాలువలు, ఇతరత్రా అభివ ృద్ధి పచ్చజెండా ఊపారు. సమావేశం ప్రారంభించిన కాసేపటికి కాస్త గందరగోళం ఏర్పడడంతో, మేయర్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు స్పందించే విధానంపై పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి సంత ృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో తాగునీటి సమస్య, విద్యుత్ దీపాలు, మరుగుదొడ్ల మరమ్మత్తులు, విద్యుత్ శాఖ కొమ్మలను నరికేసి అలాగే వదిలేయడం వంటి సమస్యలపై వాడివేడిగా చర్చ సాగింది. అలాగే కార్పొరేటర్లు వారి వార్డుల్లోని సమస్యలను లేవనెత్తారు. వాటి పరిష్కారం కోసం డిమాండ్ చేశారు. ఈ సందరరేగా ఎంపీ మాట్లాడుతూ.. సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలను మినిట్స్ పెట్టి, వాటి పురోగతి స్థితిగతులను ఆయా సభ్యులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. నగర పరిధిలో ఎక్కడికైనా నిమిషాల వ్యవధిలో వెళ్ళవచ్చని, అధికారులు సమస్యల పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో వెళ్లాలని, అధికారుల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి రెండో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు ప్రతిపాదనను రూపొందించాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించి ఏదైనా పథకాల ద్వారా నిధులు వచ్చేందుకు అవకాశం ఉంటే, అధికారులు తన ద ృష్టికి తీసుకుని రావాలన్నారు. ఎమ్మెల్యే గౌరు చరితరెడ్డి మాట్లాడుతూ.. కల్లూరు 16 వార్డుల్లో తాగునీటి సమస్య చాలా ఉందని, మెరుగుపరిచేందుకు అధికారులు వీలైనంత మేర చర్యలు తీసుకోవాలన్నారు. గోరుకల్లు నుండి కర్నూలుకు తాగునీరును తీసుకొచ్చి ఎందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సుముఖంగా ఉన్నారని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలను అధికారులు తయారు చేయాలన్నారు. వీధి దీపాలు, మరుగుదొడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని, రహదారులు, మురుగు కాలువల నిర్మాణంలో జాప్యం చేయొద్దని సూచించారు. హంద్రీ నదిపై పార్కులు, రహదారుల నిర్మాణం చేసేటప్పుడు న్యాయపరమైన చిక్కులు లేకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అధికారులకు సూచించారు. కేసి కెనాల్లో మురుగునీరు ఎక్కువైందని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. బంజార కాలనీ ప్రభుత్వ స్థలంలో స్కూల్ నిర్మించాలన్నారు. ఎల్పేట, మాస మసీద్, స్టాంటన్పురం వంటి సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, ఎస్ఈ రాజశేఖర్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేల్, టిపిఆర్ఓ వెంకటలక్ష్మి, సూపరింటెండెంట్లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఆమోదించిన తీర్మానాల్లో కొన్ని.. 1. తాగునీటికి సంబంధించి 88.234 ఎంఎల్డిల నీటిని క్లోరిన్ గ్యాస్ సిలిండర్లు, ఫెర్రిక్ ఆలం సరఫరా, ప్రీ క్లోరినేషన్, పోస్ట్ క్లోరినేషన్ వంటివి చేయుటకు రూ.1.30 కోట్లు కేటాయింపు. 2. వీధి దీపాల నిర్వహణ కోసం 21 మంది సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిన నియమించుటకు రూ.57 లక్షలు కేటాయింపు. 3. 17 వ వార్డు మారెమ్మ దేవాలయం వద్ద రూ.40 లక్షలతో మురుగు కాలువ సీసీ రోడ్డు నిర్మాణానికి ఆమోదం. 4. 19 వార్డు సోమిశెట్టి నగర్ సరస్వతి నగర్, నాజర్ కాలనీ, లక్ష్మీ టౌన్షిప్, వెంకటాద్రి కాలనీ, మణికంఠ హోమ్స్, బ ృందావన్ కాలనీ, మారుతి నగర్, జ్యుడీషియల్ కాలనీ, ఎల్కూరి స్టేట్ ప్రాంతాల్లో మేజర్ డిస్పోజల్ డ్రైన్ నిర్మించుటకు రూ.1.31 కోట్లు కేటాయింపు. 5. 45వ వార్డులో మురుగు కాలువల వెడల్పునకు రూ.16 లక్షలు కేటాయింపు. 6. 45వ వార్డు శ్రీనగర్ కాలనీ నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు మంజూరు. 7. 25వ వార్డు సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి దేవ నగర్ రైల్వే గేటు వరకు ప్రధాన రహదారి అధ్వాన్నంగా ఉందన్న, సిసి రహదారి నిర్మించుటకు రూ.80 లక్షలు మంజూరుకు ఆమోదం. 8. 29 వ వార్డు నందు వివిధ కాలనీలో మేజర్ డిస్పోజబుల్ డ్రైన్ నిర్మించుటకు రూ.1.52 కోట్లు కేటాయింపు.

9. 35 వ వార్డు భగవాన్ నగర్ గని గుంతల ప్రాంతంలో మురుగు కాలువల నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు. 10. 39 వార్డు బంజారా కాలనీ (చింత చెట్టు మసీదు వెనుక) నందు మురుగునీటి కాలువల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయింపు. 11. 40 వార్డు నందు కేశవరెడ్డి స్కూల్ వెనుక మురుగు కాలువల నిర్మాణానికి రూ.49 లక్షలు కేటాయింపు.

12. 41వ వార్డు నందు మురుగు కాలువల నిర్మాణానికి రూ. 15 లక్షలు కేటాయింపు. 13. బెకారి కట్ట, గరీబ్నగర్ ప్రాంతాల పేర్లు న్యూనత భావం స్పూర్తిస్తున్నందువలన బేకారికట్ట ప్రాంతాన్ని జనం అబ్దుల్ సలాం ఖాన్ సాహెబ్ నగర్గా, కరీంనగర్ ప్రాంతాన్ని డాక్టర్ కేఎం ఇస్మాయిల్ హుస్సేన్ నగర్గా పేర్లు మారుస్తూ తీర్మానించారు. 14. 120 మైక్రోన్ల మందం కంటే తక్కువ గల ప్లాస్టిక్ కవర్లు గ్లాసులు, బాటిల్స్, బెలూన్స్ స్టిక్స్, క్యాండీ స్టిక్స్ వంటి వస్తువులను నిషేధించి, పట్టుపడితే వీధి వ్యాపారులకు మొదటిసారి రూ.2500, రెండోసారి 5,000, సంస్థలు, వాణిజ్య సముదాయాలు అయితే మొదటిసారి రూ.20,000/- రెండోసారి రూ.40,000 వేల జరిమానాతో పాటు ప్లాస్టిక్ వస్తువుల స్వాధీనం, రద్దు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 15. 15వ వార్డు బుధవారపేట నందు మోదరన్ పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు రూ.50 లక్షలు కేటాయించారు. 16. రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు కల్లూరు మండలం సర్వేనెంబర్ 680, ఎల్ పి నెంబర్ 531/82 నందు 1.41 సెంట్ల భూమిని వినోదబరితమైన స్థలము నుండి నివాసయోగ్యమైన స్థలముగా మార్చుటకు తదుపరి చర్యల కోసం కర్నూలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి లేక పంపుటకు తీర్మానించారు. 17. శ్రీరామ టాకీస్ వద్దనున్న సర్కిల్ పేరును శ్రీ బసవ సర్కిల్గా నామకరణం చేయుటకు తీర్మానించారు.

18. బుధవార పేట మెడికల్ కాలేజీ సమీపంలో మలుపును 120 అడుగులుగా విస్తరించినందుకు, షాపులు కోల్పోయే బాధితులకు ప్రత్యామ్నాయంగా, వెంకటరమణ కాలనీలోని మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందు నామమాత్రపు అద్దెపై ఏడు షాపులు కేటాయించేందుకు పచ్చజెండా ఊపారు.

19. 20, 21 వ వార్డుల నందు శ్రీలక్ష్మి నగర్ నందు సిసి డ్రెయిన్, కల్వర్టు నిర్మాణానికి రూ.32.00 లక్షలు కేటాయింపు. 20. ఔట్ సోర్సింగ్ వర్కర్గా పని చేస్తూ చనిపోయిన జి.భవాని, అలాగే అనారోగ్య కారణాలతో పనిచేయలేకున్న మైతపు లక్ష్మీదేవి, సి.విజయలక్ష్మిల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించుటకు ఆమోదించారు. 21. 46వ వార్డు నరసింహా రెడ్డి నగర్ నందు రైల్వే అండ గ్రౌండ్ బ్రిడ్జి నుండి మన్నా చర్చి వరకు రహదారి తక్కువఎక్కువలను సరి చేయడానికి రూ.25.50 లక్షలు మంజూరు.



# భావితరాలకు మార్గదర్శకులు కావాలి



### పదవ తరగతిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు** ...విద్యార్థులు కష్టపడి చదువుకుని, ఉన్నత స్థానాలకు చేరుకుని, భావితరాలకు మార్గదర్శకులు కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకాంక్షించారు. శనివారం ఉదయం కలెక్టర్ కానారేన్స్ హాల్ లో కర్నూలు జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన ప్రభుత్వ , ప్రైవేటు పాఠశాలల 17 మంది విద్యార్థులను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సన్మానించారు. ఇందులో 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించిన విద్యార్థులు 7మంది ఉన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ... మంచి మార్కులతో ఉత్తీర?త సాధించిన విద్యార్థులకు, వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సంవత్సరం పదవ తరగతిలోని విద్యార్థులు అందరూ ఉత్తీరు?లు కావాలని ప్రత్యేకంగా క ృషి చేశామని, అందు కోసం తీసుకున్న చర్యల వల్ల ఉత్తీర?త శాతం పెరిగిందని తెలిపారు. కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల ఖాళీలు 2,700, హిందీ పండిట్ ఉపాధ్యాయుల ఖాళీల సంఖ్య 375 ఉన్నాయని, వీటితో పాటు వలసల సమస్య ఉండడం వల్ల ఉత్తీర?త శాతంలో వెనుకబడడం జరుగుతోందన్నారు..అయినప్పటికీ గత నాలుగు సంవత్సరాల తో పోల్చి చూస్తే ఈ సంవత్సరం 3% విద్యార్థులు అంటే 1,000 మంది విద్యార్థులు అధికంగా ఉత్తీర?త సాధించారని కలెక్టర్ తెలిపారు..జిల్లాలో 66 శాతం ఉత్తీర?త సాధించామని, ఉత్తీర?త సాధించిన అందరు విద్యార్థులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు..చిన్న టేకూరు గురుకుల పాఠశాలలో 65 మంది విద్యార్థులకు గాను 61 మంది విద్యార్థులకు జే ఈ ఈ మెయిన్స్ సెలెక్ట్ కావడం అభినందనీయం అని కలెక్టర్ పేర్కొన్నారు.పదవ తరగతి పరీక్షలలో ఉత్తీర?త కావడం కెరీర్ లో మొదటి అడుగు అని, విద్యార్థులు క్రమశిక్షణతో, కష్టపడి పై చదువుల పట్ల శ్రద్ధ వహించాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా సంస్కారంతో ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఎన్ని ఆస్తులు ఉన్నా చదువు...సంస్కారమే ముఖ్యమని, ఇప్పటి నుండి మీరు ఏకాగ్రతతో చదువులు కొనసాగించాలని, పక్కదారులకు వెళ్లకూడదని, తల్లిదండ్రులు కూడా వీరిని గమనిస్తూ సూచనలు చేస్తూ వీరి భవిష్యత్తు ను తీర్చిదిద్దాలని కలెక్టర్ కోరారు. పదవ తరగతి తర్వాత విద్యార్థులకు మంచి కెరీర్ ను ఎంచుకునేందుకు వీలుగా, పోటీ పరీక్షల్లో పాల్గొనడానికి "నైపుణ్య " అన్న పేరుతో హైదరాబాద్ 21 సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారి ద్వారా 2 నెలల ఉచితంగా శిక్షణా తరగతులు ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు. ఈ తరగతులను మనబడి కర్నూలు యూట్యూబ్ ఛానెల్ ద్వారా కూడా వీక్షించవచ్చని తెలిపారు. కష్టపడి మార్కులు సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు,



తల్లిదండ్రులకు అందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందఠరేగా కలెక్టర్ విద్యార్థులను అందరినీ సన్మానించి గ్రూప్ ఫోటో తీసుకున్నారు.అంతకుముందు జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ...జిల్లాలో 7 మంది విద్యార్థులు 600 మార్కులకు గాను 597 మార్కులు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలిపారని తెలియజేశారు. గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి, జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పి క ృషా?రెడ్డి మరియు పోటీ పరీక్షల నిర్వాకుడు గణేష్ విద్యార్థులకు భవిష్యత్తులో ఏ విధంగా సమాజానికి ఉపయోగపడే విధంగా వ్యవహరించాలని, ఏ విధమైన వ్యవహారం తో ఉండాలని, ఏ విధంగా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలన్న విషయాలను తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శనం చేశారు . ఈ కార్యక్రమంలో డిఈఓ శామ్యూల్ పాల్, జిల్లా బి.సి. వెలేఠర్ అధికారి ప్రసూన, అవినీతి నిరోధక శాఖ డిఎస్పి క ృషా?రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సోషల్ వెలేఠర్ గురుకుల పాఠశాలల కోఆర్డినేటర్ శ్రీదేవి , వెల్దుర్తి బిసి వెలేఠర్ హాస్టల్ ప్రిన్సిపల్ సబీనా, విద్యార్థుల తల్లిదండ్రులు, సంబంధిత పాఠశాలల హెడ్మాస్టర్ లు అధ్యాపకులు హాజరయ్యారు.

## ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త లక్ష్యాలను సాధించాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు పల్లె వెలుగు**....ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త లో భాగంగా జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

శనివారం మినీ కానారేన్స్ హాల్ లో ఒక కుటుంబం.. ఒక పారిశ్రామిక వేత్త లో భాగంగా ఎంట్రప్రెన్యూర్షిప్ యాక్షన్ ప్లాన్ (%జూుూ%)2025-2026 అమలుకు సంబంధించి మెప్మా, మున్సిపల్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ ఫ్యామిలీ ..వన్ ఎంట్రప్రెన్యూర్ లో భాగంగా జిల్లాకు 2827 ఎంఎస్ఎంఈ ల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, మెప్మా, మున్సిపల్ అధికారులు ఈ లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు..మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్, ఫుడ్ సర్వీసెస్, రిటైల్ షాపులు,ఇతర సేవా రంగాలతో పాటు ఇంకా మెరుగుపరచడానికి స్పెషల్ ప్రాజెక్ట్స్ ర్యాపిడో సర్వీసెస్, త ృప్తి క్యాంటీన్లు, టూరిజం సర్వీసెస్ లాంటి రంగాల్లో యూనిట్లను స్థాపించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ఈ అంశంపై త్రైమాసిక లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, వీటిని సాధించేలా క ృషి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ నాగ శివ లీల, ఎల్ డి ఎం, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జి ఎం డి ఐ సి అరుణ,పాల్గొన్నారు.

## చేబ్రోలు ఇసుక స్టాక్ పాయింట్ ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు/ఉంగుటూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,26: పల్లె వెలుగు** శనివారం ఉంగుటూరు మండలం చేబ్రోలులో ఉన్న ఇసుక స్టాక్ పాయింట్ ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజుతో కలిసి పరిశీలించారు. ఇసుక స్టాక్ పాయింట్ లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదే విధంగా స్టాక్ పాయింట్ వద్ద ఫెన్సింగ్ వేయించి కట్టుదిట్టమైన ఏర్పాట్లు, వాహనాల రాకపోకలకు ముఖద్వారం ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇసుక స్టాక్ పాయింట్ వద్ద స్థానిక తహశీల్దారు, రెవిన్యూ సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఇసుక స్టాక్ పాయింట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. చేబ్రోలు స్టాక్ యార్డ్ కు తాడిపూడి నుంచి ఇసుకను రవాణా చేయడం జరుగుతుందన్నారు. ఈ నేపద్యంలో ఇసుక రీచ్ నుండి ఏలూరు జిల్లాలోని ఇసుక నిల్వ కేంద్రాల వద్దకు రవాణా, నిల్వచేసే నిల్వ కేంద్రం నుండి రవాణా వాహనాల్లో లోడ్ చేయుటకొరకు లాటరీ పద్దతిని ఏజెన్సీని నియమించేందుకు ధరఖాస్తులు కోరడం జరిగిందన్నారు. అనంతరం చేబ్రోలు గ్రామంలో పారిశుధ్య మెరుగుకు తీసుకోవల్సిన చర్యలపై గ్రామ సర్పంచ్ రాంధే లక్ష్మీసుశీల తో కలెక్టర్ సమీక్షించారు. ప్లాస్టిక్ నియంత్రణకు చర్యలు తీసుకోవాలని, తడిచెత్త, పొడిచెత్త వేరుచేసే రీసైక్లింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. అనంతరం చేబ్రోలులోఇసుక స్టాక్ యార్డ్ ఏర్పాటు నేపద్యంలో సమీపంలోని బ్రిక్స్ పరిశ్రమ వద్ద రహదారి అభివ ృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట తహశీల్దారు పి. రఘుకుమార్, తదితరులు ఉన్నారు.

# ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ పై సమీక్ష

**భీమవరం చీఫ్ బ్యూరో ఏప్రిల్ 26, పల్లె వెలుగు** ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్ పొంది వినియోగించని లబ్ధిదారుల సమాచారాన్ని సేకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు శనివారం జిల్లా కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.కుమార్ రెడ్డి జిల్లా పౌర సరఫరాల అధికారి, బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఐఓసిఎల్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశమై ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం గ్యాస్ కనెక్షన్ లపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఉజ్వల 2.0 పథకం కింద గ్యాస్ కనెక్షన్ పొంది నాటి నుండి రెండు సంవత్సరాలుగా రీఫిల్ తీసుకొని లబ్ధిదారుల జాబితాను గ్రామాల వారీగా సిద్ధం చేస్తాయాలన్నారు. జాబితాలో లబ్ధిదారుడి పేరు, కనెక్షన్ తేదీ, ఎల్పిజి ఐడి, చిరునామా %ఆ% మొబైల్ నంబర్ ఉంటే వివరాలతో సరిచూడాలన్నారు. ఇప్పటికే గుర్తించిన గ్యాస్ రీఫిల్ తీసుకొని 100 మంది లబ్ధిదారులు ఉన్నారు, లేరా సమాచారాన్ని సేకరించాలని తెలిపారు. తొలుత లబ్ధిదారులకు మొదటి నోటీసు జారీ చేసిన 15 రోజులలోపు వారికి సంబంధించిన గ్యాస్ పంపిణీదారుల కంపెనీకి వెళ్ళి, వారి ఈకేవైసీ ఫార్మాలిటీలు, బయోమెట్రిక్ ను మళ్ళీ పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు తెలపాలన్నారు. అనంతరం ఈకేవైసీ పూర్తి చేసుకోని లబ్ధిదారుల జాబితాను స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రదర్శించి, ఆ తేదీ నుండి తదుపరి 7 రోజుల్లో ఈకేవైసీ పూర్తి చేసుకోవడానికి ఒక చివరి అవకాశాన్ని ఇచ్చే తుది నోటీసు జారీచేయాలన్నారు. ఈ వ్యవధిలోపు ఎటువంటి ప్రతిస్పందన రాకపోతే, వినియోగదారుల డేటాలో నకిలీ, మరణించిన లబ్ధిదారుల కనెక్షన్లను శాశ్వతంగా నిలిపివేయడానికి, పీఎంయువై కనెక్షన్ రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎన్.సరోజ, హెచ్ పి సి ఎల్ సీనియర్ మేనేజర్ టి.సి వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ మేనేజరు ఎం.వి రామప్రసాద్, బిపిసిఎల్ సేల్స్ మేనేజర్ చాంద్ మండల్, తదితరులు పాల్గొన్నారు.





## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై చిన్న పీరయ్య, సీఐ దస్తగిరి బాబు



**సిరివెళ్ల పల్లె వెలుగు** ప్రస్తుతం రోజురోజుకు పెరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాల పట్ల విద్యావంతులు, విద్యార్థులు, ప్రజలు అవగాహన కలిగి ఉండి తమ తల్లిదండ్రులకు, బంధువులకు స్నేహితులకు సైతం వివరించాలని సిరివెళ్ల సిఐ దస్తగిరి బాబు మరియు ఎస్సై చిన్న పీరయ్య కోటపాడు గ్రామ ప్రజలకు సూచించారు. సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో సచివాలయం దగ్గర గ్రామ ప్రజలతో తమ వ్యక్తిగత బ్యాంకు వివరాలు అపరిచిత వ్యక్తులతో పంచుకోవద్దని సూచించారు. ఫోన్లో ఓటిపి, ఎటి ఎమ్, పేటీఎం ఫోన్ పే, గూగుల్ పే, సెలోన్ యాప్ లో ఎలాంటి అప్డేట్ చేయమని మెసేజ్, వాట్సాప్ లింకులు స్పందించరాదని అన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని వారు తెలిపారు. మహిళల భద్రత రక్షణ, సైబర్ క్రైమ్, ఆన్లైన్ మోసాలు తదితర అంశాల గురించి వివరించారు. సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలపై విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. అలాగే సెలవుల్లో ఊరికి వెళ్లేటప్పుడు తమ వద్ద ఉన్న బంగారు ఆభరణాలు బ్యాంకులాకర్లో పెట్టుకోవాలని , గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని వారు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంట సాగులో మంచి ఫలితాలు



### ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని తీర్చి దిద్దాలి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు పల్లె వెలుగు**.....వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం ద్వారా పంట సాగులో మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు..శనివారం నగరంలోని ఉద్యాన శాఖ భవనంలో వ్యవసాయంలో డ్రోన్ల వినియోగం పై గ్రూప్ కన్వీనర్, కో - కన్వీనర్ లకు మరియు అధికారులకు నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు..ఈ సందఠరేగా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశం వ్యవసాయం మీద ఆధార పడి ఉన్న దేశమన్నారు.. వ్యవసాయంలో అభివ ృద్ధి ఉంటేనే దేశం, రాష్ట్రం ముందుకు వెళుతుందన్నారు..వ్యవస్థలో మంచి ఫలితాలు సాధించేందుకు, రైతుకు మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం వ్యవసాయంలో సాంకేతికతను ప్రవేశపెడుతోందన్నారు. ఇందులో భాగంగానే వ్యవసాయంలో డ్రోన్ల వినియోగాన్ని అమలు చేస్తోందని తెలిపారు. వ్యవసాయ నిర్వహణను మెరుగుపరచడం, కార్మిక ఖర్చులను తగ్గించడం,పంట నాణ్యత, దిగుబడి పెంచడం, పురుగుమందుల వాడకాన్ని తగ్గించడం వంటి ఫలితాలను సాధించేందుకు డ్రోన్ల వినియోగం అమలు చేయడం జరుగుతోందని తెలిపారు. డ్రోన్ లు వినియోగించకోవడం ద్వారా ఎలాంటి లబ్ది పొందారు?? ఆదాయం ఏ విధంగా వచ్చింది??? గతంలో ఎకరానికి ఎన్ని లీటర్ల స్ప్రే వినియోగించేవారు?? డ్రోన్ ద్వారా ఇప్పుడు ఎకరానికి ఎన్ని లీటర్ల స్ప్రే వినియోగిస్తున్నారు?? అని రైతులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.. ఈ విధంగా వ్యవసాయంలో డ్రోన్ వినియోగించుకోవడం ద్వారా ఎంత లబ్ది చేకూరింది అనే వివరాలను గ్రామాల్లో ఉండే ఇతర రైతులకు కూడా చెప్పాలని కలెక్టర్ రైతులకు సూచించారు...జిల్లాలో 38 డ్రోన్ గ్రూప్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 3 గ్రూపులకు శాంక్షన్ మంజూరు ఇచ్చామని, వాటికి త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్ డి ఎం ను ఆదేశించారు.. ప్రతి మండలంలో ఒక ఆదర్శ గ్రామాన్ని తీర్చిదిద్దాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.. వెయ్యి నుంచి 12 ఎకరాలలో ఉన్న ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకుని, అందులో అన్ని శాఖల కార్యక్రమాలను అమలు చేయాలన్నారు.. డ్రోన్ల వినియోగం వల్ల కలిగే ఫలితాలు ఎలా ఉంటాయి, డ్రోన్లు లేకుండా ఫలితాలు ఎలా ఉంటాయి ప్రయోగాత్మకంగా చూపించా లన్నారు.. అలాగే ప్రక ృతి వ్యవసాయం వల్ల కలిగే ఫలితాలు, సాధారణ సాగు వల్ల కలిగే ఫలితాలను, అర్ధ భాగం అగ్రికల్చర్ , అర్ధ భాగం హార్టికల్చర్, ఫామ్ పాండ్స్, చెక్ డ్యామ్స్, డ్రిప్ ఇరిగేషన్ ఇలా అన్ని కార్యక్రమాలను ఒక గ్రామంలో చూపించాలని కలెక్టర్ వ్యవసాయ, హార్టికల్చర్ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. టెక్నాలజీ ని వినియోగించుకొని రైతులు ఏ విధంగా లాభపడతారు అన్న అనే విషయాన్ని వ్యవసాయ అధికారులు ఆలోచించి అమలు చేయాలని సూచించారు..గత సంవత్సరంలో 1000 ఎకరాల్లో వ్యవసాయం డ్రోన్ ఫార్మింగ్ చేశారన్నారు.. వాటి ద్వారా రైతులకు ఎలాంటి లబ్ది చేకూరింది ఎలాంటి ఫలితాలు వచ్చాయి అన్న విషయాలు రైతులకు తెలియచేయాలన్నారు. డ్రోన్లు వినియోగం ద్వారా లాభపడిన రైతుల విజయగాధలు, కరపత్రాల ద్వారా రైతులందరికీ డ్రోన్ల వినియోగంపై అవగాహన కల్పించాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు..అలాగే ప్రక ృతి వ్యవసాయ విజయ గాధల ను తయారుచేసి రైతుల్లో అవగాహన పెంచాలని, తద్వారా సాగు పెంచేందుకు క ృషి చేయాలని కలెక్టర్ సూచించారు.. గ్రామ స్థాయిలో కూడా వ్యవసాయ శాఖ సిబ్బంది కూడా ఉన్నందున రైతులకు మరింత సాయం చేసే అవకాశం ఉందని, అధికారులు ఆ దిశగా పనిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.. వ్యవసాయ శాఖ ద్వారా చేస్తున్న అన్ని కార్యక్రమాల వివరాలను, సాగు విధానాలతో చిన్న బుక్లెట్ ను తయారు చేసి రైతులకు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు...డ్రోన్ ద్వారా సాయిల్ హెల్త్ కార్డ్ జనరేట్ చేసేందుకు వీలవుతుందా అని క ృషి విజ్ఞాన కేంద్ర కో ఆర్డినేటర్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు... బనవాసి కేంద్రం పక్కన ఉన్న పొలాలను డ్రోన్ ద్వారా శాటిలైట్ ఇమేజ్ తీసుకొని సాయిల్ హెల్త్ కార్డ్ లు జనరేట్ చేయడం సాధ్యమా అని ప్రయత్నించాలని కలెక్టర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు..సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, బనవా సి క ృషి విజ్ఞాన కేంద్రం కో ఆర్డినేటర్ రాఘవేంద్ర చౌదరి, ఎల్డీఎం రామచంద్రరావు, ఉద్యాన శాఖ అధికారి రామాంజనేయులు, డ్రోన్ల గ్రూప్ కన్వీనర్, కో - కన్వీనర్ లు, రైతు సేవా కేంద్రం సిబ్బంది,వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు

## మండు వేసవిలో నిండు జలకేతనం.

### చేతిపంపు (బోరింగ్) లకు మరమ్మత్తులు పూర్తి : ఈఓ అశ్విన కుమార్

**శిరివెళ్ల :-** మండల కేంద్రంలోని పలు చేతి పంపులు బోరింగులు గత రెండు రోజులుగా మరమ్మతులకు గురై నీరు అందక పోవడంతో సంబంధిత కాలనీ ప్రజలు ఇచ్చిన సమాచార మేరకు వెంటనే స్పందించి రెండు బోరింగ్ లను ఒకేరోజు మరమ్మతులు పూర్తి చేసి నిరుపయోగంగా ఉన్న బోరింగ్ లను వినియోగం లోకి తెచ్చినట్లు ఈఓ అశ్విని కుమార్ తెలిపారు. శిరివెళ్ల మేజర్ పంచాయతీ గ్రామంలోని పెద్ద కబేలా కాలనీలో మరియు పులుకపేట కాలనీలో రెండు బోరింగులు నీరు ఉండి పైపులు ఇతర సామాగ్రి తుప్పు పట్టి శిథిలావస్థకు చేరి నీటి అవసరాలు తీర్చడంలో నిరుపయోగంగా ఉండడం జరిగిందని అన్నారు. కాలనీ ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు వెంటనే స్పందించి నూతన పైపులు నూతన బోరింగ్ సామాగ్రిని అమర్చి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మండు వేసవిలో నిండు జలకేతనంలా అనకట్ట ఊరకుంటను నీటితో నింపి భూగర్భ జలాలు అడుగంటకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టి ప్రజల దాహార్తిని వాడుక నీటిఎద్దడికి గురికాకుండా తీసుకున్న చర్యలకు శిరివెళ్ల మండల కేంద్ర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



# లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా వాహన తనిఖీలు.



### వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్సై.

**జంగారెడ్డిగూడెం: చీఫ్ బ్యూరో ఏప్రిల్ 26 పల్లె వెలుగు** అక్రమ రవాణాదారుల గుండెల్లో రైళ్లు పరి గెత్తేలా ఏలూరు జిల్లా వ్యాప్తంగా పోలీస్ మార్క్ ను శనివారం పోలీసులు చూపించారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో జిల్లాలోని శనివారం అన్ని ప్రాంతాల్లోనూ ఏకకాలంలో విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ప్రతి వాహనాన్ని క్షుణ?ంగా పరిశీలించారు. గంజాయి, మత్తుపదార్థాలు, సారా, అక్రమ ఇసుక, ఇతర ప్రాంతాల మద్యం రవాణా కాకుండా ఈ తనిఖీలు నిర్వహించారు. అతి వేగంగా ప్రయాణించే ద్విచక్ర వాహనదారులను, శబ్ద కాలుష్యాన్ని స ృష్టించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న రహదారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు, డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూ రెన్సు, వాహనాలకు సంబంధించిన రికార్డులను క్షుణ?ంగా తనిఖీలు చేశారు. రికార్డులు సక్రమంగా ఉంచుకోవాలని వాహన దారులకు ఎస్ఐ సూచించారు.

# భూ నిర్వాసితులకు శాశ్వత ఉద్యోగాలు కల్పించాలి






## రాయలసీమ సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథరామిరెడ్డి

**కొత్తపల్లి పల్లె వెలుగు:** శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు రాష్ట్ర కొటాలో అర్హులైన వారికి శాశ్వతమైన ఉద్యోగాలను కల్పించాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరధరామిరెడ్డి , వై ఎన్ రెడ్డిలు డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సాధన సమితి ధర్నా నిర్వహించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ వెనకబడిన సీమప్రాంతాల అభివృద్ధిపై న్యాయబద్ధమైన అభివృద్ధి జరగలేదన్నారు 12 డిమాండ్ల మరో సిద్దేశ్వరం అలుగు వద్ద భారీ ఆందోళనకు సిద్ధపడింది. దశాబ్దాలుగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని సహించమని, అవసరమైతే ప్రత్యేక రాయలసీమ ఉద్యమానికి సిద్ధపడాల్సి వస్తుందని ప్రస్తుత ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మే 31న సిద్దేశ్వరం 4 వద్ద జరిగే ధర్నాకు రాయలసీమ ప్రజలు,, ఉద్యమకారులు తరలి కావాలని సమితి పిలుపునిచ్చింది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టంతో వచ్చిన హక్కులను కృషా? జలాల వినియోగంపై 10 సంవత్సరాలుగా రాయలసీమను పాలకులు దగా చేస్తున్నారని ఇద్దరు రాయలసీమ ద్రోహులే అని రాయలసీమ తాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్షల కోట్ల రూపాయలతో అమరావతి రాజధాని పునర్ నిర్మాణానికి రాయలసీమ ప్రజల కష్టాన్ని నిధులుగా నిర్మించడానికి అతి దుర్మార్గ చర్యగా సమితి ఆగ్రహం వ్యక్తం చేసింది. కేవలం 1500 కోట్లతో కృషా? నదిపై సిద్దేశ్వరం వద్ద అలుగు నిర్మిస్తే 50 టీఎంసీల కృషా? జలాలు రాయలసీమ ప్రాజెక్టులకు ఏడాది పొడవునా నిల్వ ఉంటాయని ఇది కాదని మరోసారి పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు పేరుతో గోదావరి జలాలను సీమకు రప్పిస్తానని మరో కొత్త వంచనకు తెర లేపుతుందని విమర్శించారు. గోదావరి జలాలను అమరావతి ప్రాంత గుంటూరు, కృష? డెల్టా జిల్లాలకు తరలించుకొని వెళ్లి రాయలసీమ పేరుతో మరో మారు మోసం చేస్తున్న రాజకీయాలను సీమ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఏపీ అంటే.. అమరావతి.. పోలవరం మాత్రమే అన్న కుట్రతో రాయలసీమ అభివృద్ధిని జరగలేదన్నారు అమరావతికి పునర్నిర్మాణ శంకుస్థాపనకు పిలిపిస్తున్నారని దుయపట్టారు. లోక్ సభ, రాజ్యసభలోని రాయలసీమ ఎంపీలు నోరు మూసుకొని చీమకు గృహం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి సంవత్సరం కృషా?నది లో వేలాది టీఎంసీల వరద జలాలు సముద్రం పాలవుతున్నాయని సిద్ధేశ్వర వద్ద అలుగు నిర్మిస్తే ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు కూడా ఉపయోగమని తెలిసికూడా చంద్రబాబు నాయుడు మౌనంగా ఉన్నారంటే రాయలసీమ అభివృద్ధి కాకూడదనేదే ఆయన ధర్నాలో పలువురు విమర్శించారు. మే నెల 31న జరిగే సిద్దేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన వార్షికోత్సవం సమావేశంలో రాయలసీమ వెనకపాటి తనంపై కీలక నిర?యాలు తీసుకొని రాయలసీమ వ్యాప్తంగా కొత్త తరహా ఉద్యమానికి శ్రీకారం చుడతామని సమితి ప్రతినిధులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఆరబెట్టిన వరిధాన్యం కల్లాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..



**ఏలూరు/ఉంగుటూరు, చీఫ్ బ్యూరో ఏప్రిల్,26: పల్లె వెలుగు** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ జరగాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఆరబెట్టిన ధాన్యం కల్లాలను ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజుతో కలిసి కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు. జిల్లాలో రైతులు సంతృప్తి చెందేలా ధాన్యం సేకరణ జరిగేలా చూడాలన్నారు. గోనె సంచులు, రవాణా ఇబ్బందులు లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 1,39,796 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 11,247 మంది రైతుల నుండి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు రూ. 207 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. వాతావరణ పరిస్థితులుదృష్టిలోఉంచుకొని రైతులకు అందించేందుకు రైతు సేవాకేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ప్రస్తుతం ఉన్నవాటికి అధనంగా మరిన్ని టార్పాలిన్లు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట యంపిపి ఘంటా శ్రీలక్ష్మి, నారాయణపురం, ఉంగుటురూ సర్పంచ్ లు దిడ్ల అలకనంద, బండారు సింధూ, తహశీల్దారు పి. రఘుకుమార్, యంపిడివో ఆర్. మనోజ్ కుమార్, వ్యవసాయశాఖ ఎడి ఉషారాజకుమారి, వ్యవసాయ శాఖ అధికారులు ఎన్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎస్వీ. ఉషారాణి, ఎస్. గీత, మరియు మాలతీరాణి, సూరపు అయ్యప్ప తదితర పలువురు ప్రజా ప్రతినిధులు, తదితర వ్యవసాయశాఖ సిబ్బంది ఉన్నారు.

## మానవతా హృదయం అంత్యక్రియల కోసం ఆర్థిక సాయం అందించిన బిసి రాజారెడ్డి

**బనగానపల్లె ఏప్రిల్ 26 పల్లె వెలుగు** బనగానపల్లె పట్టణం బీసీ కాలనీకి చెందిన పూల చిన్న సుబ్బరాయుడు(68) అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. సుబ్బరాయుడు కుటుంబ సభ్యులు కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తుండేవారు. అనారోగ్యంతో సుబ్బరాయుడు అకస్మాత్తుగా మృతి చెందడంతో అంత్యక్రియలు చేసేందుకు సైతం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని కైప నాగేంద్ర బిసి రాజారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. మానవతా హృదయంతో స్పందించిన బిసి రాజారెడ్డి సుబ్బరాయుడు అంత్యక్రియల కోసం కుమారుడు రవికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు.

# సకాలంలో రాయితీలను అందించి పరిశ్రమలను ఆదుకోండి

### నంద్యాల జిల్లా పరిశ్రమ శాఖ అధికారికి వినతి
### ఆర్పియస్ రాష్ట యువజన అధ్యక్షుడు జీవీ ఉజ్వల్

**బనగానపల్లె ఏప్రిల్ 26 పల్లె వెలుగు** పరిశ్రమలకు ప్రభుత్వం నుండి అందవలసిన రాయితిలను సకాలంలో అందించి అవి మూత పడకుండా ప్రభుత్వం ఆదుకోవాలని రిజర్వేషన్ పరిరక్షణ సమితి రాష్ట్ర యువజన అధ్యక్షులు జీవి ఉజ్వల్ కోరారు. ఈ మేరకు శనివారం పరిశ్రమల శాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం 2021 నుంచి ఇప్పటివరకు అంటే దాదాపు 5 సంవత్సరాల నుండి గత ప్రభుత్వం కావచ్చు ఈ ప్రభుత్వము కావచ్చు ప్రభుత్వం నుంచి అందాల్సిన రాయితీలను ప్రజా ప్రతినిధులు గాలికి వదిలేశారు సకాలంలో రాయితీలు అందకనే పరిశ్రమల నిర్వాహకులు ఉపయోగాలు ఉంటాయి ఏ జిల్లాలో లేని విధంగా నంద్యాల జిల్లాలో అధికంగా పరిశ్రమలు ఉన్నాయి వీటిలో ఇప్పటివరకు 60 శాతం పరిశ్రమలు ఆర్థిక ఇబ్బందుల వల్ల మూతపడ్డాయి వీరిలో ఎక్కువ శాతం ఎస్సీ ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారే వీరికి ఉన్నదంతా పెట్టుబదులు పెట్టి సకాలంలో వీటికి రాయితీలు అందించకపోవడం వల్లే అధిక బారమై అప్పులపాలై పరిశ్రమము మూతపడటానికి కారణాలు అవుతున్నాయి వీరికి సకాలం లో రాయితీలు అంది ఉంటే మా వర్గాలకు ఆర్థిక ఇబ్బందులు ఉండేది కాదు పరిశ్రమలు మూతపడేవి కాదు ,ఇప్పుడున్న అధికార రేట్లల్లో కరెంట్ బిల్లు కావచ్చు జీఎస్టీ బిల్లు కావచ్చు రాయల్టీల్ బిల్ కావచ్చు ట్రాన్స్పోర్ట్ బిల్లులు కావచ్చు ఏది ఏమైనా పరిశ్రమల నిర్వాహకుడు పై ఆర్థిక భారం పడుతుంది అటు కేంద్ర ప్రభుత్వం కావచ్చు గత ప్రభుత్వం కావచ్చు ఇప్పుడున్న ప్రభుత్వాలు కావచ్చు వీరు కేవలం పరిశ్రమలో ప్రోత్సహిస్తామని వట్టి మాటలు చెబుతున్నారు గాని సకాలంలో సహా సహరించడం లేదు కావున ఇప్పటికైనా మేల్కొని పరిశ్రమలను ఆదుకోండి ఈ పరిశ్రమల వల్ల కేవలం పరిశ్రమల నిర్వాహకుడే కాదు ఒక్కో పరిశ్రమ నుండి పదుల సంఖ్య నుండి వందల వేల సంఖ్య వరకు కుటుంబాలు ఆధారపడ్డాయి కావున పరిశ్రమ నిర్వాహకులకు ప్రోహ ప్రోత్సాహం కల్పించాలని కోరడమైనది అలాగే ప్రతి జిల్లాలో ప్రతి జిల్లాలోని మండల హెడ్ క్వార్టర్స్ సచివాలయంలోనూ



ప్రభుత్వం నుండి వచ్చే రాయితీలను వారికి అందే ఫలాలను పాంప్లెట్ ల ద్వారా గాని పోస్టల్ ద్వారా గాని అవగాహన కల్పించాలని కోరుతున్నాము చాలామంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సోదరి సోదరీమణులకు ప్రభుత్వాల నుంచి వచ్చే సౌకర్యాల గురించి తెలియదు కావున మీరు చొరవ తీసుకొని ప్రతి సచివాలయంలోనూ ప్రతి మండల హెడ్ క్వార్టర్స్ లోను దీనికి సంబంధించిన పత్రాలను అందించేలా విజ్ఞప్తి చేస్తున్నాము అని అందులో పేర్కొన్నట్లు తెలిపారు.

## ఘనంగా వరాహ జయంతి మహోత్సవం

**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్ 26 పల్లె వెలుగు,** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ అహోబిల లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం ఎగువ అహోబిలం లో కొలువైన శ్రీ వరాహ సన్నిధిలో శనివారం వరాహ జయంతి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. వరాహ జయంతి మహోత్సవం లో భాగంగా మహా సుదర్శన హోమం, నవ కలశ తిరుమంజనం అహోబిలం ప్రధాన అర్చకులు కిడాంబీ వేణుగోపాలన్, కళ్యాణరంగన్, కృష?మాచారి, సతీష్ స్వామి లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయదారులుగా శ్రీ రంగారావు గోష్టి సభ్యులు ఆళ్లగడ్డ ఎలెక్ట్రీకల్ ఏడి రవికాంత్ చౌదరి, ఉప్పల ప్రసాద్, మెడికల్ చంద్ర, కూరపాటి చంద్ర, ఆళ్లగడ్డ ఏ ఈ వెంకట కృష?య్య వ్యవహారించారు. అనంతరం వచ్చిన భక్తులకు రంగారావు గోస్ట్ ఆధ్వర్యంలో ప్రధానార్చకులచే 400 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు



# ఉగ్రదాడి దుశ్చర్య కు నిరసనగా హిందూ ముస్లింల ఐక్యత ర్యాలీ

### ర్యాలీలో పాల్గొన్న ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జేఆర్ సతీమణి బిసి ఇందిరారెడ్డి
### సంఘీభావం ప్రకటించి కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొన్న పట్టణ సీఐ ,ఎస్సైలు.



**బనగానపల్లె ఏప్రిల్ 26 పల్లె వెలుగు** పాక్ ఉగ్రవాద చర్యను తీవ్రంగా ఖండిస్తూ అందుకు నిరసనగాశనివారం బనగానపల్లె పట్టణంలో హిందూ- ముస్లిం సోదరులు కలిసికట్టుగా క్యాండిల్ ర్యాలీలో పాల్గొని తమ నిరసనను తెలిపారు.స్థానిక విశ్వ హిందూ పరిషత్, సమరసత సేవ ఫౌండేషన్, రాష్ట్రీయ స్వయంసేవక్ , గణేష్ ఉత్సవ కమిటీ , వివిధ కుల సంఘాలు, వర్తక సంఘాలు , మరియు వివిధ ముస్లిం పరిరక్షణ కమిటీ సంస్థలు కలసికట్టుగా నిరసన ర్యాలీలో పాల్గొని తమ గళమెత్తి పాకిస్తాన్ దుశ్చర్యను ఖండిస్తూ నినాదాలు చేశారు.ఈ ర్యాలీలో ఆర్ అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బిసి ఇందిరమ్మతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు. పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు మంజునాథ్ రెడ్డి, దుగ్గిరెడ్డి, సుబ్బయ్యలు కొవ్వొత్తులు వెలిగించి ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావం ప్రకటించారు. కాశ్మీర్ లో పాకిస్తాన్ తీవ్రవాదులు అతి దారుణంగా 26 మంది హిందూ యాత్రికులను చంపిన సంఘటనకు నిరసనగా వారి ఆత్మకు శాంతి కలిగేలాగా కొవ్వొత్తుల నిరసన ర్యాలీ సాగింది. ఈ ర్యాలీ బనగానపల్లి పట్టణంలోని హిందూ సమాజం ఆధ్వర్యంలో సాయంకాలం 5 గంటలకు శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం వద్ద ప్రారంభమైన నిరసన ర్యాలీ పొట్టి శ్రీరాములు సర్కిల్, మెయిన్ బజార్, పాత పోలీస్ స్టేషన్ మీదుగా పెట్రోల్ పంపు చేరుకుని అక్కడ జరిగిన సమావేశంలో పాల్గొన్నారు.



## దొంగతనంగా వరి పంట కోత...

**పల్లె వెలుగు వెలుగోడు:** గ్రామంలో పొలం కౌలుకు వేసుకున్న రైతు కు తెలియకుండా తన వరి పంటను వరి కోత మిషన్ సహాయంతో వరి పంటను దొంగతనంగా కోత కోశాడు రైతు అలియాస్ బషీర్ అహ్మద్ అని ఆరోపిస్తున్న బాధిత రైతు మదర్ వలి.



# పారదర్శకంగా బదిలీల ప్రక్రియ చేపట్టిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ .

### క్రమశిక్షణ ఎంతో ముఖ్యం ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలి.
### 154 మందికి కౌన్సిలింగ్ ప్రక్రియ.
### 12 మంది ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు
### 118 మంది కానిస్టేబుళ్ళకు బదిలీలు చేసిన జిల్లా ఎస్పీ



**కర్నూలు పల్లె వెలుగు.** బదిలీల ప్రక్రియలో భాగంగా 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న పోలీసుసిబ్బందికి పారదర్శకంగా బదీలీలు చేపట్టామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కె.యస్ వ్యాస్ ఆడిటోరియంలో బదిలీల ప్రక్రియ కార్యక్రమం నిర్వహించారు. క్రమశిక్షణ ఎంతో ముఖ్యం, ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పోలీసుస్టేషన్ల ఖాళీలను చూపించి ఖాళీలకు అనుగుణంగా వారు కోరుకున్న స్థానాలకు సిబ్బందిని బదీలీలు చేశారు.పారదర్శకత, నిబంధనలే ప్రామాణికాలుగా తీసుకుని సీనియార్టీ ఆధారంగా సిబ్బంది కోరుకున్న చోటుకే ఈరోజు స్థాన చలనం చేశారు.మొత్తం 154 మందిలో 12 మంది ఏఎస్సైలకు, 24 మంది హెడ్ కానిస్టేబుళ్లకు 118 మంది కాని స్టేబుళ్లకు కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీసు స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తీ చేసుకున్న సిబ్బంది జాబితాను సిద్ధం చేసి కౌన్సెలింగ్ కు పిలిచారు. ముందుగా... ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితాను ప్రొజెక్టర్ పై ప్రదర్శింపజేశారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూయించారు. ఖాళీలకు అనుగుణంగా పోలీసుస్టేషన్లను ఎంపిక చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. పట్టణాలలో పని చేస్తున్న వారిని రూరల్ పోలీసు స్టేషన్లకు... రూరల్ ఏరియాలలో పని చేస్తున్న వారిని పట్టణ ప్రాంతాల పోలీసు స్టేషన్లకు బదిలీ చేశారు.స్పౌస్ ( భార్య, భర్తలు ఉద్యోగస్తులు ) , అనారోగ్యం తో ఉన్న పోలీసుసిబ్బందికి మినహాయింపు ఇచ్చి కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా , డిపిఓ ఎఓ విజయ కుమార్ నాయుడు, స్పెషల్ బ్రాంచ్ సిఐ తేజమూర్తి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సైలు ఖాజావలి, వేణుగోపాల్ రాజు, డిపిఓ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## ఘనంగా ఎస్ఎస్ డాన్స్ స్టూడియో ప్రారంభం

**అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 26:** మండల కేంద్రంలోని స్థానిక నీలాద్రి కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ నందు నేడు 26-04-2025 శనివారం ఎస్ ఎస్ డాన్స్ స్టూడియో సమ్మర్ క్లాసులు నిర్వాహకుడు సునామి శివా ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెదేపా మండల కన్వీనర్ గణేష్, మాజీ జెడ్పిటిసి కె నరసింహమూర్తి, తేదేపా నాయకుడు వ్యాపారవేత్త మారుతి ప్రసాద్, మాజీ ఎంపీపీ కృష?మూర్తి, కేఎన్ఎం శివకుమార్ యాదవ్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయకుమార్, చెన్నప్ప, నాయకులు చిట్నడుకు మాలింగప్ప తదితరులు హాజరైనారు. హాజరైన అతిథులకు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న ముఖ్యంగా విద్యార్థులకు వేసవి సెలవులు ఉన్నందున వారికి నృత్య కళాకార నైపుణ్యం కొరకు డాన్స్ క్లాసులు నిర్వహించడం ఎంతో ఉపయోగకరమైన విషయమని ఈ అవకాశాన్ని మండల ప్రజలు మరియు విద్యార్థి విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం నిర్వాహకుడు సునామీ శివ మాట్లాడుతూ ప్రతిరోజు సాయంత్రం 4-30 నిమిషాల నుండి 6:30 నిమిషాల వరకు క్లాసులు నిర్వహిస్తామని అలానే ఆదివారం ఉదయం 10-00 గంటల నుండి మధ్యాహ్నం 1-00 గంటల వరకు క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని మండల ప్రజలు మరియు సరిహద్దు కరా?టక గ్రామాల వారు సద్వినియోగం చేసుకోగలరని ఆయన కోరారు. డాన్స్ కోర్సులు ఫోక్ బ్రేక్ వేస్టన్ జిమ్నాస్టిక్స్ సెమీ క్లాసికల్ జానపదం సినీ తదితర డాన్సులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలానే మా ఆహ్వానాన్ని మన్నించి ఎస్ ఎస్ డాన్స్ క్లాస్ ల ప్రారంభ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన తెలిపారు.






# జర్నలిస్టుల భద్రత చట్టం అమలుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలి.




## ఏప్రిల్ 26 27 తేదీలలోజాతీయ సమావేశంలో టీ.ఎస్.జే.యూ నేతలు.

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా: ఏప్రిల్ 26( పల్లె వెలుగు** దేశ వ్యాప్తంగా జర్నలిస్టులకు భద్ర చట్టం అమలు చేసేందుకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని నేషనల్ జర్నలిస్ట్ యూనియన్ (ఇండియా) (ఎన్ యు జె ఐ)కార్యవర్గ సమావేశంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ప్రతినిధులు సూచించారు.రాజస్థాన్ రాష్ట్రంలోని బికనేర్ పట్టణంలో ఈనెల 26,27 తేదీలలో ఎన్ యు జె (ఐ)జాతీయ కార్యవర్గ సమావేశాలు జరిగాయి.ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సురేష్ శర్మ అధ్యక్షత వహించారు.ప్రధాన కార్యదర్శి త్రియగ్ నారాయణ,జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ పాల్గొనగా టిఎస్ జేయు తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పావుశెట్టి శ్రీనివాస్,జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్ లు మాట్లాడుతూ తెలంగాణలో జర్నలిస్టులో గత దశాబ్ద కాలంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం టిఎస్ జెయు ఆధ్వర్యంలో పలు పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విధి నిర్వహణలో భాగంగా అనేకమంది జర్నలిస్టులు దాడులకు గురవుతున్నారని వివరించారు.దీంతో జర్నలిస్టులకు భద్రత కరువవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ద ృష్టిలో ఉంచుకొని జర్నలిస్టుల భద్రతా చట్టాన్ని పక్కాగా రూపొందించి అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమాల కోసం ప్రత్యేక పథకాలను రూపొందించాలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు నారగాని పురుషోత్తం ,ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో టిఎస్ జేయూ సభ్యులకు రూ.5 లక్షల ఇన్సూరెన్స్



ను యూనియన్ నిధుల ద్వారా అందజేస్తున్నట్లు తెలుపడంతో సభ్యులు అభినందించారు.కేంద్ర ప్రభుత్వం రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి నిభందనలు లేకుండా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు.జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక పథకానికి రూపకల్పన చేయాలని కోరారు.ఇందుకోసం ఎన్.యూ. జె(ఐ) ఆధ్వర్యంలో పోరాటానికి రూపకల్పన చేయాలని సూచించారు.అనంతరం జాతీయ అధ్యక్ష, కార్యదర్శులకు మెమోరాండం అందజేశారు.ఈ సమావేశంలో దేశంలోని 29 రాష్ట్రాల ఎన్ యు జె (ఐ) ప్రతినిధులు,ఆయా రాష్ట్రాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతును రాజుగా చేసే విధంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 26: ( పల్లె వెలుగు** రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజుగా చేసే విధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోతు రవిచందర్ అన్నారు. ములుగు జిల్లా పరిధిలోని ఇంచర్ల గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఇంచర్ల పిఎసిఎస్ సింగిల్ విండో చైర్మన్ చిక్కుల రాములు తో జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ కలసి బరిగలానపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందరరేగా బానోతు రవిచందర్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. వరి దాన్యం విక్రయించే రైతులందరికి కనీస మద్దతు ధరతో వరి దాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ సింగిల్ విండో చైర్మన్ వేముల సమ్మిరెడ్డి బరిగల మొగిలి కాయిత కుమారస్వామి బరిగల రఘుపతి సాదు రవి లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు రైతులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# భూభారతి చట్టం ద్వారా రైతుకు భూసమస్యల పరిష్కారం.




## ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 26( పల్లె వెలుగు**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం-2025 ద్వారా రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అన్నారు. శనివారం ఐటిడిఏ, ఏటూరు నాగారం కార్యాలయం లో భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. హాజరయ్యారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భూభారతి నూతన చట్టంలో పొందుపరిచిన అంశాలు, హక్కుల ద్వారా రైతుల సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని, తద్వారా ఎంతోమంది రైతుల సమస్యలు పరిష్కరించబడతాయని తెలిపారు. చట్టంలో కీలకమైనది అప్పీలు వ్యవస్థ అని, ఎవరైనా రైతుకు అన్యాయం జరిగినట్లయితే ఆపిల్ వ్యవస్థ ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. తహసిల్దార్, ఆర్డీఓ, జిల్లా కలెక్టర్, సి సి ఎల్ ఎ స్థాయిలలో అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామాలలో చాలావరకు భూమి హద్దుల గొడవలు ఉంటాయని, కానీ భూభారతిలో రీ సర్వే, కొనుగోలు, పాలు పంపకాలు, దస్తావేజులు, విరాసట్ పట్టా మార్పిడికి తప్పనిసరిగా కమతం జతపరచడం వల్ల భవిష్యత్తులో భూ గొడవలు ఉండవని తెలిపారు. భూభారతి చట్టంలో బాధితులకు న్యాయ సలహా వ్యవస్థ ఉందని, గతంలో గ్రామాలలో గ్రామ పరిపాలన, వి ఆర్ ఓ / వి.ఆర్.ఏ వ్యవస్థ ఉండేవని, వారిని ఇతర శాఖలలో సర్దుబాటు చేయడం వల్ల గ్రామాలలో భూ సమస్యలు పెరిగాయని, త్వరలో గ్రామ



పాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ల నియామకంతో భూ సమస్యలను తగ్గించవచ్చని తెలిపారు. విరాసత్ మార్పిడికి వారసులకు అందరికీ నోటీసులు జారీ చేసే ప్రక్రియ ఉందని, భవిష్యత్తులో ఎలాంటి గొడవలు ఉండవని తెలిపారు. ప్రతి రైతు భూభారతి చట్టంలోని అంశాల పట్ల అవగాహన చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగదీశ్వర్, మండల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గామ్ మృతులకు కొవ్వొత్తులతో నివాళులర్పించిన పాత్రికేయులు.



**కేసముద్రం, ఏప్రిల్ 26 పల్లె వెలుగు** జమ్ము కాశ్మీర్ లోని పహాల్గామ్ లో ఇటీవల పర్యాటకులపై ఉగ్రవాదులు పాశవికంగా దాడులు జరిపి అమాయకమైన ప్రజల ప్రాణాలు బలితీసుకోవడం దారుణమని, ఉగ్రవాదాన్ని ఏ రూపంలో ఉన్న తుదముట్టించాలని కోరుకుంటూ, అసువులు బాసిన వారికి శనివారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం ఎదురుగా పాత్రికేయులతో కలిసి కేసముద్రం ఎస్ఐ మురళి ధర్ రాజ్ కొవ్వొత్తులతో నివాళు లర్పించారు. ఉగ్రవాదం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఎసల్ల సత్యనారాయణ, రవిచంద్ర, వేల్పుల రేవంత్, గాజుల రవి, శీలం దామోదర్, శ్రీరాములు, శ్రీనివాస్, వంశీ, గందసిరి యాకన్న, మిట్టగడుపుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# చిలకటోనీ పల్లి అంగన్వాడి సెంటర్లో ఘనంగా వార్షికోత్సవ వారోత్సవాలు



## అంగన్వాడి పూర్తి చేసిన విద్యార్థులకు పట్టాలు అందజేసిన జిల్లా అధికారిని సిడిపిఓ హాజీరా బేగం

**పల్లె వెలుగు వనపర్తి జిల్లా బ్యూరో బాజ శేఖర్** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చిలకటోనీ పల్లి గ్రామంలోని అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి మంజుల ఆధ్వర్యంలో "ఘనంగా వార్షికోత్సవ వారోత్సవాలు", "ఈసీసీఈ వారోత్సవాలు" నిర్వహించడం జరిగింది. అంగన్వాడి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులను పట్టాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా జిల్లా సిడిపిఓ హాజీరా బేగం, పెద్దమందడి సూపర్వైజర్ సుధా లు పాల్గొని అంగన్వాడి పూర్తి చేసుకున్న విద్యార్థులను సన్మానించి పట్టాలు అందజేయడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా సిడిపిఓ అధికారిని హాజీరా బేగం మాట్లాడుతూ... అంగన్వాడి సెంటర్లలో విద్యార్థులకు (చిన్నారులకు) ఏదైనా ఒక వస్తువును పోలుస్తూ అవగాహన కల్పిస్తూ విద్యను బోధించడం జరుగుతుందని వారు తెలిపారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికమైన ఆహారం అందజేస్తూ ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య పరిస్థితిలను గమనించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందరరేగా పెద్దమందడి మండల సూపర్వైజర్ సుధా మాట్లాడుతూ... బాలింతలకు, చిన్నపిల్లలకు అంగన్వాడి సెంటర్లలో ప్రభుత్వ నుండి అందించే గుడ్లు, బాలామ ృతం లాంటివి ఆన్లైన్లో ఎంట్రీ చేశాకే అందజేయడం జరుగుతుందని వారన్నారు. విద్యార్థులకు అవగాహన వచ్చే విధంగా గోట్టు పదాలను పలికించకుండా చిన్న చిన్న పదాలను పలికించడం జరుగుతుందని వారు చెప్పారు. అంగన్వాడి సిబ్బంది విద్యార్థులను ఎప్పటికప్పుడు వారి కదలికలను గమనిస్తూ ఉంటారని వారు తెలిపారు. ఈ సందరరేగా అంగన్వాడి సెంటర్ ఉపాధ్యాయురాలు జి మంజుల మాట్లాడుతూ... చిలకటోనీ పల్లి అంగన్వాడి సెంటర్ లో వారోత్సవ వార్షికోత్సవాలు, ఈసిసిఈ వారోత్సవాలు, నిర్వహించుకోవడం జరిగిందని వారు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇలా కొనసాగిస్తుంటామని వారు తెలిపారు. ఈ




సంవత్సరం అంగన్వాడి విద్యను పూర్తి చేసుకున్న విద్యార్థులు 1)బాజ క ృష? కుమార్, 2) ఎస్ దీపక్, 3) ఎం నక్షత్ర 4) ఎం గౌతమ్ కుమార్, 5) ఎం వరుణ్ తేజ్ లను సన్మానించి, పట్టాలు అందజేయడం జరిగిందని వారు తెలిపారు. అంగన్వాడీ సెంటర్ లో విధులు నిర్వహించే ఆయా ఎం అంజమ్మ విధుల పట్ల ప్రాముఖ్యత పోషించినందుకు గాను అభినందించిన సిడిపిఓ హాజీరా బేగం సన్మానించి అవార్డు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ హాజీరా బేగం, సూపర్వైజర్ సుదా, అంగన్వాడి ఉపాధ్యాయురాలు జి మంజుల, ఆయా ఎం అంజమ్మ, ఏఎన్ఎం తారా దేవి, ఆశ వర్కర్స్ వసంత, విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

# మేడే ను జయప్రదం చేయండి

## సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి.




**కేసముద్రం, ఏప్రిల్ 26( పల్లె వెలుగు:** ప్రపంచ కార్మిక దినోత్సవమైన మే డే ను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి సారథి పిలుపునిచ్చారు. శనివారం కేసముద్రం మండలంలోని పెద్ద మోరి తండ లోని కొత్తూరు లో సిపిఐ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా బి విజయ సారధి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ బహుళ జాతి సంస్థలకు వత్తాసు పలుకుతుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ ఊడిగం చేస్తుందన్నారు. అనేక సంవత్సరం నుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు, యాజమాన్యాలకు తొత్తుగా మారిందన్నారు. రైతు వ్యతిరేక చట్టాన్ని తీసుకొచ్చి రైతులను తన భూముల్లోనే కూలిగా మార్చే విధానాలను తెచ్చిందన్నారు. మేడే స్ఫూర్తితోనే కేంద్ర ప్రభుత్వం అనుసరించే విధానాలపై ఐక్యంగా ఉద్యమ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండల సహాయ కార్యదర్శి మంద భాస్కర్, ఎస్కే ఇమామ్, ఉపేందర్, సామ సారయ్య, సుధాకర్, గురువయ్య, నరేందర్, నల్లమాస వీరస్వామి, రవి తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్

**వెల్దండ,ఏప్రిల్, 27 పల్లె వెలుగు** ఎక్కయిపల్లి గ్రామంలో ఈర్ల పల్లి రోషమ్మ భర్త బాలయ్య అనారోగ్యంతో మ ృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న బీ ఆర్ఎస్ పార్టీ యువ నాయకులు జెనిగల మహేష్ యాదవ్ మ ృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగతంగా కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా రమావత్ అంజి వాళ్ళ అమ్మ అనారోగ్యంతో మ ృతి చెందారు కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అనంతరం గ్రామంలో ఎండి ఉస్మాన్ భార్య అనారోగ్యంతో మ ృతి చెందింది ఆ కుటుంబాన్ని కూడా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా మూడు కుటుంబాలకు 5000 చొప్పున మూడు కుటుం బాలకు 15000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు ఈ సందరరేగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో ఏ ఆపద వచ్చినా మీ ముందు ఉంటా అధైర్య పడొద్దు ధైర్యంగా ఉండాలని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎండి మోయుఎన్ ఈర్ల పల్లి సింహాద్రి నవీన్ ఈర్ల పల్లి శ్రీను ఈర్ల పల్లి నరసింహ అశోక్ సురేష్ నేనావత్ మల్లేష్ ఆంజనేయులు లక్ష్మణ్ పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు

## గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి పరుస్తాం కాంగ్రెస్ యువ నాయకుడు గున్నేళ్ళ శ్రీనివాస్



మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి సహకారంతో నూతన విద్యుత్ స్తంభా లను శనివారం ఏర్పా టు చేశారు.ఈ సంద రరేగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు గున్నేళ్ళ శ్రీనివాస్ మాట్లా డారు..ఎమ్మెల్యే సహ కారంతో గ్రామాన్ని అన్ని విధాల అభివ ృద్ధి పరుస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు గంగధారి రమేష్ గంగదారీ శ్రీనివాస్ గంగధారి రాజు సాయిలు వెంకటమ్మ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు



వెల్దండ మండల కేంద్రంలో వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోతిలాల్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సీనియర్ నాయకులు పర్వత్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ బస్నమోని శ్రీను, సేవలదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ముదిగొండ రమేష్ మరియు నాగేష్, భరత్ గౌడ్, చిమ్ముల తిరుపతిరెడ్డి, మల్లేష్, రమేష్, మాసుల మల్లేష్, గుద్దటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రి గుట్టలో భారీ ఎన్ కౌంటర్..



## 38 మంది మృతి చెందినట్లు సమాచారం

**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 26( పల్లె వెలుగు )** తెలంగాణ, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల బోర్డర్ లో ఉన్న కర్రెగుట్ట లో ఎన్కౌంటర్ జరిగింది. ఈ కాల్పుల్లో 38 మంది మావోయిస్టులు చనిపోయారని తెలుస్తోంది. ఎదురుగా జరిగిన కాల్పుల్లో ఒక జవాన్కు గాయాలు అయినట్టు సమాచారం.. ప్రస్తుతం కర్రెగుట్టల్లో ఇంకా కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. 'ఆపరేషన్ కగార్' అనే పేరుతో తెలంగాణ, ఛత్తీస్గఢ్ బోర్డర్ ప్రాంతం అగ్నిగుండంలా మారింది. భద్రతా బలగాలు చుట్టుముట్టి వెతుకుతున్నాయి. వాళ్లు బాంబులు కూడా వేస్తున్నారు. దీనివల్ల చాలా మంది మావోయిస్టులు చనిపోయారని తెలుస్తోంది. దీంతో ఛత్తీస్ గఢ్ లోని దండకారణ్యం లో ఏం జరుగుతుందో అని జనం భయాందోళన చెందుతున్నారు.

**10 వేల భద్రతా బలగాలు మోహరింపు** మావోయిస్టు పార్టీని పూర్తిగా తుడిచిపెట్టాలనే లక్ష్యంతో 'ఆపరేషన్ కగార్' జరుగుతోంది. దీని వల్ల తెలంగాణ, ఛత్తీస్గఢ్ బోర్డర్ మొత్తం యుద్ధభూమిలా తయారైంది. మావోయిస్టుల ముఖ్య నాయకులే టార్గెట్గా కర్రెగుట్టల్లో నాలుగు రోజులుగా పెద్ద ఉత్తున వెతుకులాట జరుగుతోంది. చాలా మంది మావోయిస్టులు చనిపోయే అవకాశం ఉందని పోలీసులు అంటున్నారు. కర్రెగుట్టలు మావోయిస్టులకు ఒక బలమైన కోటలాంటిది. 145 ఎకరాల్లో ఉన్న ఈ గుట్టల చుట్టూ దాదాపు పదివేల మంది భద్రతా బలగాలు ఉన్నారు.

**కీలక నేతల కోసం వెతుకులాట** కర్రెగుట్టల్లో మావోయిస్టుల అగ్రనాయకుడు, కమాండర్ హిడ్మా తో పాటు వేల మంది మావోయిస్టులు ఉన్నారని భద్రతా బలగాలు గుర్తించాయి. వాళ్ల కోసమే కర్రెగుట్టల్లో ఆపరేషన్ కగార్ జరుగుతోంది. ములుగు జిల్లా బోర్డర్ నుంచి ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్ జిల్లా వరకు, అలాగే మహారాష్ట్రలోని గడ్చిరోలి ప్రాంతంలోని నదుల నుంచి మావోయిస్టులు తప్పించుకోకుండా మూడు వైపుల నుంచి భద్రతా బలగాలు చుట్టుముట్టాయి. దాదాపు కొన్ని రోజులుగా కర్రెగుట్టల్లో మావోయిస్టుల కోసం వేట కొనసాగుతోంది. కొత్త రకం ఆయుధాలతో, సాటిలైట్లు, డ్రోన్లు వాడుతూ మావోయిస్టుల మీద పై నుంచి బాంబులు వేస్తున్నారని తెలుస్తోంది. ఈ భయంకరమైన కాల్పుల్లో ఇప్పటివరకు 38 మంది మావోలుస్టులు చనిపోయారని సమాచారం.

**వ్యతిరేకిస్తున్న పౌరసంఘాలు** కర్రెగుట్టల్లో జరుగుతున్న



ఈ భీకరమైన కాల్పులను చాలా మంది ప్రజాస్వామ్యవాదులు, పౌరహక్కుల సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. కర్రెగుట్టల నుంచి భద్రతా బలగాలు వెనక్కి తగ్గాలని ఆ సంఘాల నేతలు అంటున్నారు. కానీ ఆపరేషన్ కగార్ మాత్రం ఆగడం లేదు. దేశం మధ్యలో ప్రభుత్వమే ప్రజల మీద యుద్ధం చేస్తోందని పౌరహక్కుల సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా శాంతి చర్చలు జరపాలని 'భారత్ బచావో' పేరుతో ఒక ఉత్తరం కూడా విడుదల చేశారు. అలాగే మావోయిస్టుల కేంద్ర కమిటీ కూడా చాలాసార్లు ఉత్తరాలు రాసి విజ్ఞప్తి చేసింది. చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ నుంచి కింది స్థాయి వాళ్ల వరకు చెప్పినా కేంద్ర ప్రభుత్వం గానీ, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం గానీ పట్టించుకోలేదు. ఈ సమయంలో తెలంగాణ ప్రభుత్వం కలుగజేసుకొని కేంద్ర ప్రభుత్వంతో శాంతి చర్చలు జరిపేలా చూడాలని తెలంగాణ పౌరహక్కుల సంఘాలు కోరుతున్నాయి.

# దేశ అభివృద్ధి పునాదే కాంగ్రెస్



## ఎం. మోతీలాల్ నాయక్

దేశ వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ, శాస్త్ర,సాంకేతిక రంగాలలో సమగ్రాభివృద్ధికి పునాదులు వేసి విద్యా,వైద్యం, ఉద్యోగ,ఉపాధి అవకాశాలను సృష్టించిందే కాంగ్రెస్ పార్టీయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు. శనివారం అజిలాపూర్,కుందారం తాండలో ఏఐసీసీ పిలుపు మేరకు జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుల,కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం అనేక శాంతి,అహింస మార్గాలతో ఉద్యమాలను చేపట్టి పేద,మధ్యతరగతి వర్గాల ప్రజల బతుకుల్లో వెలుగులు నింపాలనే సంకల్పంతో రిజర్వేషన్లను కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో మహనీయుడు అంబేద్కర్ రూపంలో రచించి ఈ జాతికి అంకితం చేశారని ఆయన పేర్కొన్నారు. దేశ సమగ్రత కోసం సామాజిక న్యాయాన్ని పాటించి ఈ దేశంలో దళిత,గిరిజన, బడుగు,బలహీన వర్గాల ప్రజలకు సమాన హక్కులను, అవకాశాలను కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ఆయన తెలిపారు. నేడు బిజెపి పార్టీ మతం భావజాలంతో దేశాన్ని విధ్వంసం చేసి దేశ ప్రజాస్వామ్య విలువలను రాజ్యాంగ సూర్తిని విస్మరించి సమైక్యంగా జీవించే ప్రజలను కులం,మతం,ప్రాంతం,భాష,సంప్రదాయ,సంస్కృతిలపై దాడులకు ప్రేరేపిస్తూ ఎన్నికలు వచ్చినప్పుడల్లా తీవ్రవాద,ఉగ్రవాద దాడుల మూలల పేరుతో ప్రజలను మభ్య పెట్టి అధికార పీఠాన్ని అధిరోహించడం కోసం దేశ సమైక్యతను దెబ్బతిస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు ఒకే విధానాలను,సిద్ధాంతాలను పాటిస్తూ అధికార దాహర్తి తీర్చుకోవడానికి దేశంలో బిజెపి,రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీలు మత,ప్రాంత భావజాల వ్యాప్తిని రెచ్చగొడుతూ ప్రబ్బం గడుపుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. దేశ,రాష్ట్ర ప్రజల శ్రేయస్సు,అభివృద్ధి,సంక్షేమం పట్ల బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు లేకనే ప్రజలలో మతం,ప్రాంతం ముసుగు కప్పి ప్రజాస్వామ్యాన్ని,రాజ్యాంగ వ్యవస్థలను నిలువుదోపిడీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. స్వాతంత్ర్య కాలం నుండి నేటి వరకు మన దేశ పురోగాభివృద్ధి తోడ్పాటును,ఏర్పాటును కల్పించిందే కాంగ్రెస్ పార్టీయని ఆయన అన్నారు. పల్లెలు,పట్టణాలు సమాంతర అభివృద్ధిని సాధించుకొని ప్రపంచ దేశాలతో పోటీగా నిలబడేలా వనరులను ప్రజలకు కానుక కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజక వర్గంలో ప్రజాభివృద్ధే పరమావధిగా నిరంతరం గ్రామీణ ప్రాంతాలలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి శ్రీకారం చుట్టారని ఆయన తెలిపారు. గత 10 యెండ్లలో పాతరేసిన పల్లెల ప్రగతికి పెద్దపీట వేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో అభివృద్ధిలో అత్యధిక నిధుల వరద పారిస్తూ రాష్ట్రంలో ఉత్తమ అభివృద్ధి ప్రాంతంగా కల్వకుర్తి నియోజకవర్గాన్ని రూపకల్పన చేస్తున్నారని ఆయన్ పేర్కొన్నారు. అనంతరం అజిలాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండావిష్కరణ చేపట్టి రాజ్యాంగ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య,మాజీ ఎంపీటీసీ,లక్ష్మమ్మ మల్లేష్ గౌడ్,సర్పంచ్ లక్ష్మయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్ర శ్రీను,గ్రామ పార్టీ అధ్యక్షులు పల్స మల్లయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగారెడ్డి, చిట్టయ్య,జంగయ్య,నిరంజన్,మల్లేష్,సుదర్శన్,జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ భూభారతి అవగాహన సదస్సు

**పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం.**

**నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ పి.అమరేందర్**

**కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థ**

**30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం.**

**రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం**

ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని జాయింట్ కలెక్టర్ పి. అమరేందర్ అన్నారు.

శనివారం వెల్దండ మండలం లోని రైతు వేదికలో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులో హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జాయింట్ కలెక్టర్ పి.మహేందర్ మాట్లాడుతూగత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పూ చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు నిర?యించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ కొత్త చట్టం వల్ల రైతులకు, ప్రజలకు చేకూరే ప్రయోజనాలు, చట్టంలో పొందుపర్చిన కీలక అంశాల గురించి అవగాహన కల్పించారు. ధరణి రికార్డులను భూభారతిలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా భూముల రికార్డుల విషయంలో తప్పులు ఉంటే, ఈ చట్టం అమలులోకి వచ్చిన ఏడాది కాలం లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు గ్రామాలకు వచ్చి అర్జీలు స్వీకరిస్తారని అన్నారు. ఈ అర్జీలను పరిశీలించి నిబంధనలకు అనుగుణంగా తప్పులను సవరిస్తారని, ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. మొదటి అంచెలో ఆర్డీఓ అప్పీలును పరిశీలించి తగు నిర?యం తీసుకుంటారని, అయినా సంతృప్తి చెందకపోతే కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ ను కూడా అప్పీలు చేసుకునేందుకు భూభారతి చట్టం అవకాశం కల్పిస్తుందని వివరించారు. రైతులు భూ సమస్యలపై కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, నిర్దిష్ట కాల వ్యవధిలో వాటిని పరిష్కరించి, రైతుల భూములపై వారికి హక్కులు ఏర్పరుస్తూ, వారికి పూర్తి భరోసా కల్పించడం జరుగుతుందని అన్నారు. భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టా పాస్ బుక్కులలో సమగ్ర వివరాలతో, హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాప్) పొందుపరుస్తారని తెలిపారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయడానికి ముందు సర్వే మ్యాప్ రూపొందించి పట్టా పాస్ బుక్కుకు జత పరుస్తారని అన్నారు. ఆధార్ తరహాలోనే భూముల వివరాలతో కూడిన భూధార్ నెంబర్ కేటాయిస్తారని తెలిపారు. ఈ చట్టంలో ఇంటి స్థలాలకు, ఆబాది, వ్యవసాయేతర భూములకు కూడా హక్కుల రికార్డు ఉంటుందన్నారు. ఎవరైనా మోసపూరితంగా హక్కుల రికార్డులు తారుమారు చేసి ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే అలాంటి పట్టాలను రద్దు చేసే అధికారం భూభారతి ద్వారా అధికారులకు కల్పించారని వివరించారు. ధరణిలో కొన్ని భూ సమస్యల పరిష్కారానికి అవకాశం ఉండేది కాదని, అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. ప్రస్తుతం తహసీల్దార్, ఆర్డీఓ లకు దరఖాస్తులు చేసుకుని సమస్యలు పరిష్కరించుకునేలా భూభారతి వెసులుబాటు కల్పిస్తుందని అన్నారు.. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులను కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని, ప్రస్తుతం కొత్త ఆర్ ఓ ఆర్ చట్టంలో పెండింగ్ దరఖాస్తులను ఆర్డీఓలు పరిశీలించి క్రమబద్ధీకరిస్తారని తెలిపారు. అర్హులైన రైతులు ఈ చట్టంపై అవగాహనను పెంపొందించుకుని, భూ సమస్యలు ఉంటే గ్రామ సభలలో అధికారులకు అర్జీలు అందించి పరిష్కరించుకోవాలని, ధరణి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల ఎమ్మార్వో కార్తీక్ కుమార్, డిప్యూటీ ఎమ్మార్వో కిరణ్ కుమార్, ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మణ్ దిశా కమిటీ చైర్మన్ మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ యన్నం భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంజీవ యాదవ్ సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, జక్కుల జంగయ్య యాదవ్,మరియు రైతులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు




## 173 సంవత్సరాల బ్రిటిష్ కాలం నాటి చర్చిలో వైభవంగా దొరల తిరునాళ్ళ కార్యక్రమం..



**పల్లె వెలుగు / చాగలమర్రి న్యూస్** నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం సుమారు 173 సంవత్సరాల ముత్యాలపాడు గ్రామంలో అన్ని సంవత్సరాల క్రిందట దారి,తెన్ను,దిక్కు,దశ లేని అటవీ ప్రాంతంలో 1877వ సంవత్సరంలో ఇంగ్లండ్ దేశం నుండి వచ్చిన రివరెండర్.డెమ్ డి .షెపర్డ్ దొర అనే బోధకుడు ముత్యాలపాడు గ్రామానికి వచ్చి1884 సంవత్సరంలో %ఞా+% చర్చిని స్థాపించి,ఆ రోజున ది రైట్.ఫ్రెడ్రిక్ జెల్ గారిచే పునాది రాయి వేయబడి అప్పట్లో దొరలుగా పిలవబడే వారందరూ దీనికి హాజరై పండుగల జరుపుకున్నారు.ఆనాటి దొరలు ఇంటి నిమిత్తమై నిర్మించుకున్న భవనాన్ని %ఞా+% హై స్కూల్ గా మార్చి అనేక విద్యార్థులకు చదువును అందించారు.1954 లో ఏ చర్చి మొదటి పునః ప్రతిష్ట దినముగా చేయబడి,71 సంవత్సరల తరువాత ఈరోజున మళ్లీ 2 వ పునః ప్రతిష' దినముగా నిర్వహించాన్నారు. ఈ సందర్భగా వివిధ ప్రాంతాల నుండి క్రైస్తవులు భారీగా తరలి వస్తారని,ఈ రోజును దొరల తిరునాళ్ళగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఛైర్మన్ పి .ఎ వరప్రసాద్ రావు , పాస్టోరేట్ చైర్మన్ ఆర్.ఎ.ఈ సంజీవ్ రాజు , ముఖ్య అతిథులుగా పాల్గొన్న వారు డాక్టర్ తంటెపూడి జార్జి కార్నలియస్ , దాసరి జాషువ కుమారి , డాక్టర్ పి. ఎ వరప్రసాద రావు , స్టాన్లీ విలియమ్స్ , సోలమన్, జోసెఫ్ , చిరంజీవి , బైళ్ల ప్రభుదాస్ , తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న: తాసిల్దార్, ఎంపీడీవో లు



**అమరాపురం పల్లె వెలుగు న్యూస్ ఏప్రిల్ 26:** మండల కేంద్రంలోని స్థానిక హేమా మండల సమైక్య కార్యాలయం నందు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో భాగంగా సూపర్వైజర్ కమలమ్మ మరియు సిడిపిఓ గంగ రత్నమ్మ ఆధ్వర్యంలో పౌష్టికాహార పక్షోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసిల్దార్ లక్ష్మీనరసింహ మరియు ఎంపీడీవో రామారావు వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించడం కోసం, సమగ్ర శిశు అభివృద్ధి పథకం (ఐసీడీఎస్) ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ పథకం కింద, కిశోర బాలికలకు పౌష్టికాహారం, ఆరోగ్య విద్య, మరియు ఇతర మద్దతు సేవలను అందించడం, అంగన్వాడీ కేంద్రాలలో కిశోర బాలికలకు పౌష్టికాహారంలో అంగన్వాడీ కేంద్రాలలో, కిశోర బాలికలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్య స్థితిని మెరుగుపరచడానికి సహాయ పడుతుందన్నారు. ఆరోగ్య మరియు విద్య పై కిశోర బాలికలకు పోషకాహారం మరియు ఆరోగ్య విద్యను అందించడం ద్వారా, వారు వారి ఆరోగ్యానికి సంబంధించి అవగాహన పెంచుకోవడానికి సహాయపడడం అలానే ఇతర అంగన్వాడీ కేంద్రాలలో, కిశోర బాలికలకు వైద్య సహాయం, మరియు ఇతర మద్దతు సేవలు అందించడం ద్వారా వారి సంక్షేమాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుందని అంగన్వాడీ కేంద్రాల యొక్క 0–6 సంవత్సరాల పిల్లల పోషకాహార మరియు ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంపై శ్రద్ధ వహించాలన్నారు. పిల్లల శారీరక, మానసిక మరియు భావోద్వేగ అభివృద్ధికి పునాది వేయడం. గర్భిణీ స్త్రీలు మరియు పాలిచ్చే తల్లులకు ఆరోగ్య సంరక్షణ కల్పించడం. ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో, కిశోర బాలికలకు అందించే పౌష్టికాహారం మరియు ఇతర సేవలు, వారి ఆరోగ్య మరియు సంక్షేమాన్ని మెరుగుపరచడంలో ముఖ్యపాత్ర పోషించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది ఏపీఎం ముత్యాలప్ప, లక్ష్మీనరసింహ, గుడిబండ ప్రాజెక్ట్ అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ అధ్యక్షురాలు నాగమణి, అమరాపురం మండలం అంగన్వాడి యూనియన్ అధ్యక్షురాలు అనసూయ, అంగన్వాడి కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మూల పెద్దమ్మ దేవర ఏర్పాట్లపై అధికారులతో సమావేశం



**దొర్నిపాడు ఏప్రిల్ 26 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలంలోని డబ్ల్యూ గోవిందిన్నే గ్రామంలో జూన్ 8 ,9 ,10 తేదీల్లో నిర్వహించే మూల పెద్దమ్మ జాతర ఏర్పాట్లపై శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో సావిత్రి అధ్యక్షతన అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు హాజరయ్యారు ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యుత్ సౌకర్యం, త్రాగునీరు ,రోడ్ల మరమ్మత్తులు శానిటేషన్, గ్రామంలో గల కోనేరు మరమ్మత్తులు , బస్సులసౌకర్యం ఆరోగ్య కేంద్రాల ఏర్పాటు శాంతి భద్రతల ఏర్పాటు ప్రమాదాల నివారణకుఅగ్నిమాపక ఏర్పాట్లు మొదలగు వాటి పై సమావేశం నిర్వహించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభద్ర పి ఆర్ గౌస్ ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుప్రియ ఎస్ఐ సత్యనారాయణ ఏఎస్ఐ రంగయ్య పంచాయతీ కార్యదర్శులు కార్యదర్శి సిబ్బంది ఆలయ కమిటీ సభ్యులు శంకరయ్య, చిన్నన్న ,చిన్న పెద్దన్న శీను, మధు ,పాల్గొన్నారు

## డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా పురస్కార కరపత్రాలు విడుదల



**అమరాపురం/అగలి పల్లె వెలుగు ఏప్రిల్ 26:** అగలి మండల కేంద్రంలో వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు ఆధ్వర్యంలో అంబేద్కర్ సేవా పురస్కార కరపత్రాలను విడుదల చేశారు. ఈ క్రమంలో ఆయన మండల కేంద్రంలో దళిత నాయకులు ఎం శ్రీనివాస్, ఎం ఎస్ రఘునాథ్, మఠం లక్ష్మీనారాయణ, రవి కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బసవన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, సామ్రాట్ అశోక్ చక్రవర్తి, మహనీయుల జయంతి ఉత్సవాలు పురస్కరించని 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు విశేషంగా కృషి చేసిన వారికి సమాజ సేవ చేస్తున్న సామాజిక కార్యకర్తలకు అంబేద్కర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని అంబేద్కర్ సేవా పురస్కారం ప్రధానోత్సవం కార్యక్రమాన్ని ఈనెల 29న మడకశిర పట్టణంలో నిర్వహిస్తున్నామని, కావున ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అగలి మండల దళిత నాయకులు ఎంపీటీసీ నాగోజప్ప, కాంతరాజు, కిట్టి, హనుమంతరాయుప్ప పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు.




**అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 26( పల్లె వెలుగు ) రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. శనివారం కన్నాయి గూడెం మండలకేంద్రం లోని రైతు వైదిక లో భూభారతి నూతన చట్టంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం అనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు.

పైలెట్ ప్రాజెక్టు కింద రాష్ట్రంలోని నాలుగు మండలాలలో దీనిని ఈ నెలాఖరు వరకు ప్రయోగాత్మకంగా అమలు చేస్తారని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వం దృష్టికి వచ్చే ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిరీ?త కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని,

ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు

తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగితా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు



ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. సాదాబైనామా దరఖాస్తుల క్రమబద్ధీకరణకు సంబంధించి కూడా త్వరలోనే ప్రభుత్వం సమగ్ర మార్గదర్శకాలను జారీ చేయనుందని తెలిపారు. ఈ సందరరేగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం ఆయా అంశాలపై రైతులు వెలిబుచ్చిన సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. ఈ సదస్సులో తహసిల్దార్ వేణుగోపాల్, ఎంపిడిఓ అనిత, స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా బండలాగుడు పోటీలు





ఒంటిమిట్ట పల్లె వెలుగు ప్రతినిధి ఏప్రిల్ 26 మండలంలోని ఒంటిమిట్ట చెరువు కట్టపై వెలసిన బందారు పల్లి శ్రీ కాల గంగమ్మ వార్షిక ఉత్సవాలలో భాగంగా శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకరణ నిర్వహించారు

అనంతరం మోదుగుల నర్సింహులు వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు పాటూరు సుబ్బారెడ్డి సారథ్యంలో బండలాగుడు పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి మాజీ గిడ్డింగుల శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి ప్రారంభించారు బండ సహకరించిన దాత కూండ్ల గంగిరెడ్డి. ఈ కార్యక్రమంలో ఏడు జతలు పాల్గొన్నాయి మార్తాల వెంకటసుబ్బారెడ్డి రంగసాయిపల్లి పొద్దుటూరు వారి జత 1768.6 అంగుళాలు లాగి ప్రథమ బహుమతి 50వేల రూపాయలు కైవసం చేసుకొన్నాయి సహకరించిన దాత కూండ్ల గంగిరెడ్డి, బెస్త శ్రీరాములు గ్రామం పెద్దపప్పూరు మండలం అనంతపురం జిల్లా జత 1592.9 అంగుళాలు లాగి రెండవ బహుమతి 40 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి సహకరించిన దాత కూండ్ల సుబ్బారెడ్డి, లింగారెడ్డి శ్రీకాంత్ రెడ్డి రాజు గారి పేట చాపాడు మండలం జత 1552 అడుగుల దూరాన్ని లాగి మూడవ బహుమతి 30 వేల రూపాయలు కైవసం చేసుకున్నాయి, పసుపులేటి రమణయ్య గాజులపేట వేంపల్లి మండలం 1192.10 అంగుళాలు లాగి నాలుగవ బహుమతి 20వేల రూపాయలు చేసుకున్నాయి, మూల సూరారెడ్డి పోతిరెడ్డిపల్లి మైదుకూరు మండలం జత 1190 అడుగుల దూరాన్ని లాగి ఐదవ బహుమతి పదివేల రూపాయలు చేసుకున్నాయి మిగిలిన రెండు జతలకు ఐదు వేల రూపాయల చొప్పున ( కూండ్ల గంగిరెడ్డి, తేలూరు శేషారెడ్డి ) బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాటూరు సుబ్బారెడ్డి, కూండ్లగంగిరెడ్డి, శేషారెడ్డి, ఓబుల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, పాటూరు గంగిరెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# పర్యాటకులపై ఉగ్రదాడి పిరికిపందల చర్య

**క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలి.**

**జనసేన మండల ఇన్చార్జ్ లక్కీ రామ్,**

కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 26 జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన ఉగ్రవాద దాడిని పిరికిపంద చర్య అని, అత్యంత హేయమైన, క్రూరమైన దాడికి పాల్పడిన ముష్కరులను కఠినంగా శిక్షించాలని జనసేన కమలాపురం మండల ఇన్చార్జి లక్కీ రామ్ తెలిపారు శనివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు కమలాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోడ్లు కూడలి లోని అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు హంతక ముఠాల తుపాకి గుండ్లకు బలైన వారికి ప్రగాఢ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ ఈ సందరరేగా వారు మాట్లాడుతూ అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని వారు తెలియజేశారు .ప్రాణం విలువ తెలియని కిరాతక హంతకుల దుష్ట చర్యలను సమస్త సమాజం ఖండించాలని పిలుపు నిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేతగానితనం కారణంగానే ఉగ్ర దాడులు జరుగుతున్నాయని వారు ఆక్షేపించారు. ఉగ్రవాదులు ఎక్కడో దాక్కొని అమాయకులైన ప్రజల పైన , తుపాకీ తూటాలు ఎక్కు పెట్టడం నీతిమాలిన చర్య అని వారు విరుచుకుబడ్డారు.




మానవత్వం ఉన్న వారెవరు ఇలాంటి చర్యలు చేపట్టరని ఇలాంటి ఉగ్రముఖలను తప్పకుండా తుది ముట్టించాలని ప్రభుత్వాన్ని - డిమాండ్ చేశారు. బారతీయుల ప్రాణాలకు రక్షణ కల్పించాలన్నారు అదేవిధంగా జమ్మూ కాశ్మీర్లో శాంతిభద్రతలను పునరుద్ధరించాలన్నారు ఇప్పటికైనా జమ్ము కాశ్మీర్ ప్రజల సమస్యలకు రాజకీయ పరిష్కారం చూపాలని వారు డిమాండ్ చేశారు. కిరాయి మూకల, హంతక ముఠాల తుపాకీ గుండ్లకు బలైన వారికి ప్రగాడ సంతాపాన్ని, వారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేశారు. క్షతగాత్రులకు ఉన్నత స్థాయి వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌస్ లాజ్యం. మురళీకృష?. గంగాధర్. జై ప్రసాద్. అసిఫ్. రఘునాథ్ రెడ్డి. రవి వర్మ. బాలయ్య. సూరి. మారుతి. రాజశేఖర్. హరి. ప్రతాపురెడ్డి. వేణు. తేజ. కుమార్ రెడ్డి. భరత్. రమేష్.దిలీప్ తదితరులు పాల్గొన్నారు.


# ఉగ్రవాదం నశించాలి రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల నిరసన



రాజంపేట పల్లె వెలుగు ఏప్రిల్ 26 కశ్మీర్లో ఉగ్రవాదుల కాల్పుల్లో మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని రాజంపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కొవ్వొత్తులతో ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ప్రెస్ క్లబ్ సభ్యులు నిరసన తెలిపారు. పాకిస్తాన్ డౌన్ డౌన్, టెర్రరిజం నశించాలి అంటూ నినాదాలు చేశారు. ప్రతి ఒక్కరూ ఉగ్ర ఉన్మాదాన్ని ఖండించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భముగా ప్రెస్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ అమాయక పర్యాటకులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడులు జరపడం పిరికిపందల చర్య అన్నారు. ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించకూ దదన్నారు.దేశం మొత్తం ముక్త కంఠంతో ఖండించా లన్నారు.ఈ కార్యక్రంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు భాస్కర్, ఉపాధ్యక్షులు మద్దికేర ఓబులేసు, ప్రధాన కార్యదర్శి మందా శివయ్య, కార్య నిర్వాహ కార్యదర్శి మండ్ల శ్రీహరి, ఉదయగిరి కళ్యాణ్, జివిపిఆర్కే రాయల్, నాగేంద్ర ప్రసాద్, నరసింహా, లక్ష్మీనారాయణ, పోలి శివ కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

# నాన్నకు లేఖ వ్రాసి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య






కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం, గేసికపల్లి గ్రామానికి చెందిన యోగేష్ అనే ఇంటర్ విద్యార్థి మదర్ తెరిసా ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పలమనేరు హాస్టల్ లో ఐ లవ్ యు నాన్న.. ఐ మిస్ యు అని లేఖ రాసి శనివారం ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. హాస్టల్ సిబ్బంది పలమనేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. ఇంటర్ పరీక్షల్లో ఎంపీసీ గ్రూపులో ఫెయిల్ అయిన కారణంగా ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడా లేదా వేరే ఏ ఇతర కారణాలు ఉందా అని పోలీసు దర్యాప్తులో తెలియాల్సి ఉంది.

# ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

కమలాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 26 ప్రవేట్ పాఠశాల నందు ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు బేబీ, సుహాసిని తెలిపారు.శనివారం ఈ సందరరేగా వారు మాట్లాడుతూవిద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి పేద విద్యార్థులకు ఒకటవ తరగతిలో ప్రైవేటు, అన్ఎయిడెడ్ పాఠశాలలో 25% ఉచిత సీట్లు కేటాయింపులకు మార్గదర్శకాలతో కూడిన నోటిఫికేషన్ ఉత్తర్వులు జారీ అయ్యాయని వారు తెలిపారు. అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధితులు మరియు దివ్యాంగులకు 5%, షెడ్యూల్ కులాలు 10% షెడ్యూల్ తెగలు 4%, బలహీనవర్గాలకి (బిసి, మైనారిటీ, ఓసి) చెందిన పిల్లలకు 6% సీట్లు ఉంటాయి. దరఖాస్తు చేసుకునేందుకు %ఝఝ.ఎంవ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్లో గానీ మీ దగ్గరలోని సచివాలయం మీసేవ సెంటర్లు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం గాని సంప్రదించవచ్చునని వారు తెలిపారు , దరఖాస్తు చేసుకునేందుకు 28 నుండి మే 15. వరకు గడువు ఉందని కావున సంబంధిత వర్గాల వారు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా వారు తెలిపారు

# సామరస్యంగా మండల సర్వసభ్య సమావేశం





అమరాపురం పల్లె వెలుగు ఏప్రిల్ 26: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపీపీ ఈరన్న మరియు ఎంపీడీవో రామారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మీనరసింహ, ప్రజా ప్రతినిధులు, మండలంలోని పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎంపీడీవో రామారావు తెలిపారు. శనివారం అమరాపురం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగింది. తాగునీటి సమస్య డిఈఈ మును నాయక్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటికే 26 త్రాగునీటి బోర్లు వేసామని ఇంకా ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. తహసిల్దార్ లక్ష్మీనరసింహ మాట్లాడుతూ మండలంలో బియ్యం కార్డులో ఉన్న సభ్యులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు పథకంలో అవసరమైన పనిముట్లను సబ్సిడీతో అందజేస్తున్నామన్నారు. హౌసింగ్ ఏఈ త్రిశూల్ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం కొత్తగా ఇల్లు మంజూరు చేస్తుందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఏపీఓ జగదీష్ మాట్లాడుతూ పండ్ల తోట మొక్కలు కు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీలు నారాయణప్ప, కెంచప్ప, హనుమంతరాయ తదితరులు మాట్లాడుతూ తల్లికి వందనం తక్షణమే అమలు చేయాలని తెలియజేశారు. ఎంఈఓ వెంకట నాయక్ మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలో తల్లికి వందనం కార్యక్రమం ప్రభుత్వం నుంచి జీవో వచ్చేంతవరకు మనమేం చెప్పలేము అని సమాధానం చెప్పుకొచ్చారు. ఐసిడిఎస్ సిడిపిఓ గంగరత్నమ్మ అంగన్వాడి సేవల గురించి తెలియజేస్తుండగా ఎంపీపీ మరియు ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ మండలంలోని కొన్ని అంగన్వాడీ సెంటర్లలో ఉదయం 10 గంటలు పైబడిన కూడా కనీసం వాకిలి తీయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అలానే మీరు కూడా నెలకు ఎన్ని అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షణ చేస్తున్నారని ప్రశ్నించగా సిడిపిఓ మాట్లాడుతూ ఏడుగురు సిడిపిఓలు పనిచేయాల్సిన పరిస్థితుల్లో నేనొక్కదాన్నే విధులు నిర్వహిస్తున్నానని అందువల్లనే పర్యవేక్షణ చేయలేకపోతున్నామని బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

## కడప డిఎస్పి వెంకటేశ్వర్లు

సిద్దవటం పల్లె వెలుగు ఏప్రిల్ 26 మండలంలోని కడప చెన్నై జాతీయ రహదారి హెచ్పీసీఎల్ పెట్రోలియం, భాకరాపేట రైల్వే స్టేషన్ ప్రాంతాలను కడప డిఎస్పి వెంకటేశ్వర్లు పరిశీలించారు ఈ సందరరేగా కడప డిఎస్పి వెంకటేశ్వర్లు శనివారం మాట్లాడుతూ జమ్మూ , కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రవాదులు దాడులు నేపథ్యంలో కడప ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలతో సిద్ధవటం మండలంలోకేంద్ర ప్రభుత్వ పరిధిలోని హిందుస్థాన్ పెట్రోలియం ఆయిల్ కంపెనీ భాకరాపేట రైల్వే స్టేషన్ ప్రాంతాలలో పరిశీలించి ఉగ్రవాదుల దాడులు నేపథ్యంలో సీసీ కెమెరాలు భద్రతా సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందినిఆదేశించామని అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనపడితే వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు, మండల ఎస్సై మహమ్మద్ రఫీ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# మాచుపల్లి లో నాకాబంది కార్యక్రమం

## మండల ఎస్సై మహమ్మద్ రఫీ

సిద్ధవటం పల్లె వెలుగు ఏప్రిల్ 26 మాచుపల్లి గ్రామం లో శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాలతో సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో నాకాబంది కార్యక్రమం నిర్వహించారు మండలంలోని మాచుపల్లి , శాంతినగర్, ఉక్కాయ పల్లి,తురకపల్లి గ్రామాలలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు ఆధ్వర్యంలో శనివారం, కార్డన్ సెర్చ్ ప్రోగ్రాం నిర్వహించారు ఈ సందరరేగా మండల ఎస్సై మహమ్మద్ రఫీ మాట్లాడుతూ చోరీల నియంత్రణ కొరకు గ్రామాల్లోఅనుమానిత వ్యక్తులు ఎవరైనకనబడితే సమాచారం తెలపాలని గ్రామస్తులకు చోరీల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించి పలు వీధిలో తనిఖీలు చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల ఎస్సై మహా



# ఇసుక క్వారీల్లో కాంటాలు లేకుండా లోడింగ్





**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 26( పల్లె వెలుగు**

మంగపేట: మండలంలోని మల్లూరు, వాడ గూడెం, రమణక్కపేట ఇసుక క్వారీల్లో లోడింగ్ వచ్చే లారీల నుండి వే బ్రిడ్జి కాంటాల పేరుతో టీజీ ఎండీసీ దారి దోపిడీకి పాల్పడుతుంది. మూడు క్వారీల్లో ప్రభుత్వం కొత్తగా తెచ్చిన నిబంధనల మేరకు ఒక్కో క్వారీ నుండి కేవలం 40 లారీలకు మాత్రమే ఇసుకను కూలీలతో లోడింగ్ చేయించాల్సి ఉండగా భారీ జేసీబీలు, పొక్లెయిన్ తో రాత్రింబవళ్లు లోడింగ్ చేసుకుంటూ ఒక్కో లారీ నుండి టన్నుకు 16 వందలు అక్రమ వసూళ్లు చేస్తున్నారు. ఈ తతంగం అంతా టీజీ ఎండీసీ అధికారుల కనుసన్నలతోనే జరగడం విశేషం. ఇదేమని ప్రశ్నించే లారీ డ్రైవర్లను క్యూ లైన్ల పేరుతో వందల లారీలను గంటలు, రోజుల తరబడి రోడ్లపై నిలబెట్టి ట్రాఫిక్ అంతరాయానికి గురిచేస్తున్నారు. క్వారీల్లో కాంటాలు లేకుండా జేసీబీలతో ఇష్టం వచ్చినట్లు లోడింగ్ చేస్తూ కాంటాల పేరుతో రాజుపేట, వాడ గూడెం, చుంచుపల్లి, కమలాపురం, ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి లోని వే బ్రిడ్జీల్లో కాంటాలు చేస్తూ ఒక్కో లారీ నుండి రూ.4 వందలు వసూళ్లు చేస్తున్నారు. ఈ రకంగా కాంటాల పేరుతో ఒక్కో వే బ్రిడ్జీలో సుమారు 40 వేల రూపాయల వరకు టీజీ ఎండీసీ అక్రమ వసూళ్లు చేస్తున్నది. మంగపేట నుండి చిన్నబోయినపల్లి వరకు ఉన్న 40 కిలోమీటర్ల పరిధిలో ప్రతి ఇసుక లారీని కాంటాల కోసం గంటల తరబడి రోడ్లపై నిలబెట్టి తీవ్రమైన ట్రాఫిక్ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. మండలంలోని రాజుపేట కమలాపురం నుండి చిన్నబోయినపల్లి వరకు ఎక్కడా ఇసుక డంపింగ్ యార్డులు కాని లేవు ఈ క్రమంలో లారీలను కాంటాల పేరుతో ఎందుకు ఇబ్బందులకు గురి చేస్తున్నారనేది ఎవరికీ తెలియని చిక్కు ప్రశ్న. దీంతో లారీ డ్రైవర్లు, యజమానులు ఒక్కో లారీకి కాంటాల పేరుతో 16 వందల వరకు నష్టపోతున్నామని వాపోతున్నారు. ఈ వ్యవహారం ప్రభుత్వానికి తెలిసి జరగుతుందో బడా బ్యూరోక్రాట్ల కనుసన్నలలో జరుగుతుందో తెలియని పరిస్థితి ఉండటంతో లారీల యజమానులు, డ్రైవర్లు ప్రభుత్వం తెచ్చిన నూతన పాలసీ విధానంపై దుమ్మెత్తిపోస్తున్నారు. టీజీ ఎండీసీ వ్యవహరిస్తున్న తీరు ప్రభుత్వ నిర?యాల మేరకు జరుగుతుందో లేదా టీజీ ఎండీసీ అధికారులు ఇసుక పాలసీలోని కొందరు తిమింగలాలతో కలిసి నిబంధనలు తుంగలో తొక్కి తన ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. ఈ వ్యవహారంపై వివరణ కోరేందుకు టీజీ ఎండీసీ పీవో శ్రీధర్ ను సంప్రదించేందుకు పలుమార్లు ఫోన్ చేసినా స్పందించలేదు.

**సాండ్ బజార్ లారీలకు నో సీరియల్.. నో చెకింగ్**

హైదరాబాద్ లోకల్ డంపింగ్ పేరుతో సాండ్ బజార్ ఏర్పాటు చేసి సుమారు 200 లారీలకు అనుమతులిచ్చిన టీజీ ఎండీసీ అధికారులు ఆ లారీలకు బల్క్ బుకింగ్ పేరుతో అనుమతులిచ్చి వాటికి ప్రభుత్వ స్టిక్కర్లను అంటించారు. ఆ లారీలకు మండలంలోని మల్లూరు, వాడ గూడెం, రమణక్కపేట ఇసుక క్వారీలకు వెల్లడానికి లోడింగ్ చేయడానికి ఎలాంటి సీరియల్, చెకింగ్ లేకుండా రాజమార్గంలో పంపుతూ ప్రతి లారీలో 16 టన్నులకు పైగా ఇసుక లోడింగ్ చేస్తూ రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపణలున్నాయి. ఈ లారీలను కూడా సాధారణ లారీల లాగే అన్ని నిబంధనలు వర్తించేలా ప్రభుత్వ పాలసీ మేరకు టీజీ ఎండీసీ అధికారులు చర్యలు తీసుకుని ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టవేయాల్సి ఉంది. అదే విధంగా సాండ్ బజార్ లారీలకు బల్క్ బుకింగ్ పేరుతో అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్నారనే ఆరోపనలున్నాయి. బల్క్ బుకింగ్ పేరుతో ఇష్టారీతిగా క్వారీల్లో ఎలాంటి నిబంధనలు పాటించకుండా యదేఛగా ఇసుక తరలిస్తూ టీజీ ఎండీసీ ఉన్నతాధికారుల కనుసన్నల్లో ఇసుక తరలింపు జరుగుతుందనే ఆరోపనలున్నాయి. హైదరాబాద్ పట్టణంలో ఉన్న ఇసుక డిమాండ్ మేరకు టీజీ ఎండీసీ అధికారులు సాండ్ బజార్ లారీలను తమ అక్రమ వ్యాపారాలకు వాడుకుంటున్నట్లు ఆరోపనలున్నాయి. ఈ వ్యవహారంలో ప్రభుత్వం దృష్టి సారించి అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉంది. సాండ్ బజార్ లారీల నిబంధనలే మాకు వర్తించాలి : శ్రీనివాస్ నాయుడు(వరంగల్ జిల్లా లారీ యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు) సాండ్ బజార్ లారీలకు ఉన్న నిబంధనలే తమకు వర్తింపజేయాలని వరంగల్ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ నాయుడు డిమాండ్ చేశారు. తాము 26 టన్నుల ఇసుక డీడీ తీస్తే లారీ ఎంటీ వెయిటింగ్ తో కలిపి 26 టన్నులు వే బ్రిడ్జిలో కాంటా చేయడంతో తాము 3 టన్నుల ఇసుక నష్టపోతున్నామని తమ ఎంటీ లారీల వేయింగ్ లాస్ తీసేసి 26 టన్నుల ఇసుక నింపాలని డిమాండ్ చేశారు. సాండ్ బజార్ లారీల్లో ఇసుకను 26 టన్నులు పంపుతున్నప్పుడు తమకు సైతం 26 టన్నులే ఇసుక అనుమతులివ్వాలని టీజీ ఎండీసీ అధికారులను డిమాండ్ చేశారు. సాండ్ బజార్ లారీలకు ఎంటీ కాంటాలు చేయకుండా 26 టన్నులు ఇసుకను అనుమతించడం దారుణమన్నారు. తాము కూడా ఆ లారీల వలే టాక్సులు, పన్నులు కట్టినప్పుడు ఈ వ్యత్యాసం ఎందుకని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం, టీజీ ఎండీసీ అధికారులు కాంటాల పేరుతో లారీల యజమానులను వేదించడం మానుకోవాలని కోరారు. ఇసుక క్వారీల నుండి వచ్చిన లారీలను టీజీ ఎండీసీ అధికారులు ఒక్క దగ్గర కాంటాలు చేయించి అదే బిల్లుపై అనుమతులివ్వాలని డిమాండ్ చేశారు. ఇలా మంగపేట నుండి హైదరాబాద్ వరకు ఎక్కడ పడితే అక్కడ లారీలను వే బ్రిడ్జీల వద్ద కాంటాలు చేసి తమను ఇబ్బందుల పాలు చేసి వీధుల్లో పడేలా చేయవద్దని కోరారు.

## కాశ్మీర్లో ఉగ్రవాదుల పైశాచిక దాడికి సిపిఎం తీవ్రఖండన

### క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 26** కాశ్మీర్లో ఉగ్రవాదుల పైశాచిక దాడి మానవ సమాజం తలదించుకునేలా ఉందని సిపిఎం పట్టణ కార్యదర్శి గోవిందు, పట్టణ నాయకులు రాముడు పేర్కొన్నారు. శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని తేరు బజార్లో కాశ్మీర్ ఉగ్రవాద చర్యలు నిరసిస్తూ క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. చనిపోయిన మ ృతులకు ఆత్మశాంతి కలగాలని మౌనం పాటించారు. దాడులకు పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఉగ్రవాదంపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ నాయకులు యు. రమేష్, సిపిఎం కార్యకర్తలు అబ్దుల్లా, ఉస్మాన్ వలి, ఇస్మాయిల్, నాగరాజు, తిమ్మయ్య, రఫీ, వకీల్ పాల్గొన్నారు.

## మునిసిపల్ కార్యాలయాని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 26 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురంలోని మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. మున్సిపల్ కమిషనర్లు, పారిశుధ్య బాధ్యతలు నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, కార్పొరేషన్ కార్యదర్శులు మున్సిపల్ హాలులో పారిష్ పనులపై సమీక్షలు నిర్వహించారు. అధికారులు పారిష్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

## ఫ్యాక్షన్ వద్దు చదివే ముద్దు : ఏ ఎస్ పి లోహిత్ కుమార్



**అప్పేచర్ల అనంతపురంజిల్లా ఏప్రిల్ 26 జిల్లా పల్లె వెలుగు ప్రతినిధి** ఫ్యాక్షన్ జోలికి వెళ్తే జీవితాలు నాశనం అవుతాయని తాడిపత్రి ఏఎస్పీ లోహిత్ కుమార్ హెచ్చరించారు. పెద్దవడుగూరు మండలంలోని అప్పేచెర్లలో శనివారం సాయంత్రం "ఫ్యాక్షన్ వద్దు,చదువే ముద్దు" అనే కార్యక్రమం నిర్వహించారు. గతంలో ప్యాక్షన్ జోలికి వెళ్లి చాలా మంది జీవితాలను నాశనం చేసుకున్నారని, ప్రస్తుతం గ్రామాల్లో ప్రశాంత వాతావరణం విలువ తెలుసుకొని తమ పిల్లలను చక్కగా చదివిస్తున్నారని అన్నారు.


## ఇందిరా మహిళా శక్తి పథకాన్ని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలి

### ముసినిపల్లి కుమార్ గౌడ్ -ములుగు స్పోక్స్ పర్సన్.



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 26( పల్లె వెలుగు** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివ ృద్ధి కోసం, సంక్షేమం కోసం అనేక రకాల పథకాలను ప్రవేశపెడుతుంది అందులో భాగంగానే ఒక ఇల్లు బాగుండాలంటే ఇల్లాలు బాగుండాలి ములుగు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి శ్రీ ముసినిపల్లి కుమార్ గౌడ్లి మీడియాతో మాట్లాడుతూ. సమాజం రాష్ట్రం దేశం కూడా బాగుపడుతుంది అనే గొప్ప సంకల్పంతో మన ప్రియతమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీలి సూచన మేరకు మన ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన గొప్ప పథకమే ఇందిరా మహిళా శక్తిలి. ఈ పథకం ద్వారా మహిళలకు పౌల్ట్రీ ఫామ్ ,డైరీ ఫామ్, టైలరింగ్ లాంటి అనేక వ్యాపారాల ద్వారా ఉచిత పెట్టుబడి పెట్టి మహిళలను ఆర్థికంగా సామాజికంగా ఉన్నత శిఖరాలకు చేర్చి మహిళ సాధికారతను సాధించడమే లక్ష్యంగా తెచ్చినటువంటి గొప్ప పథకమే ఇందిరా మహిళా శక్తిలి. ఈ పథకం తేవడంలో కీలక పాత్ర పోషించి సాటి మహిళలను అన్ని రంగాలలో అభివ ృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న మన ప్రియతమ నాయకురాలు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివ ృద్ధి ,స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు శ్రీ ధనసరి సీతక్క ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు. మన ములుగు జిల్లాకు చెందిన మహిళలందరూ ఈ పథకం ద్వారా లబ్ధి పొంది మన ప్రభుత్వ మహిళా సాధికారత లక్ష్యాన్ని పరిపూర?ం చేయాలని పిలుపునిచ్చారు.

## సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో భూసార పరీక్ష పై అవగాహనా



**ములుగు జిల్లా బ్యూరో: ఏప్రిల్ 26( పల్లె వెలుగు)** భారతీయ నూనే గింజల పరిశోధన సంస్థ రాజేంద్రనగర్ హైదరాబాద్ వారి సహకారంతో భూసార పరీక్ష ఆవశ్యకత పై రైతులకు శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో గొల్లపెల్లి రత్నాకర్ ప్రాజెక్టు మేనేజర్ గారు మాట్లాడుతూ నేల లో ఉండాల్సిన పోషకాలు సమపాళ్లలో ఉన్నప్పుడు పంటల సాగు లో పెట్టె పెట్టుబడులు తగ్గి మంచి దిగుబడులు పొందే అవకాశం ఉందని అన్నారు, రైతులు విధిగా తమ నేల పరీక్షలు జరిపి పోషక లోపాలు సరిచేయడానికి తగిన చర్యలు తీసుకోవాలని చూచించారు, రైతు స్థాయి లో ప్రధాన పోషకాలు నత్రజని, పోటాష్, భాస్వరం, ఉదజని స్థాయి పై వివరించడం జరిగింది అలాగే కార్యక్రమంలో .హాజరైన రైతులకు నేలను సారవంతం కు చేపట్టాల్సిన చర్యలు అనగా పశువుల ఎరువు, పచ్చిరొట్ట పైర్లు వేసి భూమిలో కలియ దున్నడం, జీవన ఎరువులు, పంట మార్పిడి, చెరువు మట్టి వంటివి రైతులు తమ నేల సారవంతం చేయుటకు విధిగా పాటించడం వల్ల మొక్కలు ఆరోగ్యంగా పెరిగి ఆశించిన దిగుబడి పొందే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్,ములుగు, వెంకటాపూర్, తాడ్వాయి, గోవిందరావుపేట్ మరియు ఏటూరు నాగారం మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర? అధికారులు మరియు 20 గ్రామాల నుంచి అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. తదుపరి ఈ అభ్యుదయ రైతులకు భూసార పరీక్ష ఇట్లు కూడా ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.

## కోర్టు డ్యూటీ మరియు కోర్టు లైజనింగ్ అధికారులతో సమీక్ష సమావేశం

### జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్




**ములుగు జిల్లా బ్యూరో : ఏప్రిల్ 26 (పల్లె వెలుగు )** ములుగు జిల్లా కేంద్రంలోని పోలీసు కానారేన్స్ హాల్ నందు కోర్టు డ్యూటీ మరియు కోర్ట్ లైజనింగ్ అధికారులతో ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ గారు మాట్లాడుతూ, న్యాయ సంబంధిత విధుల్లో నిర్లక్ష్యం అంగీకరించదగినది కాదని, ప్రతి కేసు విచారణలో చార్జ్‌షీట్లను నిర్దేశిత కాల వ్యవధిలో న్యాయస్థానాలకు సమర్పించాల్సిన అవసరం ఉందని అధికారులను ఆదేశించారు. అలాగే కోర్టు విచారణకు సంబంధించి సాక్షుల హాజరును నిర్ధారించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిందిగా స్పష్టం చేశారు. ప్రతి కేసులో సాక్షులకు విధిగా సమన్లు అందచేసి కోర్టు కి హాజరయ్యేలా చూడాలని ఆదేశించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లతో సమన్వయాన్ని మెరుగుపరచి కేసుల పరిష్కార వేగాన్ని పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. న్యాయస్థానాల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం నిలబెట్టాలంటే ప్రతి అధికారి తన విధులను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. వారంట్లను అమలు చేసి అనుమానితులను/నేరస్థులను కోర్టుకు హాజరు పరచే సమయంలో వారిని సురక్షితంగా, సమయానికి న్యాయస్థానాలకు తరలించేందుకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కోర్టు డ్యూటీలలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠినంగా వ్యవహరించబడుతుందని హెచ్చరించారు. కోర్టు డ్యూటీల నిర్వహణలో పటిష్టత తీసుకురావాలని, బాధితులకు న్యాయం జరిగేలాగా చేయడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో డి సి ఆర్ బి డిఎస్పీ కిషోర్ కుమార్, డి సి ఆర్ బి ఎస్సై లు జగదీష్, ఐటీ సెల్ సిబ్బంది రాజేంద్రప్రసాద్, సంధ్య , కోర్టుల లైసన్ అధికారులు మరియు కోర్టు డ్యూటీ అధికారులు మరియు ట్రైన్ ఎస్ఐ లు పాల్గొన్నారు



## అనంతపురం పర్యటనకు విచ్చేసిన హై కోర్టు జడ్జీలు



**అనంతపురం ఏప్రిల్ 26 పల్లె వెలుగు ప్రతినిధి** ఏపీ హైకోర్టు జడ్జిలు జి. రామక ృష? ప్రసాద్, ఎ. హరిహరనాథ శర్మ శనివారం అనంతపురం జిల్లాకు పర్యటనకు విచ్చేశారు. ఈ సందర్భంగా వారిని అనంతపురం ప్రభుత్వ అతిథి గ ృహంలో అనంతపురం జిల్లా జడ్జి భీమారావు, అనంతపురం జిల్లా ఎస్పీ పి. జగదీశ్, సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న పుష్పగుఛ్చే అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు.

## దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ జగదీష్



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 26 పల్లె వెలుగు దినపత్రిక ప్రతినిధి** వేసవి సెలవుల నేపథ్యంలో సొంత ఊళ్లు, ఇతర ప్రాంతాలకు వెళ్ళే ప్రజలు దొంగతనాలపట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ జగదీశ్ విజ్ఞప్తి చేశారు. అహర్నిశలు కష్టపడి సంపాదించిన సొమ్ము, విలువైన వస్తువులు దొంగలు పాలు కాకుండా కొన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విలువైన వస్తువులను బ్యాంకు లాకర్స్, బంధువుల ఇళ్ళల్లో భద్రపరచుకోవాలన్నారు. విలువైన వస్తువులు నీవెంట తీసుకువెళ్ళేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్, పలు రద్దీ ప్రాంతాలలో పోలీసులు తనిఖీలు



జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు పర్యవేక్షణలో టౌన్ సీఐ యువరాజ్ తన సిబ్బంది ఆధ్వర్యంలో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ తో పాటు ఎపిఎస్ఆర్టిసి బస్టాండ్ నందు, చుట్టుప్రక్కల ప్రాంతముల లో క్షుణ?ంగా శనివారం తనిఖీలు చేశారు. వారు మాట్లాడుతూ అనుమానాస్పద వ్యక్తులు మరియు అనుమానాస్పద వస్తువులు, వాహనములు కనబడితే డయల్ 100/112, సీ ఐ ఐతే... 9490106284, సమాచారము ఇవ్వాలన్నారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com